ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల
ముఖ్యమైన పరిణామాలు

సామాజిక, ఆర్థిక, రాజకీయ
పుస్తక సమీక్షలు

ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో
ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM



పరీక్షల విలీనం ప్రతిపాదన లేదు.. 7లో

లీజుకు రైల్వే స్థలాలు: కేంద్ర కేబినెట్ నిర్ణయం



హైదరాబాద్ : fb.com/vaartha

PUBLISHED FROM HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

8-9-2022 గురువారం సంపుటి : 28 సంచిక : 219, పేజీలు : 10+4 వెల : 6.50




కాంగ్రెస్ శ్రేణులను ఉత్తేజపరచి, దేశంలో పార్టీకి కొత్త జవసత్వాలు కల్పించే లక్ష్యంతో అగ్రనేత రాహుల్ గాంధీ 'భారత్ జోడో' సుదీర్ఘ పాదయాత్ర కన్యాకుమారిలో ప్రారంభించారు. పార్టీ అధ్యక్ష ఎన్నికలు రానున్న తరుణంలో ఆరంభించిన ఈ యాత్ర విశేషమైన ఆదరణ పొందవచ్చని భావిస్తున్నారు.

# భారత్ జోడో ఘుయా

## దేశాన్ని బలికానివ్వను

కన్యాకుమారిలో బుధవారం 'భారత్ జోడో' యాత్రను ప్రారంభిస్తున్న రాహుల్ గాంధీ. చిత్రంలో తమిళ సిఎం స్టాలిన్, రాజస్థాన్ సిఎం అశోక్ గెహ్లాట్ తదితరులు

విద్వేషం, హింసను కట్టడిచేసే తరుణం ఇదే

**భారత్‌జోడోయాత్రను కన్యాకుమారిలో ప్రారంభించిన రాహుల్**

**తొలుత శ్రీపెరంబుదూరులో రాజీవ్‌గాంధీకి ఘనంగా నివాళులు**

పౌర సంఘాల అణచివేతను అరికడదాం

పాల్గొన్న తమిళ సిఎం స్టాలిన్, రాజస్థాన్, చత్తీస్‌గఢ్ ముఖ్యమంత్రులు, చిదంబరం, శశిథరూర్ ప్రభృతులు

12 రాష్ట్రాలు, రెండు యుటిల మీదుగా సాగనున్న యాత్ర

**కన్యాకుమారి, సెప్టెంబరు 7:** దేశవ్యాప్తంగా 12రాష్ట్రాలపరిధిలో 3570 కిలోమీటర్లమేర నిర్వహించనున్న భారత్‌జోడో యాత్రను కాంగ్రెస్ పార్టీ అట్టహాసంగా ప్రారంభించింది. వచ్చే సార్వత్రిక ఎన్నికలకుగాను పార్టీ కేడర్‌ను మొత్తం ఉత్తేజపరిచేదిశగా ఈ భారత్‌జోడో యాత్రను తమిళనాడులోని కన్యాకుమారినుంచి జమ్ముకాశ్మీర్‌వరకూ నిర్వహించనున్న సంగతి తెలిసిందే. తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకెస్టాలిన్, రాజస్థాన్‌ముఖ్యమంత్రి అశోక్ గెహ్లాట్, చత్తీస్‌ఘర్ ముఖ్యమంత్రి భూపేష్‌భాగెల్‌లు ఖాదీతో తయారుచేసిన జాతీయ జెండాను కాంగ్రెస్‌నేత ఎఐసిసి మాజీ అధ్యక్షుడు రాహుల్ గాంధీకి అందచేయడంద్వారా భారత్‌జోడో యాత్రను ప్రారంభించారు. గాంధీ ఈ జాతీయ పతాకాన్ని సేవాదళ్ కార్యకర్తలకు అందచేసారు. సేవాదళ్ ≫2

## మున్సిపల్ శాఖలో 175 పోస్టులు

### నోటిఫికేషన్ జారీ

**హైదరాబాద్, సెప్టెంబరు 7, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో ఉద్యోగాల భర్తీ కోసం మరో నోటిఫికేషన్‌ను తెలంగాణ స్టేట్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీఎస్‌పీఎస్‌సీ) జారీ చేసింది. మున్సిల్ అడ్మినిస్ట్రేషన్‌లోని డైరక్టర్ ఆఫ్ టౌన్ అండ్ కంట్రీ ప్లానింగ్ విభాగంలో 175 టౌన్ ప్లానింగ్ బిల్డింగ్ ఓవర్‌సీర్ పోస్టుల భర్తీ కోసం నోటిఫికేషన్ నంబర్ 14/2022ను కమిషన్ బుధవారం జారీ చేసంది. అర్హులైన నిరుద్యోగ అభ్యర్థుల నుంచి సెప్టెంబర్ 20నుంచి అక్టోబర్ 13వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులను స్వీకరించనున్నట్టు కమిషన్ కార్యదర్శి అనితా రామచంద్రన్ ఒక ప్రకటనలో తెలిపారు.

## 16 నుంచి 18 దాకా తెలంగాణ జాతీయ సమైక్యతా దినోత్సవాలు

-సిఎస్ సోమేష్‌కుమార్

2లో



ట్యాంక్‌బండ్‌పై నిమజ్జనానికి సర్కారు

# గ్రీన్ సిగ్నల్

- పది క్రేన్ల ఏర్పాటు
- పిఓపి విగ్రహాలపై ఇంకా లేని స్పష్టత
- చివరి నిమిషంలోగా అనుమతించే అవకాశం
- రేపు భారీగా గణేశ నిమజ్జనానికి అంతా సిద్ధం

గణేశ నిమజ్జనం కోసం ట్యాంక్‌బండ్‌పై బుధవారం క్రేన్లు ఏర్పాటు చేస్తున్న సిబ్బంది

**హైదరాబాద్, సెప్టెంబర్ 7, ప్రభాతవార్త:** ట్యాంక్‌బండ్‌పై గణేష్ నిమజ్జనాలపై ఉత్కంఠకు తెరపడింది. వారం రోజులుగా ఈ అంశంపై నెలకొన్న సస్పెన్స్‌కు సర్కారు బుధవారం నాడు తెరదించుతూ ట్యాంక్‌బండ్ మార్గంలో గణేష్ విగ్రహాలను నిమజ్జనం చేసేందుకు పది భారీ క్రేన్లను ఏర్పాటు చేసింది. అయితే ఈ మార్గంలో పిఓపి విగ్రహాల నిమజ్జనానికి అనుమతి ఇస్తారా...? లేదా...? అనేదానిపై ఇంకా స్పష్టత రాలేదు. ప్రస్తుతానికి క్రేన్ల ఏర్పాటు చేసినా ఎలాంటి విగ్రహాలను నిమజ్జనం చేయాలనే దానిపై తమకు ఎలాంటి ఆదేశాలు రాలేదని అక్కడి అధికారులు చెబుతున్నారు. అయితే చివరి నిమిషంలో పిఓపి విగ్రహాల నిమజ్జనానికి అనుమతించే అవకాశాలు న్నాయని విశ్వసనీయంగా తెలిసింది. జంట నగరాలలో శుక్రవారం జరగనున్న సామూహిక గణేష్ నిమజ్జనానికి అడ్డంకులు దాదాపు తొలగిపోయాయి. హైకోర్టు ఆదేశాల నేపథ్యంలో మట్టి విగ్రహాలనే ట్యాంక్‌బండ్‌లో ≫2

# గాలిలో కలుస్తున్న విద్యార్థుల ప్రాణాలు

## సంగారెడ్డిలో ఐఐటి విద్యార్థి ఆత్మహత్య

## కాగజ్‌నగర్‌లో మరో విద్యార్థిని మృతి



మోగా కపూర్ (ఫైల్)



కాగజ్‌నగర్‌లో ఆందోళన చేస్తున్న విద్యార్థి తల్లిదండ్రులు, నాయకులు

**సంగారెడ్డి బ్యూరో సెప్టెంబరు 7,ప్రభాతవార్త:** సంగారెడ్డి సమీపంలోని ఐఐటిహైదరాబాద్ విద్యార్థి మోగా కపూర్ (22) బుదవారం తెల్లవారుజామున మూడు గంటల సమయంలో అతను అద్దెకు ఉంటున్న ఆద్య లాడ్జ్‌పై నుండి దూకి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఐఐటి విద్యార్థి మోగా కపూర్ ఆత్మహత్యకు పాల్పడ్డాడనే విషయం తెలియడంలో స్థానికంగా తీవ్ర చర్చనీయాంశమైంది. ఆగస్టు31న, రాహుల్ అనే విద్యార్థి తన గదిలో నైలాన్ తాడుతో ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఆతను ఆత్మహత్యకు గల కారణాలు వెలుగులోకి రాకముందే మరో ఐఐటి విద్యార్థి ఆత్మహత్య పాల్పడటం ధ్యార్థిలోకాన్ని కలవరానికి గురిచేస్తోంది. మోగా కమపూర్ లాడ్టపైనుండి దూకి ఆత్మహత్య చేసుకున్న విషయం సెక్యూరిటి సిబ్బంది ≫7

# మళ్లీ ముంచెత్తిన వాన

## ఎల్లో.. ఆరెంజ్ అలెర్ట్ జారీ!

మరో 3 రోజులు అతి భారీ వర్షాలు

మూసీకి పోటెత్తిన వరద..


ముసారాంబాగ్ బ్రిడ్జి మూసివేత

మేడ్చల్ మల్కాజగిరిలో 95, రంగారెడ్డిలో 86, హైదరాబాద్‌లో 80 మిల్లీమీటర్ల వర్షపాతం



బుధవారం హైదరాబాద్‌లో కురిసిన భారీ వర్షానికి ముసారాంబాగ్ బ్రిడ్జి వద్ద పోటెత్తిన వరద నీరు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,సెప్టెంబరు7:** రాష్ట్ర వ్యాప్తంగా పలు జిల్లాల్లో వానలు దంచికొడుతున్నాయి. వాయుగుండం ప్రభావంతో ఉరుములు,మెరుపులతో కూడిన వర్షాలు పలు చోట్ల కురుస్తున్నాయి. ఈ నేపథ్యంలో పలు చోట్ల లోతట్టు ప్రాంతాలు జలమయం కాగా, విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది. అదీగాక రాబోయే నాలుగు రోజుల పాటు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. ఈ మేరకు ఎల్లో,ఆరెంజ్ జారీ చేసింది. బుధవారం మంచిర్యాల,పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడె,ఖమ్మం,నల్లగొండ,సూర్యపేట, రంగారెడ్డి, హైదరాబాద్,మేడ్చల్ మల్కాజ్‌గిరి,వికారాబాద్,సంగారెడ్డి, మెదక్, మహబూబ్‌నగర్,నాగర్‌కర్నూల్, వనపర్తి, నారాయణపేట,జోగులాంబ గద్వాల జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురిశాయి. బుధవారం రాష్ట్ర వ్యాప్తంగా కురిసిన వర్షపాత వివరాలు ఇలా ఉన్నాయి. రంగారెడ్డి జిల్లాలో 86 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. ఆసిఫాబాద్‌లో 55, కొత్తగూడెంలో 65,హన్మకొండలో 39,ములుగులో 37, నిజామాబాద్‌లో 36,భూపాలపల్లిలో 35.5,ఖమ్మంలో 35,మంచిర్యాలలో 33.5,నిర్మల్‌లో 32,మేడ్చల్ మల్కాజగిరిలో95,హైదరాబాద్‌లో 80, నాగర్‌కర్నూల్‌లో 89,యాదాద్రిలో 72,జనగాంలో 65 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. గురువారం పలు చోట్ల తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ పేర్కొంది. ఆదిలాబాద్,కుమ్రంభీం ఆసిఫాబాద్,మంచిర్యాల,కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు,కొత్తగూడెం జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని పేర్కొంది. ఈ మేరకు ఎల్లో అలెర్ట్ జారీ చేసింది. ఖమ్మం,నల్లగొండ, సూర్యాపేట,మహబూబాబాద్, జనగాం, సిద్దిపేట,హైదరాబాద్,వికారాబాద్, సంగారెడ్డి, మెదక్ జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందంటూ ఎల్లో అలెర్ట్ జారీ చేసింది. 9న మంచిర్యాల,రాజన్న సిరిసిల్ల, ≫7



## కరోనా సమాచారం

**ప్రపంచంలో**

మొత్తం బాధితులు 61.15 కోట్లు

మరణాలు-65.07 లక్షలు

**దేశంలో**

తాజా కేసులు - 5,368

మరణాలు - 16

రాష్ట్రంలో కొత్తగా **152 కేసులు**

మృతులు జీరో

2లో

# స్పీకర్‌పై చర్యలు తీసుకోవాలి

## సభలో చర్చ జరగాలి:

### బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్



బుధవారం ట్యాంక్‌బండ్ వద్ద సంజయ్

**హైదరాబాద్, సెప్టెంబరు 7 ప్రభాతవార్త:** శాసనసభ స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి వ్యవహరిస్తున్న తీరు బాగాలేదని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్‌కుమార్ మండి పడ్డారు. రాజ్యాంగ బద్ద పదవిలో ఉంటూ పెద్దన్న పాత్ర పోషించాల్సిన స్పీకర్ రాజకీయ విమర్శలు చేయడం ఏమిటన్నారు. స్పీకర్‌పైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సభ్యులందరిని సమన్వయం చేస్తూ సభ సజావుగా జరిగేలా పెద్దన్న పాత్ర పోషించాలన్నారు. బుధవారం బిజెపి రాష్ట్ర కార్యాయలంలో కొత్తగా నియమితులైన పార్లమెంటు కన్వీనర్లు, జాయింట్ కన్వీనర్లు, జిల్లా ఇంచార్జ్‌లతో బండి సంజయ్‌కుమార్ సమావేశం అయ్యారు. పార్టీ ప్రాన కార్యదర్శి ప్రేమేందర్‌రెడ్డి, ఉపాధ్యక్షులు కాసం వెంకటేశ్వర్లు హాజరు అయ్యారు. ఈ సందర్భంగా బండి సంజయ్ పార్లమెంటు కన్వీనర్లు, జాయింట్ కన్వీనర్లకు అప్పగించిన లోకసభ నియోజకవర్గాల్లో చేపట్టాల్సిన కార్యక్రమాలపై చర్చించారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ వినాయక నవరాత్రి ఉత్సవాలు ప్రారంభమై వారం రోజులు అవుతున్న ఇప్పటి వరకు పూర్తిస్థాయిలో నిమజ్జన ఏర్పాట్లు చేయలేదన్నారు. కనీసం ఏర్పాట్లపై చర్చ కూడా జరపడం లేదన్నారు. ఏమైనా ఉంటే కోర్టు ఉత్తర్వులను సాకుగా చూపుతున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి, సిఎంకు హిందూ పండగలంటే షరతలు గుర్తుకు వస్తాయన్నారు. ఇతర వర్గాల పండగల విషయంలో ఇవేవి పట్టవన్నారు. హిందువుల మద్య గందరగోళం సృష్టించి ఆ పండగలకు ప్రాధాన్యత లేకుండా చేస్తున్నారన్నారు. హిందూ సమాజం సంఘటిత కాకుండా కుట్ర చేస్తున్నారన్నారు. కెసిఆర్ సర్కార్ తీరుకు నిరసనగా తక్షణమే గణేష్ నిమజ్జన ఏర్పాట్లు చేయాలని డిమాండ్ చేస్తూ ఉమ్మడి ≫2

# పెరిగిన కేంద్ర పెత్తనం

## బిజెపి వ్యతిరేక కూటమికి కృషి

### సిపిఐ జాతీయ కార్యదర్శి నారాయణ



సిపిఐ తెలంగాణ రాష్ట్ర మహా సభల ముగింపులో నారాయణ, చాడా తదితరులు

**హైదరాబాద్, సెప్టెంబరు 7, ప్రభాతవార్త:** రాష్ట్రాలపై కేంద్ర ప్రభుత్వ పెత్తనం పెరిగిందని సీపీఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కె నారాయణ విమర్శించారు. బీజేపీకి వ్యతిరేకంగా ఉంటే తమది అభయహస్తమని.. అనుకూలంగా ఉంటే మాత్రం బ్రహ్మాస్త్రమని స్పష్టం చేశారు. సీపీఐ తెలంగాణ రాష్ట్ర 3వ మహాసభల ముగింపు రోజు సందర్భంగా నారాయణ రాష్ట్ర కార్యదర్శి చాడ వెంకట్‌రెడ్డి, సహాయ కార్యదర్శి కూనంనేని సాంబశివరావుతో కలిసి మీడియాతో మాట్లాడారు. ఈ నెల 4 నుంచి 7 వరకు సీపీఐ తెలంగాణ రాష్ట్ర 3వ మహాసభలు రంగారెడ్డి జిల్లా శంషాబాద్‌లో జరిగాయి. సమస్యల పరిష్కారానికి నిత్య ప్రజల తరపున పోరాటం చేస్తామని.. తాము నిత్యం ప్రజల సమస్యల వైపే నిలుస్తామని నారాయణ స్పష్టం చేశారు. ఈ విషయంలో జాగ్రత్త పడాల్సింది సీఎం కేసీఆరేనని అన్నారు. గిరిజన హక్కులను హరిస్తున్న ప్రధాని మోడీ ఒక నంబర్ వన్ క్రిమినల్ అని మండిపడ్డారు. రాజకీయ స్నేహం విషయంలో తమతో కేసీఆర్‌సవ్యంగా, మంచిగా ఉంటే సంతా సవ్యంగానే సాగుతుందన్నారు. తాము బీజేపీ వ్యతిరేక శక్తులను దూరం చేసుకోబోమన్నారు. జాతీయస్థాయిలో బీజేపీ వ్యతిరేక కూటమి బలోపేతానికి కృషి చేసే అంశంపై అక్టోబర్ 14 నుంచి 18 వరకు విజయవాడో జరిగే తమ జాతీయ మహాసభల్లో చర్చిస్తామన్నారు. రాష్ట్రాల హక్కులను కేంద్రం హరిస్తున్న నేపథ్యంలో ఇదివరకు బీజేపీతో స్నేహంగా ఉన్న సీఎం కేసీఆర్, బీహార్ సీఎం నితీష్ కుమార్ బయటకు వచ్చారని నారాయణ గుర్తు చేశారు. బీజేపీకి వ్యతిరేకంగా ఉన్న ఏ రాజకీయ పార్టీతోనైనా జాతీయస్థాయిలో స్నేహం చేస్తామన్నారు. అదే ≫2

# సర్కారు గ్రీన్ సిగ్నల్

≫ నిమజ్జనానికి అనుమతి ఇస్తామని, ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ (పిఓపి) విగ్రహాలను నెక్లెస్ రోడ్డు, ఎన్టీఆర్ మార్గ్‌ల వైపు ఏర్పాటు చేసిన ప్రత్యేక ప్రాంతాలలోనే నిమ జ్జనం చేయాలని అధికారులు ఇప్పటి వరకు చెబుతుండడం తెలిసిందే. ట్యాంక్‌బండ్ మార్గంలో ఎట్టి పరిస్థితుల్లోనూ నిమజ్జనానికి అనుమతులు ఇవ్వబోమని అంటుండం విదితమే. ఇదే సమయంలో ఎక్కడి విగ్రహాలను అక్కడే నిమజ్జనం చేయాలని, ఇందుకోసం ఆయా ప్రాంతాలలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కొలనులను వాడుకోవాలని అధికారులు చెబుతూ రాసాగారు. దీనికి అనుగుణంగానే గణేష్ ఉత్సవాలు మొదలై వారం రోజులు దాటినా ట్యాంక్‌బండ్‌పై ఒక్క క్రేన్‌ను కూడా అధికారులు ఏర్పాటు చేయలేదు.

ఇదే సమయంలో నెక్లెస్ రోడ్డు, ఎన్టీఆర్ మార్గ్ ప్రాంతాలలో నామామాత్రంగా కొన్ని క్రేన్లను ఏర్పాటు చేశారు. అయితే సర్కారు అనుసరిస్తున్న విధానాలను భా గ్యనగర్ గణేష్ ఉత్సవ సమితితో పాటు బిజెపి, సంఘ్ పరివార్ నాయకులు తీవ్రంగా ఖండించారు. దీనిపై గణేష్ ఉత్సవ సమితి నాయకులు మూడు రోజులుగా పలు ప్రాంతాలలో నిరసనలు చేయసాగారు. ట్యాంక్‌బండ్‌పై విగ్రహాల నిమజ్జనానికి క్రేన్లను ఏర్పాటు చేయకుంటే శుక్రవారం నాడు జంట నగరాలలో ఎక్కడికక్కడ విగ్రహాలను రోడ్లపైనే నిలిపేసి ధర్నాలు చేస్తామని వారు హెచ్చరించారు. ఇదే విషయమై వారంతా బుధవారం కూడా నగరంలో పలుచోట్ల ధర్నాలు చేశారు. అయితే ఇదే సమయం లో సర్కారు దిద్దుబాటు చర్యలకు ఉపక్రమించి ట్యాంక్‌బండ్‌పై గణేష్ విగ్రహాల నిమజ్జనానికి భారీ క్రేన్లను ఏర్పాటు చేసింది. అప్పర్ ట్యాంక్‌బండ్ మార్గంలో గత ఏడాది ఏర్పాటు చేసినట్లుగానే ఈసారి కూడా పది క్రేన్లను ఏర్పాటు చేసింది. సర్కారు ఆదేశాలు వెలువడిన వెంటనే ఉదయం పది గంటల నుంచి బల్దియా అధికారులు క్రేన్ల ను ఏర్పాటు చేయడం మొదలుపెట్టగా సాయంత్రం నాలుగు గంటల సమయంలో అన్ని క్రేన్లు ఏర్పాటయ్యాయి. ఈ సందర్భంగా ఏర్పాట్లను బల్దియా కమిషనర్ లోకేష్ కుమార్, సిటీ కొత్వాల్ ఆనంద్‌లతో పాటు బల్దియా, పోలీసు విభాగాల నుంచి పలువురు అధికారులు పరిశీలించారు.

**పిఓపి విగ్రహాలపై తొలగని సస్పెన్స్...చివరి నిమిషంలో నిమజ్జనానికి అనుమతించే అవకాశం...?**

ఇదిలావుండగా అప్పర్ ట్యాంక్‌బండ్ మార్గంలో గణేష్ విగ్రహాల నిమజ్జనానికి సర్కారు ఆదేశాల తరువాత బల్దియా అధికారులు పది క్రేన్లను ఏర్పాటు చేయడం వరకు బాగానే వున్నా ఇక్కడ ఎలాంటి విగ్రహాలను నిమజ్జనం చేస్తారనే విషయమై స్పష్టత కరువయ్యింది. భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి నాయకులు కోరుతున్నట్లు పిఓపి వి గ్రహాలను ఈ ప్రాంతంలో నిమజ్జనం చేసేందుకు అధికారులు అనుమతిస్తారా...? లేదా...? అనే దానిపై అధికారులు ఎలాంటి సమాధానం ఇవ్వడం లేదు. కొందరు అ ధికారులు సర్కారు ఎలా చెబితే అలా చేస్తాం అని అంటుండగా ఇంకొందరు అధికారులు గత ఏడాది మాదిరిగానే ఈ ఏడాది కూడా అన్ని విగ్రహాలను ఇక్కడ నిమజ్జనం జరిగే అవకాశాలున్నాయని అంటున్నారు. మరోవైపు ఈ విషయంలో గురువారం నాడు తమకు స్పష్టత ఇవ్వాలని లేకుంటే ఆందోళనను ఉధృతం చేస్తామని గణేష్ ఉత్స వసమితి నిర్వాహకులు సర్కారును హెచ్చరించసాగారు. అధికారులు అనుమతించినా...? అనుమతించకున్నా పిఓపి విగ్రహలను ట్యాంక్‌బండ్ మార్గంలోనే తాము నిమ జ్జనం చేస్తామని, ఈ విషయంలో ఎంతటి వరకైనా చూస్తామని వారు హెచ్చరించసాగారు.

# స్పీకర్‌పై చర్యలు తీసుకోవాలి

≫ హైదరాబాద్, ఉమ్మడి రంగారెడ్డి జిల్లాల్లో అసెంబ్లీ కేంద్రాలలో నిర్వహించిన ఆందోళన కార్యక్రమాలు విజయవంతం చేయాలన్నారు. ముఖ్యమంత్రి కెసిఆర్‌కు బిజెపి అంటే గజగజ వణికిపోతున్నారన్నారు. అసెంబ్లీలో ప్రజా సమస్యలపై బిజెపి సభ్యులు నిలదీస్తారనే భయం పట్టుకుందన్నారు. అందుకే సభను రెండు రోజుల పాటే నిర్వహించే తూతూ మంత్రంగా ముగించాలని చూస్తున్నారన్నారు. బిజెపి సభ్యులు స్పీకర్‌ను ప్రశ్నిస్తే వారిపై చర్యలు తీసుకోవాలంటూ చర్చ చేస్తుండటం సిగ్గు చేటు అన్నారు. రాజ్యాంగ విరుద్ధంగా వ్యవహరిస్తునన స్పీకర్ పదవికే కళంకం తీసుకొస్తున్న పోచారం శ్రీనివాస్‌రెడ్డిపై ముందు చర్యలు తీసుకోవాలన్నారు. ముఖ్యమంత్రి కెసిఆర్ సభలో ప్రజా సమస్యలు చర్చకు రాకుండా అడ్డుకునేలా కుట్రలు చేస్తున్నారన్నారు. అందుకే సభ కూడా పూర్తిస్థాయిలో జరపకుండా రెండు రోజులకే పరిమితంచేస్తున్నారన్నారు. ప్రజా సమస్యలపై చర్చించి అసెంబ్లీ వేదికగా పరిష్కారం లభించేలా చేయాలని బిజెపి సభ్యులు ప్రయత్నిస్తుంటే అందుకు భిన్నంగా సిఎం వ్యవహరిస్తున్నారు. ప్రజా సమస్యలపై అసెంబ్లీలో చర్చించే అవకాశం రాకపోతే ప్రజా క్షేత్రంలోకి వెళ్లి తేల్చుకుంటామన్నారు.


రాహుల్ గాంధీ, తమిళ సిఎం స్టాలిన్


కన్యాకుమారిలో బుధవారం 'భారత్ జోడో' యాత్ర ప్రారంభోత్సవంలో పాల్గొన్న నేతలు

# భారత్ జోడో షురూ

≫ ఆధ్వర్యంలోనే ఈ యాత్రను దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల్లోను పాలు పంచుకుంటారు. పార్టీలో అంతర్గతంగా కుమ్ములాటలుపెరిగిన తరుణంలో ఈ యాత్రను పార్టీ హైకమాండ్ నిర్ణయించింది. పార్టీ అధ్యక్ష ఎన్నికలు మరోవైపు అక్టోబరు 17వ తేదీ నిర్వహించనున్న తరుణంలో ప్రారంభించిన భారత్‌జోడో యాత్ర కాంగ్రెస్ శ్రేణుల్లో కొత్త ఉత్సాహం నింపింది. 12 రాష్ట్రాలు, రెండు కేంద్రపాలిత ప్రాంతాలమీదుగా ఐదునెలల పాటు ఈ యాత్రసాగుతుంది. తిరిగి ఎనిమిదవ తేదీ ఉదయం నుంచి గాంధీతోపాటు మరికొందరు సీనియర్ నాయకులు ఈ యాత్రనుప్రారంభిస్తారు. యాత్రకుముందు రాహుల్ శ్రీపెరం బూదూరులోని రాజీవ్‌గాంధీ స్మృతిస్థల్‌వద్ద నివాళి అర్పించారు. క్షేత్రస్థాయిలో పదికిలోమీటర్లమేర పాదయాత్రలు జరుగుతాయి. ఈనెల 11వ తేదీ కేరళకు యాత్ర చేరుతుంది. 18 రోజులపాటు రాష్ట్రంలోపర్యటించిన తర్వాత కర్ణాటకకు 30వ తేదీచేరుతుంది. 21రోజులపాటు కర్ణాటకలో పాదయాత్రనిర్వహించిన తర్వాత ఉత్తరాది రాష్ట్రాలకు బయలుదేరుతుంది. తిరువనంతపురం, కోచి నీలంబూర్, మైసూరు, బెళ్లారి, రాయ్‌చూరు, వికారాబాద్, నాందేడ్, జలగావ్, ఇండోర్, కోట, దౌసా, ఆల్వార్, బులంద్‌షహర్, ఢిల్లీ, అంబాలా, పఠాన్‌కోట్, జమ్ములలో నిర్వహించిన తర్వాత చివరిగా శ్రీనగర్‌కు చేరుతుంది. ర్యాలీప్రారంభం సందర్భంగా కన్యాకుమారిలో రాహుల్ మాట్లాడుతూ విద్వేషం, హింస పెచ్చు మీరిన తరుణంలో నిరుద్యోగం పెరిగిపోయిందని, ప్రజల్లో అసహనం రెచ్చగొడుతున్నారని, ద్రవ్యోల్బణంపెరిగిందని, నిత్యావసర ధరలు చుక్కలనంటుతున్నాయని, ఈతరుణంలో ఎన్‌డిఎ పాలన యంత్రాంగం చేస్తున్న లోపాలను, తప్పులను ప్రజల్లోకి తీసుకెళ్లడంతోపాటు, ప్రజాసమస్యలను కూడా అవగానచేసుకుని సమస్యలు పరిష్కరించేదిశగా పార్టీని కార్యోన్ముఖులను చేయాలన్నదే ప్రధాన లక్ష్యమని రాహుల్‌పేర్కొన్నారు. రాజస్థాన్ ముఖ్యమంత్రి అశోక్‌గెహ్లాట్‌మాట్లాడుతూ ప్రధానిమోడీ దేశప్రజలను ప్రేమించాలని, సోదరసమానత్వం పెంపొందించాలని, శాంతిసామరస్యాలను పెంచాలని, హింసను ప్రోత్సహించవద్దని సూచించారు. అయితే ఇప్పటివరకూ ప్రధాని ఆదిశగా చర్యలుచేపట్టలేదని, విభజన విద్వేష రాజకీయాలే కొనసాగుతున్నాయన్నారు. మతంపేరిట, కులంపేరిట రాజకీయాలు తగదన్నారు. ఈ తీరును కట్టడిచేయకపోతే అంతర్యుద్ధానికి బీజం పడుతుందని గెహ్లోత్ అన్నారు. మన మూడురంగుల జాతీయ జెండా సర్వమత సమానత్వాన్ని ప్రతిపాదిస్తోందని, అయితే ఈనాడు ఈ జెండాపైనా దాడులకు పాల్పడుతున్నారని రాహుల్ కన్యాకుమారి ర్యాలీలో అన్నారు. భారత్‌ను సమిష్టిగా సమైక్యంగా ఏకతాటిపైకి తెచ్చేందుకు ఒక శక్తి రూపొందిందని, లక్షలాది మంది ప్రజలు కూడా నేడు అదే కోరుతున్నారని తగిన కార్యాచరణను తక్షణమే అమలు చేయాలని కోరుతున్నారని రాహుల్ పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న భారత్‌జోడోయాత్ర దేశంలో జరుగుతున్న రెండో స్వాతంత్ర్య సంగ్రామం అని మాజీ కేంద్ర మంత్రి పి.చిదంబరం అన్నారు.



గాంధీ మండపం వద్ద ర్యాలీనుద్దేశించి మాట్లాడుతూ భారత్‌జోడో యాత్రను విమర్శించే ప్రబుద్ధులకు స్వాతంత్ర్యసంగ్రామంలో పాల్గొన్న సందర్భాలు లేవని, పనిచేయి లేదా చావు అన్న సిద్ధాంతంతో ముందుకుపోతున్నామని అన్నారు. విభజనశక్తులు ఓటమి పాలయ్యేంతవరకూ మా పోరాటం ఆగేదిలేదన్నారు. కాంగ్రెస్‌నేత శశిథరూర్ మాట్లాడుతూ ఈ యాత్ర భారత్‌జోడో యాత్రమాత్రమే కాదని, కాంగ్రెస్‌ను కూడా ఉత్తేజపరిచి కాంగ్రెస్‌జోడో యాత్రగా రెండువిధాలుగా దేశంలో కొనసాగుతుందని పేర్కొన్నారు. పార్టీని క్షేత్రస్థాయినుంచి పునరుత్తేజపరిచేందుకు ఈ యాత్ర తోడ్పాటునిస్తుందన్నారు. దేశవ్యాప్తంగా 200కిపైగా ఉన్న పౌరసంఘాలు కాంగ్రెస్ నిర్వహిస్తున్న భారత్‌జోడో యాత్రకు మద్దతివ్వాలనికోరాయి. స్వరాజ్ ఇండియా యోగేంద్ర యాదవ్, చిత్రనిర్మాత ఆనంద్‌పట్వర్థన్, సెక్యూరల్‌ఫ్రంట్‌ప్రతినిధి అనల్ సద్‌గోపాల్; హక్కుల కార్యకర్త అంజలి భరద్వాజ్, థియేటర్ నిర్మాత అనురాధాకపూర్, ప్రముఖ జర్నలిస్టు మృణాల్ పాండే, మాజీ ఎంపి ధరమ్‌వీర్‌గాంధీ, మాజీ ఐఎఎస్ అధికారులు అభిజిత్ సేన్‌గుప్తా, సుజాతారావులు కూడా ఈ విజ్ఞప్తిచేసారు. రాజ్యాంగ విలువలను పరిరక్షించేందుకు , ప్రజాస్వామ్య ప్రమాణాలను సంరక్షించుకునేందుకే ఈ యాత్రను కొనసాగిస్తున్నామని, పౌరహక్కుల సంఘాలపై ఒక వ్యూహాత్మకమైన దాడి జరుగుతోందని వీరంతా తమ ప్రకటనలో ధ్వజమెత్తారు. యాత్రలో పాల్గొంటున్న వారిని భారత్ యాత్రీస్, అతిథి యాత్రాస్, ప్రదేశ్ యాత్రీస్, వలంటీర్‌యాత్రీస్‌గా వర్గీకరించారు. 'అడుగులో అడుగేద్దాం దేశాన్ని రక్షించుకుందాం' అన్న నినాదంతో ఈ యాత్రను ప్రారంభిస్తున్నట్లు రాహుల్ వెల్లడించారు. యాత్రలో సీనియర్‌కాంగ్రెస్ నాయకులు ఆనంద్‌శర్మ, చిదంబరం, జైరామ్‌రమేష్, సి.వేణుగోపాల్, శశిథరూర్, ముఖ్యమంత్రులు భూపేష్ భాగెల్, అశోక్‌గెహ్లోత్‌లతోపాటు పార్టీ అనుబంధ సంఘాల అధ్యక్షులు, పిసిసి అధ్యక్షులు పలువురు పాల్గొన్నారు.

## వారం - వర్జ్యం

**8-9-2022 గురువారం**

శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం, భాద్రపద మాసం, శుక్ల పక్షం, కార్తె పుబ్బ
త్రయోదశి రా.7-30; శ్రవణం మ.01-08
వర్జ్యం సా.4-53 ల 6-23
రా.కా.మ.1-30 ల 3-00 వ
యమగండం ఉ.6-00 ల 7-30 వ
దుర్ముహూర్తం ఉ.10-00 ల 10-48 వ
మ.2-48 ల 3-36 వ

## వార్తాఫలం

**మేషం:** ఉద్యోగులకు పై అధికారుల ప్రశంసలు లభిస్తాయి. వాహన యోగం.

**వృషభం:** చిరు వ్యాపారులకు బ్యాంకు రుణాలు లభిస్తాయి. గృహ ప్రాప్తి.

**మిథునం:** స్త్రీలకు శుభ యోగం. ఆకస్మిక సంఘటనలు జరిగే అవకాశాలున్నాయి.

**కర్కాటకం:** సమయస్ఫూర్తితో వ్యవహరించి అన్ని పనులు పూర్తి చేస్తారు.

**సింహం:** అన్ని వ్యవహారాల్లో మీదే పై చేయిగా ఉంటుంది. చర్చలు ఫలిస్తాయి.

**కన్య:** చిరు వ్యాపారులకు పోటీ ఏర్పడుతుంది. వివాదాలకు దూరంగా వుండండి.

**తుల:** కుటుంబంలో ఐకమత్యం ఏర్పడుతుంది. క్రయ-విక్రయాలు సామాన్యం.

**వృశ్చికం:** స్త్రీలకు ఆరోగ్య సమస్యలు. శత్రువులు మిత్రులవుతారు.

**ధనుస్సు:** మొండి బకాయిలు వసూలు. వృత్తి రంగాల్లో వున్నవారికి బాగుంటుంది.

**మకరం:** సామాన్యంగా ఉంటుంది. ప్రత్యర్థుల వ్యూహాలను తిప్పికొడతారు.

**కుంభం:** దేవాలయాలు సందర్శిస్తారు. శుభ వర్తమానం అందుతుంది.

**మీనం:** దూర ప్రాంతాల నుండి ముఖ్య సమాచారం అందుకుంటారు. గృహ ప్రాప్తి.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

# రాష్ట్రంలో తాజా కేసులు 152

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, సెప్టెంబరు7:** రాష్ట్రంలో కరోనా పాజిటివ్ కేసులు మళ్లీ పెరుగుతున్నాయి.బుధవారం సాయంత్రం వరకు ఒక్క రోజులో 152కేసులు నమోదైనట్లు వైద్య ఆరోగ్యశాఖ తెలిపింది.ఇప్పటివరకు రాష్ట్రంలో 8,35,489పాజిటివ్ కేసులు నమోదయ్యాయి. గడిచిన 24 గంటలో కరోనా వల్ల మృతి చెందినట్లుగా నమోదు కాలేదు.రాష్ట్రంలో ఇప్పటివరకు మృతి చెందిన వారి సంఖ్య 4111 వరకు చేరింది.ఒక్క రోజులో 12,820మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు.ఇప్పటి వరకు రాష్ట్రంలో 3,74,49,260మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు.ఇప్పటి వరకు కరోనా నుంచి 8,30,367మంది కోలుకోగా (99.39 శాతం)బుధవారం 145 మంది కోలుకున్నారు.

## భారత్ జోడోలో రేవంత్‌రెడ్డి

**హైదరాబాద్, సెప్టెంబరు 7 ప్రభాతవార్త:** ఏఐసిసి అగ్రనేత రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్రలో రాష్ట్ర నేతలు పాల్గొన్నారు. కన్యాకుమారిలో ప్రారంభం అయిన భారత్ జోడోనయత్రలో టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి, రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్ మణికం ఠాగూర్, ఏఐసిసి కార్యదర్శి సంపత్, రోహిన్‌రెడ్డి, ఫిషర్‌మెన్ కాంగ్రెస్ కమిటీ చైర్మన్ మెట్టుసాయికుమార్‌తో పాటు పలువురు నేతలు పాల్గొన్నారు.

## 9న హైదరాబాద్‌లోని కోర్టులకు సెలవు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, సెప్టెంబరు7:** ఈనెల 9న హైదరాబాద్‌లో వినాయక విగ్రహాలనిమజ్జనం జరగనున్న నేపథ్యంలో నగరంలోని కోర్టులకుసెలవు ప్రకటించారు. హైదరాబాద్, సికింద్రాబాద్,మేడ్చల్- మల్కాజిగిరి,రంగారెడ్డి(సైబరాబాద్ పరిధిలో) అన్ని జిల్లాల్లో అన్ని కోర్టులకు కూడా సెలవు ప్రకటించింది.

SINGAM KUIL RED WEDNESDAY
DrawDate on:07/09/22

DAY - SINGAM SERIES Dr No:151
1st Prize Rs.100000/- 157979
2nd Prize Rs.7000/- 05230
3rd Prize Rs.3500/-
09432 12907 21214 34098 36816
50265 59406 66631 69147 83605
4th Prize Rs.200/-
1331 2661 2841 4340 5308 5641 6082
6770 7581 7652
5th Prize Rs.100/-
0278 1134 2303 5782 6840 7349 7382
7431 8123 8735
6th Prize Rs.50/-
0001 0841 2219 3728 5505 7260 8916
0052 0912 2278 4352 6008 7268 8946
0119 0935 2366 4417 6012 7379 8991
0268 0968 2567 4424 6019 7449 9141
0290 0979 2858 4431 6026 7493 9348
0394 1002 2893 4623 6145 7540 9599
0435 1272 2988 4643 6161 7619 9658
0535 1493 3138 4951 6230 7639 9782
0592 1505 3208 4982 6237 7683 9845
0692 1534 3223 5051 6319 8198 9962
0718 1547 3225 5247 6538 8292
0726 1892 3291 5326 6688 8335
0768 2066 3422 5366 6707 8371
0806 2137 3477 5400 6737 8518
0831 2217 3714 5503 6852 8788

DAY - KUIL SERIES Dr No:151
1st Prize Rs.100000/- 926582
2nd Prize Rs.7000/- 57785
3rd Prize Rs.3500/-
18057 22267 27685 34258 47242
73273 74500 75156 92501 94844
4th Prize Rs.200/-
0750 2092 3099 3766 5316 5462 5839
6131 7274 9060
5th Prize Rs.100/-
4335 4685 5436 5987 6585 6811 7422
7841 8466 9867
6th Prize Rs.50/-
0070 1553 3102 4352 5375 6782 8433
0121 1924 3298 4368 5448 6889 8439
0297 1965 3459 4369 5488 7044 8447
0342 2073 3487 4450 5576 7123 8707
0436 2216 3504 4694 5796 7192 8735
0501 2335 3613 4702 5860 7459 8774
0557 2532 3812 4733 5883 7584 9136
0574 2533 3819 4878 5975 7598 9142
0596 2563 3910 4890 6236 7813 9322
1189 2574 3982 4902 6349 8020 9626
1309 2654 4053 4915 6440 8051
1469 2657 4090 4970 6453 8196
1482 2954 4158 5084 6459 8302
1506 2962 4177 5246 6499 8324
1515 3044 4272 5251 6657 8415

ROSA DEER PEARL WEDNESDAY
DrawDate on:07/09/22

DAY - ROSA SERIES Dr No:151
1st Prize Rs.100000/- 412495
2nd Prize Rs.7000/- 85815
3rd Prize Rs.3500/-
14991 31573 46252 53561 57335
67458 71459 80549 84416 89882
4th Prize Rs.200/-
2558 3641 3916 4104 4491 4598 5391
6353 6528 9329
5th Prize Rs.100/-
0658 1496 1654 2382 6570 7022 7941
8043 9063 9347
6th Prize Rs.50/-
0052 1394 2994 4486 5796 7620 9384
0180 1583 3036 4893 5835 7683 9408
0181 1653 3309 4967 5912 7794 9419
0203 1754 3605 5189 5947 7945 9452
0368 1772 3759 5215 6101 8293 9601
0496 1807 3787 5242 6161 8305 9645
0620 1843 3875 5303 6496 8618 9667
0634 2129 4112 5317 6861 8669 9767
0735 2200 4220 5340 6874 8682 9858
0869 2203 4241 5400 7033 8810 9880
0959 2480 4248 5418 7081 8860
1022 2506 4273 5425 7113 8869
1190 2706 4342 5566 7145 8887
1271 2742 4367 5653 7423 8989
1301 2765 4454 5677 7594 8991

DAY - DEER SERIES Dr No:151
1st Prize Rs.100000/- 723243
2nd Prize Rs.7000/- 37282
3rd Prize Rs.3500/-
16049 33327 52548 64587 66110
70703 81231 89188 92826 94561
4th Prize Rs.200/-
2265 3178 3637 4060 4756 7032 7233
7540 8452 8507
5th Prize Rs.100/-
0642 0823 1244 1606 2040 2323 3618
5012 8544 8779
6th Prize Rs.50/-
0109 1257 3236 4584 5870 7378 9058
0322 1319 3269 4620 6302 7387 9255
0375 1443 3334 4686 6410 7421 9292
0625 1623 3339 4826 6420 7495 9306
0700 1778 3424 4855 6602 7531 9390
0747 1798 3489 5147 6624 7740 9419
0836 1957 3609 5280 6628 7903 9479
0841 1967 3702 5291 6662 7963 9517
0873 2257 3871 5322 6743 7979 9852
0892 2303 4004 5372 6760 8138 9911
0981 2477 4062 5456 6924 8196
1016 2554 4199 5699 6986 8385
1137 2834 4290 5712 7183 8443
1140 3083 4472 5727 7296 8644
1178 3132 4546 5825 7330 8986

THANGAM VAIRAM FORTUNE WEDNESDAY
DrawDate on:07/09/22

DAY - THANGAM SERIES Dr No:151
1st Prize Rs.100000/- 274187
2nd Prize Rs.7000/- 36921
3rd Prize Rs.3500/-
00840 03764 06389 07107 33332
39030 86297 89920 98161 98906
4th Prize Rs.200/-
0040 0394 4160 4592 5154 5535 7331
7437 7645 9962
5th Prize Rs.100/-
0774 2210 2266 3792 4217 4757 6369
8191 9954 9981
6th Prize Rs.50/-
0071 1611 2840 4015 5311 7011 8956
0186 1789 2987 4044 5354 7287 9098
0301 1864 3066 4067 5755 7434 9144
0523 1876 3172 4121 5814 7442 9402
0602 1877 3241 4150 5876 7536 9427
0753 1929 3286 4469 5899 7726 9537
0773 1965 3339 4496 5934 7786 9897
0854 1990 3401 4565 5977 8017 9901
0869 2052 3551 4716 6114 8051 9925
0934 2053 3623 4860 6608 8144 9928
0999 2407 3680 4927 6704 8345
1023 2556 3692 4959 6715 8380
1073 2610 3776 5001 6755 8772
1186 2677 3902 5197 6761 8817
1360 2769 3990 5230 6898 8922

DAY - VAIRAM SERIES Dr No:10
1st Prize Rs.50000/- 682754
2nd Prize Rs.7000/- 04239
3rd Prize Rs.3500/-
11107 30773 37761 44846 82121
82128 93711 96098 98760 99658
4th Prize Rs.200/-
0029 1334 2351 2685 3637 4140 5695
6807 7609 8610
5th Prize Rs.100/-
0227 1021 1238 4245 5726 5786 7823
8063 8933 9446
6th Prize Rs.50/-
0004 2148 3137 4035 5787 7266 9158
0020 2152 3184 4228 5956 7291 9173
0070 2318 3213 4242 5970 7364 9274
0321 2353 3259 4277 6083 7457 9355
0515 2484 3322 4343 6178 7470 9409
0669 2502 3379 4415 6240 7888 9413
0681 2716 3401 4566 6254 7913 9688
0839 2762 3404 4659 6313 8000 9691
1063 2768 3611 4676 6360 8236 9843
1067 2858 3631 4715 6578 8582 9989
1126 2876 3652 4776 6943 8592
1247 2904 3844 5169 7141 8807
1252 2935 3881 5401 7142 8810
1704 3049 3931 5403 7147 8835
2147 3094 4016 5629 7181 9056

NALLANERAM MANI FORTUNE WEDNESDAY
DrawDate on:07/09/22

DAY - NALLANERAM SERIES Dr No:151
1st Prize Rs.50000/- 168288
2nd Prize Rs.7000/- 08068
3rd Prize Rs.3500/-
04589 29615 36723 43885 45352
55865 59505 60177 80138 97844
4th Prize Rs.200/-
0580 0892 2106 2723 4121 5141 6898
8231 8841 8938
5th Prize Rs.100/-
2105 2353 2501 3513 4758 5631 5926
6816 7506 7750
6th Prize Rs.50/-
0052 2100 3347 4706 5915 7578 8966
0080 2146 3349 4715 6121 7723 9098
0367 2185 3528 4723 6202 7759 9501
0567 2232 3535 4898 6245 7889 9520
0658 2310 3583 4974 6359 7934 9601
0778 2384 3666 5056 6364 7964 9652
0799 2494 4014 5110 6415 7988 9665
0849 2608 4119 5125 6448 8030 9744
1018 2843 4299 5308 6597 8034 9802
1152 3082 4338 5486 6649 8156 9813
1710 3083 4341 5492 6812 8498
1979 3099 4574 5539 6813 8701
1996 3116 4618 5605 6909 8733
2072 3154 4687 5804 7055 8782
2097 3163 4692 5825 7398 8849

DAY - MANI SERIES Dr No:10
1st Prize Rs.50000/- 573745
2nd Prize Rs.7000/- 40541
3rd Prize Rs.3500/-
10784 14445 24129 47271 53704
58005 72120 76203 83863 91323
4th Prize Rs.200/-
0218 0317 0820 4600 4947 5568 7459
7569 8748 9802
5th Prize Rs.100/-
0326 2204 2805 4145 5599 7019 7230
7311 7500 9823
6th Prize Rs.50/-
0008 1010 3075 4178 5647 7753 9150
0072 1113 3084 4280 5852 7775 9158
0115 1215 3101 4354 5991 7912 9202
0128 1261 3130 4358 6254 8050 9209
0186 1364 3210 4435 6422 8065 9383
0207 1634 3222 4586 6752 8110 9522
0316 1977 3243 4669 7012 8319 9813
0368 2033 3262 4733 7102 8359 9819
0389 2060 3377 4743 7184 8433 9854
0409 2140 3388 4877 7237 8453 9895
0416 2247 3531 4930 7379 8822
0433 2428 3633 4958 7481 8836
0628 2438 3712 4976 7555 8853
0739 2488 3732 5031 7576 8861
0854 2797 3815 5617 7598 9052

KUMARAN VISHNU STAR WEDNESDAY
DrawDate on:07/09/22

DAY - KUMARAN SERIES Dr No:151
1st Prize Rs.50000/- 934960
2nd Prize Rs.7000/- 24113
3rd Prize Rs.3500/-
02659 15806 32025 61308 61727
80138 83123 90843 92130 94900
4th Prize Rs.200/-
0200 1069 2144 2410 3271 3531 5482
6965 7826 9026
5th Prize Rs.100/-
0095 0895 1320 1485 2399 3321 3860
6416 7185 7277
6th Prize Rs.50/-
0016 0967 1966 3521 6251 7558 9134
0019 1013 2186 3762 6263 7785 9314
0081 1084 2231 4004 6347 7928 9348
0083 1147 2657 4512 6618 7944 9490
0134 1193 2680 4565 6650 8036 9538
0236 1204 2746 4599 6719 8048 9569
0348 1294 2755 4617 6762 8237 9624
0424 1343 2770 4663 6808 8263 9755
0517 1499 2976 4736 6991 8280 9865
0524 1515 3019 5105 7174 8447 9927
0574 1595 3063 5369 7258 8535
0685 1646 3204 5441 7264 8614
0696 1738 3236 6008 7303 8660
0847 1878 3432 6070 7437 8880
0923 1948 3481 6118 7552 9102

DAY - VISHNU SERIES Dr No:151
1st Prize Rs.50000/- 934458
2nd Prize Rs.7000/- 52714
3rd Prize Rs.3500/-
10265 38862 40738 43096 57562
70734 73749 79752 83525 85976
4th Prize Rs.200/-
0700 1174 3131 4479 5504 7785 7854
8100 8912 8958
5th Prize Rs.100/-
0990 2531 2609 3663 4240 5768 7091
7405 8273 9260
6th Prize Rs.50/-
0033 2382 3536 4707 5908 7307 8939
0366 2424 3626 4755 6128 7395 9298
0504 2433 3843 4792 6138 7531 9325
0520 2436 3916 4979 6200 7566 9442
0626 2461 4077 5011 6395 7704 9455
0847 2673 4135 5089 6530 7716 9673
0937 2675 4158 5124 6609 7914 9712
0949 2692 4241 5244 6621 8005 9925
1146 2716 4245 5408 6646 8218 9947
1385 3026 4332 5493 6675 8406 9963
1579 3033 4407 5549 6904 8513
2144 3134 4462 5612 6957 8595
2215 3209 4492 5618 7154 8597
2362 3231 4560 5760 7191 8717
2364 3293 4687 5767 7243 8766

SWARNALAXMI LION EMERALD WEDNESDAY
DrawDate on:07/09/22

SWARNALAXMI SERIES Dr No:151
1st Prize Rs.50000/- 258875
2nd Prize Rs.7000/- 82831
3rd Prize Rs.3500/-
14371 14747 25504 36686 47201
58105 69418 71813 82298 93795
4th Prize Rs.200/-
1784 1876 2734 4627 5130 5932 7864
9489 9493 9563
5th Prize Rs.100/-
0695 1495 2772 4108 5616 6768 7034
7427 8824 9484
6th Prize Rs.50/-
0105 1503 3231 4100 6082 7439 8682
0233 1535 3268 4253 6184 7579 8683
0255 1553 3307 4391 6344 7693 8799
0305 1675 3366 4464 6484 7881 9243
0654 1694 3372 4709 6597 7935 9430
0723 1699 3645 4757 6651 7983 9533
0757 1838 3648 4763 6657 8194 9611
1068 1858 3759 4872 6695 8330 9797
1102 2031 3762 4901 6781 8342 9905
1121 2180 3801 5084 7002 8354 9942
1239 2346 3929 5094 7103 8412
1284 2580 3961 5157 7145 8426
1391 2651 3986 5193 7237 8491
1468 2665 4011 5768 7392 8529
1473 3186 4088 5901 7410 8634

DAY - LION SERIES Dr No:10
1st Prize Rs.50000/- 357889
2nd Prize Rs.7000/- 68132
3rd Prize Rs.3500/-
13452 24784 35993 46125 57391
68473 79228 79685 81883 92739
4th Prize Rs.200/-
0767 1008 2627 3282 4843 6324 7491
8556 8615 9571
5th Prize Rs.100/-
1514 1884 4130 5933 7619 8148 8272
8428 9212 9622
6th Prize Rs.50/-
0104 1612 2955 4774 5943 7431 8874
0176 1628 3224 4855 5944 7468 8915
0287 1639 3226 4874 6063 7531 8974
0693 1695 3258 4929 6276 7609 9040
0741 1734 3283 5015 6538 7714 9145
0833 1903 3704 5079 6610 7878 9203
0937 1929 3731 5096 6739 7996 9471
0995 1978 3935 5298 6848 8066 9704
0996 2031 4152 5533 6871 8110 9852
1152 2412 4172 5542 7005 8249 9931
1273 2458 4195 5588 7082 8550
1318 2653 4204 5634 7162 8586
1367 2693 4327 5676 7165 8642
1579 2861 4338 5696 7195 8735
1600 2930 4526 5759 7383 8817


బుధవారం న్యూఢిల్లీలో ఐఎంఎఫ్ న్యూస్ ఎండి క్రిస్టాలినా కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌తో భేటీ దృశ్యం

# పెరిగిన కేంద్ర పెత్తనం

≫ సమయంలో ఆయా రాష్ట్రాల్లోని అధికారంలో ఉన్న ప్రాంతీయ పార్టీలు, అక్కడి పరిస్థితులకు అనుగుణంగా తమ రాష్ట్ర సమితి నిర్ణయం తీసుకుంటాయని నారాయణ స్పష్టం చేశారు. ఒక ఆదివాసికి రాష్ట్రపతిగా అవకాశం కల్పించామని చెబుతున్న బీజేపీ అటవీపైన గిరిజనులకు హక్కులు లేకుండా కేంద్ర ప్రభుత్వం కుట్ర పూరితంగా అటవీహక్కు చట్ట సవరణకు ప్రయత్నిస్తోందని మండిపడ్డారు. దీనిపైనా ఆదివాసి అయిన రాష్ట్రపతి సంతకం తీసుకుంటున్నారని విమర్శించారు. ఎంఐఎం నేత అసదుద్దీన్ ఓవైసీ ప్రధాని మోడీ స్నేహితుడని, బీజేపీ ఎంఐఎంల మధ్య ముద్దులాట, గుద్దులాట ఉంటుందన్నారు. తెలంగాణ సాయుధ పోరాటాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గుర్తించాలని నారాయణ డిమాండ్ చేశారు. కమ్యూనిస్టు పార్టీ చేసిన సాయుధ పోరాటాన్ని గుర్తించాలన్నారు. కేవలం ఎంఐఎంను సంతృప్తి పరిచేందుకే రాష్ట్ర ప్రభుత్వం సెప్టెంబర్ 17న జాతీయ సమైక్యతా దినోత్సవానిన చేపడుతోందని.. అసలు సమైక్యత ఎందుకని నారాయణ ప్రశ్నించారు. తాము మాత్రం తెలంగాణ సాయుధ పోరాట దినోత్సవాలను నిర్వహిస్తామన్నారు. ప్రధాని మోడీ స్నేహితుడు అధాని పోర్ట్ ద్వారానే దేశానికి డ్రగ్స్ సరఫరా అవుతోందని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీకి క్షేత్రస్థాయిలో బలం ఉన్నప్పటికీ ఆ పార్టీ కొంపనే బాగా లేదన్నారు. రాష్ట్రంలో కూడా ఆ పార్టీ నేతలే చెడగొట్టుకుంటున్నారని పేర్కొన్నారు. జాతీయ సంపద, మానవ విలువలను నిరుపయోగం చేసే కుట్రనే అని అన్నారు. తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి చాడ వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ ప్రజా సమస్యల విషయంలో రాజీలేని పోరాటాలు చేస్తామని స్పష్టం చేశారు. ఎక్కడ ప్రభుత్వ భూమి ఉంటే అక్కడ పేదల నివాసం కోసం ఎర్రజెండాలు పాతి పోరాటం చేస్తామన్నారు. ప్రభుత్వానికి ప్రాతినిధ్యం చేస్తూనే.. స్పందన లేకపోతే ఉద్యమాలు ఉధృతం చేస్తామని హెచ్చరించాడు. సీపీఐకి బలమైన పునాది ఉన్న 25 నియోజకవర్గాల్లో దృష్టి సారిస్తూనే వచ్చే ఎన్నికల్లో శాసనసభలో పార్టీ ప్రాతినిధ్యం ఉండేలా ఖచ్చితంగా పార్టీ శ్రేణులు కృషి చేస్తామన్నారు. రాష్ట్రంలో ఫాసిస్టు వ్యతిరేక ప్రజాతంత్ర, లౌకిక శక్తుల విశాల వేదిక ఏర్పాటుకు సీపీఐగా ప్రయత్నం చేస్తామన్నారు. రాష్ట్ర 3వ మహాసభలో ప్రవేశపెట్టిన రాజకీయ, నిర్మాణ నివేదికలను ఏకగ్రీవంగా ఆమోదించినట్టు తెలిపారు. రాష్ట్రంలోని ప్రజా సమస్యలపై త్వరలో రాష్ట్ర ప్రభుత్వానికి సీపీఐ తరపున ప్రాతినిధ్యం చేస్తుందని తెలిపారు. తెలంగాణలో బీజేపీ విస్తరించేందుకు చేస్తున్న ప్రయత్నాలను అడ్డుకుంటామని చాడ వెంకట్‌రెడ్డి స్పష్టం చేశారు.

# 16 నుంచి 18 దాకా తెలంగాణ జాతీయ సమైక్యతా దినోత్సవాలు

## ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సోమేష్‌కుమార్

**హైదరాబాద్, సెప్టెంబరు 7 ప్రభాతవార్త:** తెలంగాణ జాతీయ సమైక్యత దినోత్సవాలను ఈనెల 16 నుంచి 18వ తేది వరకు జరగనున్నాయని, వీటికి అన్ని ఏర్పాట్లు చేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సోమేష్‌కుమార్ అధికారులను ఆదేశించారు. బుధవారం సిఎం కెసిఆర్ ఆదేశాల మేరకు మూడు రోజుల పాటు నిర్వహణ ఏర్పాట్లపై బిఆర్‌ఎస్‌కెఆర్ భవన్‌లో డిజిపి మహేందర్‌రెడ్డితో పాటు ఇతర ఉన్నతాధికారులు, కలెక్టర్లు, పోలీసు కమిషనర్లు, సూపరింటెండెంట్‌లో సిఎస్ వీడియో కాన్ఫరెన్సు నిర్వహించారు. ఈనెల 16వ తేదిన రాష్ట్రంలోని 119 నియోజకవర్గాల్లో 15000 మంది పాల్గొనే ర్యాలీలు, బహిరంగ సభలు నిర్వహించాలన్నారు. ప్రతి జిల్లాకు 10వేల జాతీయ జెండాలు, 50 పెద్ద జెండాలను అందించాలన్నారు. వీటి నిరన్వహణకు సీనియర్ అధికారిని ప్రతి నియోజకవర్గానికి నోడల్ అధికారిగా నామినేట్ చేయాలన్నారు.

ఈనెల 17న జాతీయ జెండాను అన్ని జిల్లా కేంద్రాలలో మంత్రులు, ప్రజాప్రతినిధులచే జాతీయ జెండాను ఎగురవేయాలన్నారు. 17న హైదరాబాద్‌లోని పబ్లిక్ గార్డెన్‌లో ముఖ్యమంత్రి జెండాను ఎగురవేయాలన్నారు. ముఖ్యమంత్రి కెసిఆర్, హైదరాబాద్‌లో కొమురంభీం ఆదివాసి భవనం, సంత్ సేవాలాల్ బంజరాభవన్‌లను కూడా ప్రారంభిస్తారన్నారు. అనంతరం ఎన్‌టిఆర్ స్టేడియంలో ఏర్పాటు చేసిని బహిరంగ సభలో ప్రసంగిస్తారన్నారు. 18న అన్ని జిల్లా కేంద్రాల్లో పెద్ద ఎత్తున సాంస్కృతిక కార్యాక్రమాలను నిర్వహించాలన్నారు. అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, ప్రైవేటు కార్యాలయాలు, వాణిజ్య సంస్థలను 15వ తేది నుంచి విద్యుత్ దీపాలతో అలకరించాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్సులో అదనపు డిజిపి జితేందర్, జిఏడి కార్యదర్శి శేషాద్రి, గిరిజన సంక్షేమ శాఖ కార్యదర్శి క్రిస్టినా జోంగ్తు, పిఆర్ అండ్ ఆర్‌డి కార్యదర్శి సందీప్‌కుమార్ సుల్తానియా, ఆర్ అండ్ బి శ్రీనివాసరాజు, రవాణా కమిషనర్ జ్యోతి బుద్ధ ప్రకాష్, సాంకేతిక శాఖ కమిషనర్ నవీన్‌మిట్టల్, ఆర్థిక శాఖ కార్యదర్శి రోనాల్డ్ రోస్, ఇంటర్ ఎడ్యుకేషన్ కమిషనర్ ఒమర్ జలీల్, పిఆర్ అండ్ ఆర్‌డి డైరక్టర్ హనుమంతరావు, ఐ అండ్ పిఆర్ డైరక్టర్ రాజమౌళి, కల్చరల్ డైరక్టర్ మామిడి హరికృష్ణలు పాల్గొన్నారు.

# గణేశ నిమజ్జనోత్సవాలకు పకడ్బందీగా ట్రాఫిక్ ఏర్పాట్లు

శుక్రవారం ఉదయం ఆరు గంటల నుంచి
శనివారం ఉదయం పది గంటల వరకు
ప్రధాన ఊరేగింపు మార్గాల్లో సాధారణ వాహనాలపై నిషేధం
ట్యాంక్‌బండ్, నెక్లెస్‌రోడ్, ఎన్టీఆర్‌మార్గ్ ప్రాంతాల్లో
శుక్రవారం ఉదయం ఆరు గంటల నుంచి
శనివారం సాయంత్రం వరకు ఆంక్షలు
హెల్ప్‌లైన్ కోసం 040-27852482,
9490598985, 9010203626 నంబర్ల ఏర్పాటు

**హైదరాబాద్, సెప్టెంబరు 7, ప్రభాతవార్త:** జంట నగరాలలో శుక్రవారం జరగనున్న గణేష్ నిమజ్జనోత్సవాలకు ట్రాఫిక్‌కు సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. నిమజ్జనం రోజున నగరంలోని అనేక ప్రాంతాలలో ట్రాఫిక్ ఆంక్షలు విధిస్తున్నందున ప్రజలు పోలీసులకు సహకరించాలని సిటీ కొత్వాల్ ఆనంద్ బుధవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో కోరారు. ప్రతీయేటా జరిగే విధంగా ఈసారి కూడా బాలాపూర్ నుంచి ట్యాంక్‌బండ్ వరకు 18 కిలోమీటర్ల దూరం ప్రధాన ఊరేగింపు వుండగా, ఈ ఊరేగింపు మార్గంలో వున్న చాంద్రాయణగుట్ట, అలియాబాద్, నాగుల్‌చింత, చార్మినార్, మదినా, అఫ్జల్‌గంజ్, మోజం జాహీ మార్కెట్, అబిడ్స్, బషీర్‌బాగ్, లిబర్టి, అంబేద్కర్ విగ్రహం చౌరస్తాల వద్ద ట్రాఫిక్ ఆంక్షలు నిమజ్జనం సమయంలో అమలు చేయనున్నారు. ఇదే సమయం లో సికింద్రాబాద్ నుంచి వచ్చే మరో ఊరేగింపు కర్బలా మైదాన్, కవాడిగూడ, ముషీరాబాద్, ఆర్టీసీచౌరస్తా, నారాయణగూడ చౌరస్తా, హిమాయత్‌నగర్ చౌరస్తా, లిబర్టి మీదుగా ట్యాంక్‌బండ్ వరకు వుండనుంది.

దీంతో పాటు తూర్పు మండలం నుంచి వచ్చే ఊరేగింపు రామాంతపూర్, శివం రోడ్ , ఓయు మార్గం, శంకర్‌మఠ్, ఫీవర్ ఆసుపత్రి, బర్కత్‌పురా, నారాయణగూడ, లిబర్టి మీదుగా ట్యాంక్‌బండ్‌కు వరకు రానుంది. సైదాబాద్, దిల్‌సుక్‌నగర్‌ల నుంచి వచ్చే మరో ఊరేగింపు నల్లగొండ చౌరస్తా, అంబర్‌పేట్, మూసారంబాగ్, అంబర్‌పేట్ ల మీదుగా నారాయణగూడ వద్ద ప్రధాన ఊరేగింపులో కలవనుంది. పశ్చిమ మండల పరిధిలోని టోలిచౌకి నుంచి వచ్చే ఇంకో ఊరేగింపు రేతిబౌలి, మొహదీపట్నం, మాసాబ్‌ట్యాంక్, లక్‌డికాపూల్ మీదుగా సచివాలయం, ఎన్టీఆర్ మార్గ్ వద్ద ప్రధాన ఊరేగింపులో చేరనుంది. ఎర్రగడ్డ నుంచి వచ్చే మరో ఊరేగింపు పంజాగుట్ట, ఖైర తాబాద్, లక్‌డికాపూల్, సచివాలయం మీదుగా ఎన్టీఆర్ మార్గ్ వద్ద ప్రధాన ఊరేగింపులో చేరనుంది. పశ్చిమ మండల పరిధిలోనే గల మంగల్‌హాట్ , సీతారాంబాగ్, గోషామహల్ నుంచి వచ్చే ఇంకో ఊరేగింపు మోజంజాహీ మార్కెట్ వద్ద పధాన ఊరేగింపులో కలవనుంది. కాగా నిమజ్జనం తిలకించేందుకు వచ్చే వారు అత్యవసర సమయాల్లో హెల్ప్‌లైన్ కోసం ఏర్పాటు చేసిన 040- 27852482, 9490598985, 9010203626 నంబర్లకు ఫోన్ చేయాలని కొత్వాల్ ఆనంద్ కోరారు. నిమ జ్జనం రోజున సందర్శకులు సొంత వాహనాల్లో కాకుండా మెట్రో రైలులో ప్రయాణించడం మంచిదని ఆయన తెలిపారు. నిమజ్జనం కోసం పెద్ద సంఖ్యలో ట్రాఫిక్ పోలీ సులను నియమించారు. వీరంతా 24 గంటల పాటు విధుల్లో వుండేలా ఏర్పాట్లు చేశారు. ఇక నిర్వాహకులు నిమజ్జన కార్యక్రమాన్ని తొందరగా పూర్తి చేయాలని కొ త్వాల్ కోరారు. ఇక నిమజ్జనం రోజున ఊరేగింపు జరిగే మార్గాలలో శుక్రవారం ఉదయం ఆరు గంటల నుంచి శనివారం ఉదయం పది గంటల వరకు సాధారణ వాహ నాలకు అనుమతి వుండదు.

ఇదే సమయంలో ట్యాంక్‌బండ్, నెక్లెస్ రోడ్, ఎన్టీఆర్ మార్గ్ ప్రాంతాలలో శుక్రవారం ఉదయం ఆరు గంటల నుంచి శనివారం సాయంత్రం వరకు ఆంక్షలు అమలు చేయనున్నారు. పరిస్థితులను బట్టి ఈ ఆంక్షలను ముందుగానే తొలగించడం లేదా పొడిగించడం చేస్తారు. ఇక శంషాబాద్ విమానాశ్రయానికి వె ళ్లేవారు, అక్కడి నుంచి వచ్చే వారు ట్యాంక్‌బండ్ పరిసరాలలోని మార్గాలకు బదులు వేరే మార్గాలను ఎంచుకోవాలని కొత్వాల్ కోరారు. దీంతో పాటు సికింద్రాబాద్ రై ల్వే స్టేషన్‌కు వెళ్లేవారు అక్కడి నుంచి వచ్చే వారు నిమజ్జన ఊరేగింపు మార్గాలు కాకుండా వేరే మార్గాలలో వెళ్లాలని ఆయన కోరారు. జంట నగరాలు, శివార్లలో 21 చోట్ల మినీ రబ్బర్ ట్యాంకులు ఏర్పాటు చేసినందున ఆయా ప్రాంతాల ప్రజలు వీటిని వాడుకోవాలని ఆయన కోరారు.

### ట్రాఫిక్ మళ్లింపు వివరాలు

ఇక నిమజ్జనం సందర్భంగా దక్షిణ మండల పరిధిలో కేశవగిరి, ఓల్డ్ కర్నూల్ రోడ్, ఇంజన్‌బౌలి, సిటీ కాలేజి వరకు వాహనాలు అనుమతిస్తారు. తూర్పు మండల పరిధిలో చంచల్‌గూడ చౌరస్తా, మూసారాంబాగ్ చౌరస్తా, తోప్‌ఖానా చౌరస్తా, ఏఆర్ పెట్రోల్ బంక్, సెంట్రల్ జోన్ పరిధిలో చాపెల్ రోడ్, స్కైలైన్ రోడ్, కవాడిగూడ మార్గంలో గల పలు ప్రాంతాలలో ఆంక్షలు వుంటాయి. ఉత్తర మండల పరిధిలో నెక్లెస్ రోడ్‌లో వాహనాలను పూర్తిగా అనుమతించరు. అంతర్ రాష్ట్ర వాహనాలను నిమజ్జనం రోజున 30 గంటల పాటు జంట నగరాలలో అనుమతించరు. ఈ వాహనాలు అవుటర్ రింగ్ రోడ్డుమీదుగా రాకపోకలు సాగించాల్సి వుంటుంది. అంత రాష్ట్ర, సిటీ ఆర్టీసీ బస్సులు తమకు కేటాయించిన ప్రాంతాలనుంచే రాకపోకలు సాగించాల్సి వుంటుంది. ప్రైవేటుబస్సులు కూడా నిబంధనలను పాటించాల్సి వుంటుంది.



గణేశ నిమజ్జనం సందర్భంగా పోలీసులు విడుదల చేసిన రూట్‌మ్యాప్

### పార్కింగ్ కేంద్రాల వివరాలు.. ఆర్టీసి బస్సుల మార్గాలు

కాగా నిమజ్జనం కోసం వచ్చే సందర్శకులు తమ వాహనాలను ఖైరతాబాద్‌లోని విశ్వేశ్వరయ్య భవన్, ఎంఎంటిఎస్ స్టేషన్, ఎన్టీఆర్ స్టేడియం, లోయర్ ట్యాంక్ బండ్ రోడ్, పబ్లిక్ గార్డెన్స్, రంగారెడ్డి జిల్లా జెడ్‌పి కార్యాలయం, నిజాం కాలేజి, బుద్ధభవన్, గోసేవా సదన్ వద్ద నిలిపేందుకు అనుమతిస్తారు. కాగా ట్యాంక్‌బండ్ వద్ద నిమజ్జనం కోసం వచ్చే వాహనాలు తిరుగు ప్రయాణంలో డిబిఆర్ మిల్స్, కవాడిగూడ, ముషీరాబాద్, విద్యానగర్‌ల మీదుగా వెళ్లాల్సి వుంటుంది.

## ఎన్పీడిసిఎల్‌కు రూ.15,427 కోట్ల నష్టాలు

**హైదరాబాద్, సెప్టెంబరు 7, ప్రభాతవార్త:** ఉత్తర తెలంగాణ జిల్లాలకు విద్యుత్ సరఫరా చేసే నార్తరన్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ (ఎన్పీడీసీఎల్) నష్టాల ఊబిలో కొట్టుమిట్టాడుతోంది. గత ఆర్థిక సంవత్సరం వరకూ మొత్తం సంస్థ 15,426.88 కోట్ల రూపాయల మేర నష్టాల్లో ఉంది. గత ఏడాది వరకూ 12,983.60 కోట్ల రూపాయలు ఉండగా, అది 2021 సంవత్సరం మార్చి నాటికి 2,440.36 కోట్ల రూపాయలతో కలిపి 15,426.88 కోట్ల రూపాయలకు చేరింది. కాగా డిస్కంల ఆర్థిక పునర్వ్యవస్థీకరణ నిమిత్తం కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉదయ్ పథకంలో తెలంగాణ ప్రభుత్వం చేరింది. ఈ పథకం కింద డిస్కంలకు సంబంధించిన 8,200 కోట్ల రూపాయల అప్పులను రాష్ట్ర ప్రభుత్వం టేకోవర్ చేసుకునేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య గతంలో ఒప్పం దం జరిగింది. ఉదయ్ అమలుతో రెండేళ్లకు డిస్కంలకు 2.233 కోట్ల రూపాయలు చొప్పున ఆదా అవుతాయన్నారు.

## ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో గెస్ట్ లెక్చరర్ల నియామకానికి ఆదేశాలు

ఉత్తర్వులిచ్చిన ఇంటర్ విద్య కమిషనర్

**హైదరాబాద్, సెప్టెంబరు 7, ప్రభా తవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో గెస్టు లెక్చ రర్ల నియామకం కోసం ఇంటర్ విద్య కమిషనర్ బుధ వారం ఉత్తర్వులు జారీ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ జూని యర్ కాలేజీల్లో 1654 గెస్టు లెక్చరర్లను భర్తీ చేసుకోవడానికి ఆర్థిక శాఖ అనుమతించిన నేప థ్యంలో ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో ఈ యేడాది 2022- 23 విద్యా సంవత్సరంలో ఔట్‌సోర్సింగ్ పద్ధతిలో గెస్టు లెక్చరర్ల నియామకాలు చేపట్టాలని కమిష నర్ సయ్యద్ ఉమర్ జలీల్ బుధవారం జిల్లా ఇంటర్ విద్యా ధికారులను ఆదేశిస్తూ ఉత్తర్వు లిచ్చారు.

## ఎంపి రఘురామకృష్ణరాజు కస్టోడియల్ టార్చర్ కేసులో ప్రభుత్వాన్ని ప్రతివాదిగా చేర్చాలి

**విజయవాడ,సెప్టెంబరు 7,ప్రభాతవార్తప్రతినిధి:** ఎంపీ రఘురామకృష్ణరాజు కస్టోడియల్ టార్చర్ కేసుపై సుప్రీం కోర్టు బుధవారం విచారణ నిర్వహించింది. ఈ కేసులో ఏపీ ప్రభుత్వాన్ని ప్రతివాదిగా చేర్చాలని సుప్రీం కోర్టు ఆదేశాలు జారీ చేసింది. ఎంపీ రఘురామ కుమారుడు భరత్ తన తండ్రిని కస్టోడియల్ టార్చర్‌కు గురి చేసారని. దీనిపై విచారణ జరిపించాలని సుప్రీం కోర్టులో పిటిషన్ వేసారు. ఈ పిటిషన్‌పై సుప్రీం కోర్టు ధరా ్మసనం విచారణ సందర్భంలో ఏపీ ప్రభుత్వాన్ని ప్రతివాదిగా చేర్చాలని ఆదేశించింది. అందుకు రెండు వారాలు వ్యవధి కావాలని భరత్ తరపు న్యాయవాది ఆదినారాయణరావు ధర్మాసనాన్ని కోరారు. ఏపీ ప్రభుత్వాన్ని ప్రతివాదిగా చేర్చిన తరువాత సీబీఐ విచారణకు ఈ కేసును ఆదేశించే విషయాన్ని పరిశీలిస్తామన్నారు.

## బాలిక దాడి కేసులో నిందితుడి అరెస్ట్

**నెల్లూరు సెప్టెంబరు 7 ప్రభాతవార్త-వారనాధపురం:** శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లాలో ఈనెల 5న వెంకటా చలం మండలం నక్కలగుంట కాలనీలో మైనర్ బాలికపై యాసిడ్‌తో దాడి చేసి, కత్తితో గొంతు కోసిన నిందితుడు నాగరాజును పోలీసులు అరెస్ట్ చేసి మీడియా ముందు హాజరుపరిచారు. బుధవారం స్థానిక ఉమేష్‌చంద్ర సమావేశ మందిరంలో జిల్లా ఎస్పీ విజయారావు మైనర్ బాలికపై దాడి ఘటనకు సంబంధించిన వివరాలను తెలియజేశారు. మైనర్ బాలిక వరుసకు మేనమామయిన నాగరాజు ఆటో నడుపుకుంటూ జీవనం సాగిస్తు చెడు వ్యసనాలకు బానిసయ్యా డన్నారు. అక్రమ మార్గంలో డబ్బు సంపాదించే క్రమంలో మైనర్ బాలికపై దాడికి పాల్పడి నగదు, చెవికమ్మలను దొంగిలించాడన్నారు. ఈక్రమంలో బాలిక ఇంటి సమీపంలోనే అతని నివాసముందని తెలియజేశారు.

# బిపిసి నిబంధనలపై చర్చకు సిద్ధమా?

- సమావేశానికి పిలవాలంటే ఎంతమంది ఎమ్మెల్యేలు ఉండాలో చర్చకు రావాలి
- మంత్రి వేములకు బిజెపి ఎమ్మెల్యే రఘునందన్‌రావు సవాల్

**హైదరాబాద్, సెప్టెంబరు 7, ప్రభాతవార్త:** బిఎసి రూల్స్ పై చర్చకు సిద్ధమా? అంటూ మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డికి బిజెపి ఎమ్మెల్యే రఘునందన్‌రావు సవాల్ విసిరారు. బుధవారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. బిఎసి సమావేశానికి పిలవాలంటే ఎంత మంది ఎమ్మెల్యేలు ఉండాలో శాసనసభ వ్యవహారాల మంత్రి చర్చించేందుకు రావాలన్నారు. అసెంబ్లీ సమావేశాలు మూడు రోజులు పాటు నిర్వహిస్తున్నట్లు మీడియాకు లీకులు ఇచ్చారని, బిఏసి సమావేశంలో చర్చించకుండానే తేదీలను ఖరారు చేశారన్నారు. తమ పార్టీ సభ్యులకు మూడు రోజులు మాట్లాడే అవకాశం దక్కుతుందని అనుకున్నామని, సభలో కుర్చీలు వెతుక్కునేలోపే ఆరు నిమిషాల్లో అసెంబ్లీ వాయిదా పడిందన్నారు. బిఏసి సమావేశానికి బిజెపిని పిలవాలని స్పీకర్‌ను కోరామన్నారు. గత ప్రభుత్వాల హయాంలో సిపిఎం, లోక్‌సత్తా పార్టీలకు ఒక్కరే ఎమ్మెల్యేలు ఉన్నా బిఏసికి పిలిచిన విషయాన్ని గుర్తు చేశారు. ముగ్గురు ఎమ్మెల్యేలు ఉన్న బిజెపిని ఎందుకు పిలువడం లేదన్నారు. ఎంత మంది ఎమ్మెల్యేలు ఉంటే పిలుస్తారో సభాపతి చెప్పాలన్నారు. అసెంబ్లీలో బిజెపి ఎమ్మెల్యేల పట్ల వివక్ష ఎందుని ప్రశ్నించారు. టిఆర్ఎస్, కాంగ్రెస్, మజీస్ 20 రోజుల పాటు అసెంబ్లీ సమావేశాలు జరపాలని డిమాండ్ చేయాలేదన్నారు. 12, 13 తేదీలలో బిజెపి ఎమ్మెల్యేలను రానీయకుండ కుట్రలు చేస్తున్నా న్నారు. ఏ సంప్రదాయంన నప్రకారం తమకు నోటీసులు ఇచ్చారని ప్రశ్నించారు.



ఆ నోటీసు లను న్యాయపరంగా ఎదుర్కొంటా మన్నారు. మర మనిషి అంటే తప్పేముంది? అదేమైనా నిషిద్ద పదమా అన్నారు. అంటే సభా సంప్రదాయాలను అగౌరవపరిచినట్లా అంటూ ప్రశ్నించారు. బల్లలు ఎక్కినప్పుడు, మైకులు విసిరినప్పుడు, గవర్నర్ కుర్చీని తన్నినప్పుడు సభసంప్రదాయం ఏమైందన్నారు. నిజామాబాద్ జిల్లాలో ముఖ్యమంత్రి పర్యటనకు స్పీకర్‌ను ఎందుకు ఆహ్వానించలేదో మంత్రి చెప్పాలన్నారు. టిఆర్ఎస్, కాంగ్రెస్, ఎంఐఎంలు ఒక్కటేనన్నారు.

## ఎస్సీ వర్గీకరణ అమలుపై ప్రభుత్వ వైఖరి స్పష్టం

ప్రణాళికా సంఘం వైస్‌చైర్మన్ వినోద్‌కుమార్‌ను కలిసిన కృష్ణమాదిగ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, సెప్టెంబరు 6:** ఎస్సీ వర్గీకరణ అమలు జరగాలన్న విషయంపై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వైఖరి స్పష్టంగా ఉందని, ఎస్సీ వర్గీకరణ జరగాలని రాష్ట్ర అసెంబ్లీ సమావేశంలో తీర్మానం చేసి కొన్నేళ్ల క్రితమే కేంద్ర ప్రభుత్వానికి నివేదిక పంపినట్లు రాష్ట్ర ప్రణాళిక సంఘం వైఎస్ చైర్మన్ బోయినపల్లి వినోద్‌కుమార్ స్పష్టం చేశారు. సుప్రీం కోర్టులో పెండింగ్‌లో ఉన్న ఒక కేసులో మంద కృష్ణ మాదిగ ఇంప్లీడ్ అయిన సందర్భంగా కేంద్రంతో పాటు పలు రాష్ట్రాలకు సుప్రీం కోర్టు నోటీసులు జారీ చేయగా, తెలంగాణ రాష్ట్రానికి నోటీసు అందిన నేపథ్యంలో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మంద కృష్ణ మాదిగ బుధవారం మంత్రుల నివాస ప్రాంగణంలో వినోద్‌కుమార్‌తో సమావేశమ య్యారు. ఎస్సీ వర్గీకరణపై ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు తన వైఖరిని ప్రభుత్వ పరంగా అసెంబ్లీ చట్టసభ వేదికగా స్పష్టంగా తెలిపారని వినోద్‌కుమార్ పేర్కొన్నారు. ఎస్సీ వర్గీకరణ జరగాలన్నదే రాష్ట్ర ప్రభుత్వ వైఖరి అని ఆయన తెలిపారు. పోలీస్‌ఎస్‌ఐ,కానిస్టేబుల్ పరీక్షలలో ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులకు కటాఫ్ మార్కులు తగ్గించాలని కోరుతూ వినోద్‌కుమార్‌కు మరో వినతి పత్రాన్ని అందించారు. ప్రస్తుతం 60 మార్కులకు ఉన్న కటాఫ్‌ను మరింత తగ్గించాలని, ఇతర వర్గాల కన్నా కటాఫ్ తక్కువగా ఉండేలా చూడాలని వారు వినోద్‌ను కోరారు. ఈ విషయాన్ని సిఎం కెసిఆర్ దృష్టికి తీసుకుని వెళ్తానని వినోద్ వారికి తెలిపారు.



## నవంబర్ 8న చంద్రగ్రహణం అక్టోబర్ 25న సూర్యగ్రహణం

రెండు రోజులు 12గంటలు ఆలయం తలుపులు మూత

**తిరుమల, సెప్టెంబరు 7 ప్రభాతవార్త ప్రతినిధి:** అఖిలాండకోటిబ్రహ్మాండ నాయ కుడు... దేవదేవుడు శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయం తలుపులు అక్టోబర్ 25వతేదీ, నవంబర్ 8వతేదీ రెండు రోజులు దాదాపు 12గంటలు పాటు మూతబడనున్నాయి. ఆ రోజుల్లో అన్ని దర్శనాలు రద్దుచేసి తక్కువ సమయంలో సర్వదర్శనం భక్తులను మాత్రమే అనుమతించనున్నారు. ఇందుకు తిరుమల తిరుపతి దేవస్థానం బుధవారం కీలక ప్రకటన చేసింది. రానున్న అక్టోబర్ 25వతేదీ మంగళవారం సూర్యగ్రహణం, నవంబర్ 8వతేదీ మంగళవారం చంద్రగ్రహణం కారణంగా ఆ రోజుల్లో ఏకంగా 12గంటలు శ్రీవారి ఆలయం తలుపులు మూతబడతాయి. అక్టోబర్ 25వతేదీ సాయంత్రం 5.11గంటల నుంచి 6.27గంటల వరకు సూర్యగ్రహణం ఉంటుంది. ఈ కారణంగా ఉదయం 8.11గంటల నుంచి రాత్రి 7.30గంటల వరకు ఆలయాన్ని మూసివేస్తారు. బ్రేక్‌దర్శనం, శ్రీవాణి, 300రూపాయలు ప్రత్యేక ప్రవేశ దర్శనం, వృద్ధులు, దివ్యాంగులు, చంటిపిల్లల తల్లిదండ్రులు, రక్షణ సిబ్బంది, ఎన్‌ఆర్‌ఐల దర్శనంతోబాటు ఆర్జితసేవలు కల్యాణోత్సవం, ఊంజల్‌సేవ, ఆర్జిత బ్రహ్మోత్సవం, వసంతోత్సవం, సహస్రదీపాలం కారసేవలను రద్దుచేసింది. తక్కువ సమయంలో సర్వదర్శనం భక్తులను మాత్రమే అనుమతినిస్తారు. నవంబర్8వతేదీ మధ్యాహ్నం 2.30గంటల నుంచి సాయంత్రం 6.27గంటల వరకు చంద్రగ్రహణం ఉంటుంది. ఈ కారణంగా ఆరోజు ఉదయం 8.40గంటల నుంచి రాత్రి 7.20గంటల వరకు ఆలయ తలుపులు మూసివేయనున్నారు. అన్ని రకాల దర్శనాలు టిటిడి రద్దుచేసింది. సర్వదర్శనం భక్తులను మాత్రమే అనుమతినిస్తారు.

# డిజిటల్‌గా కిసాన్ క్రెడిట్‌కార్డు

మరింత సమర్థవంతంగా వ్యవసాయ రుణ వ్యవస్థ
సరికొత్త విధానానికి నాంది పలికిన రిజర్వ్ బ్యాంక్

**హైదరాబాద్, సెప్టెంబరు 7, ప్రభాతవార్త:** గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయ రుణాల మంజూరు వ్యవస్థను పూర్తిగా మార్చేందుకు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సరికొత్త పథకానికి నాంది పలికింది. ఇందులో భాగంగా రైతాంగానికి మంజూరు చేసిన కిసాన్ క్రెడిట్ కార్డులను (కెసిసి) డిజిటలైజ్ చేసేందుకు ఏర్పాట్లు చేస్తున్న ట్లు రిజర్వ్ బ్యాంక్‌న బుధవా రం ఒక ప్రకటనలో తెలిపింది. ఈ డిజిటలైజ్ విధానాన్ని తొలుత ప్రయోగాత్మకంగా మధ్యప్రదేశ్, తమిళనాడు రాష్ట్రాల్లో పైలెట్ ప్రాజెక్టుగా ప్రారంభించాలని రిజర్వ్ బ్యాంక్ నిర్ణయించింది. ఆయా రాష్ట్రాల్లో వచ్చిన ఫలితాలను దృష్టిలో ఉంచుకుని దేశ వ్యాప్తంగా ఉన్న కిసాన్ క్రెడిట్ కార్డ్‌లను డిజిటలైజేషన్ చేయనున్నట్లు వెల్లడించింది. కిసాన్ క్రెడిట్ కార్డ్ డిజిటలైజేషన్ రుణ ప్రక్రియని మరింత సమర్థవంతంగా చేయడం దీని లక్ష్యంగా పేర్కొంది. అంతేకాకుండా రుణ గ్రహీతలైన రైతుల వ్యయాన్ని సైతం తగ్గించడంలో సహాయపడుతుందని ఆశాభావం వ్యక్తం చేసింది. ఇవి కాకుండా రుణం కోసం దరఖాస్తు చేయడం దగ్గర నుండి ఆ మొత్తాన్ని పంపిణీ చేసేందుకు పట్టే సమయం గణనీయంగా తగ్గుతుందని వివరించింది. ఈ నేపథ్యంలో రైతులకు వ్యవసాయ రుణాల మంజూరు నాలుగు వారాల సమయం నుండి రెండు వారాలకు తగ్గించవచ్చని తెలియచేసింది. ప్రస్తుతం రుణాల వ్యవస్థ రైతాంగానికి సకాలంలో అందుబాటులో లేకపోవడంతో వారు ప్రత్యమ్నాయ ఏర్పాట్లు చేసుకుంటున్నారు. ప్రధానగా అధిక వడ్డీలకు వ్యాపారులను ఆశ్రయించాల్సి న పరిస్థితి ఉత్పన్నమైంది. ఇటువంటి వాటికి చెక్ పెట్టేందుకు కిసాన్ క్రెడిట్ కార్డు డిజిటలైజేషన్ కార్యక్రమం ఎంతో ప్రయోజనకారిగా ఉంటుందని. వ్యవసాయం, దాని అనుబంధ రంగాలు, అనుబంధ పరిశ్రమల విషయంలో ఆర్థిక అవసరాలను తీర్చడం వల్ల రైతాంగాన్ని ఆదుకోవచ్చని రిజర్వ్ బ్యాంక్ స్పష్టం చేసింది.

# వచ్చే ఎన్నికల్లో పోటీ చేయను.. 2028లో పోటీ చేస్తాను



- ప్రజాసమస్యలపై చర్చిద్దామంటే అసెంబ్లీ సమావేశాలు పూర్తిస్థాయిలో జరగడం లేదు
- కాంగ్రెస్ ఎమ్మెల్యే జగ్గారెడ్డి కీలక నిర్ణయం

**హైదరాబాద్, సెప్టెంబరు 7, ప్రభాతవార్త:** తాను వచ్చే ఎన్నికలలో పోటీ చేయడం లేదని సంగారెడ్డి ఎమ్మెల్యే జగ్గారెడ్డి ప్రకటించారు. తన స్థానంలో ఓ కార్యకర్త పోటీ చేస్తారన్నారు. బుధవారం అసెంబ్లీ మీడియా హాల్ నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల్లో పోటీకి పార్టీ శ్రేణులు కార్యకర్తను వద్దంటే తన భార్య నిర్మలను భరిలో దింపుతానన్నారు. తాము మాత్రం 2028 ఎన్నికల్లో పోటీ చేస్తానని పేర్కొన్నారు. అయితే ఈ విషయంలో క్లారిటి ఇవ్వకుండానే కీలక నిర్ణయాన్ని ప్రకటించారు. శాసనసభ సమావేశాలు ఆరు నిమిషాలకే సభ ముగిసిందన్నారు. మళ్లీ రెండు రోజులే పెడతామనడం బాధకరం అన్నారు.

సభలో మాట్లాడటానికి చాలా సమస్యలు ఉన్నాయన్నారు. కెసిఆర్ సిఎం అయిన తరువాత ప్రతిపక్షాలకు అపాయింట్‌మెంట్ ఇవ్వడం లేదన్నారు. గత సిఎంలు సొంత పార్టీ నేతలకు, ప్రతిపక్ష నేతలను కలిసేవారు అన్నారు. ప్రజా ప్రతినిధులు అడుగితే కాదనలేకపోయేవారు అన్నారు. రాష్ట్రం వచ్చిన తరువాత అలాంటి పరిస్థితి లేదన్నారు. ఇల్లు, ఆఫీసు, బెడ్ రూం, బాత్‌రూం అదే అయిపోయిందన్నారు. అధికారులు అక్కడే పడుతుకుం టున్నారన్న అనుమానం వస్తుందన్నారు. ప్రజా సమస్యలపై చర్చ జరగడం లేదన్నారు.
ఆరు నెలల తరువాత జరిగే సమావేశాలు మూడు రోజులకే పరిమితం అయ్యాయన్నారు. టిఆర్ఎస్ ప్రజాప్రతినిదులు ప్రశ్నించడగానికి భయపడుతున్నారన్నారు. కానీ డిపార్ట్‌మెంట్‌లు బూజు పట్టాయన్నారు. విఆర్ఎస్‌లు రాష్ట్రం వచ్చిన తరువాత నష్టపోయారన్నారు. 23వేల మంది విఆర్ఏలు ఉన్నారని వారు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. రాష్ట్రంలో సమస్యలు పరిష్కరించకుండా కెసిఆర్ దేశం తిరుగుతున్నారన్నారు. అసెంబీలలో మాట్లాడే వీలుండదు అందుకే తాను నిరసన తెలుపుతానన్నారు. ట్యాంబక్‌బండ్ అంబేద్కర్ విగ్రహం నుంచి అసెంబ్లీ వరకు ర్యాలీని ఈనెల 12న చేపట్టనున్నట్లు తెలిపారు. ఆ ర్యాలీలో విఆర్ఏలు పాల్గొన వద్దు అన్నారు. రాహుల్ పాదయాత్ర మోడి పాలనను అంతమొందించేందుకు అన్నారు. ఉద్యోగాలు లేవు, నిత్యావసర ధరలు భాగాపెరిగాయని, ప్రైవేటు పరం చేస్తున్నారన్నారు. ప్రజల సమస్యలపై మాట్లాడటం లేదని, దేవుళ్ల పేరుతో మాట్లాడుతున్నారన్నారు. రాహుల్ పాదయాత్రకు సంఘీభావంగా అన్ని నియోజకవర్గాలో పాదయాత్రలు ఉంటాయన్నారు. సంగారెడ్డిలో 10 కిలోమీటర్ల యాత్ర ఉంటుందన్నారు. ఢిలాఋ్ల స్కాం హైప్ వచ్చి సడెన్‌గా ఆగిపోయిందన్నారు. కవిత విషయం రాగానే సైలెంట్ అయిందా అన్నారు. బండి సంజయ్ సిబిఐ, ఈడి డైరక్టర్ అయ్యారన్నారు. టిఆర్ఎస్, బిజెపి ఇద్దరు ప్రజలను చీటింగ్ చేస్తున్నారన్నారు.

## కల్యాణవేదికలో బాల్యవివాహాలు నిషేధంపై బోర్డులు ఏర్పాటు చేయండి

ఒత్తిడిలేని క్రమశిక్షణ విద్య అందించండి

తిరుమలలో రాష్ట్రబాలల హక్కుల పరిరక్షణ కమిషన్

**తిరుమల,సెప్టెంబర్ 7ప్రభాతవార్తప్రతినిధి:** దేవదేవుడు ఏడుకొండల శ్రీవేంకటేశ్వరస్వామి చెంత యువతీయువకులు ఒక్కటిచేసే వివాహం తంతు ఉచితంగా నిర్వహించే కల్యాణవేదికలో బాల్యవివాహాలు జరపబోమని బోర్డులు ఏర్పాటుచేయాలని రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ ఛైర్మన్ కేసలి అప్పారావు ఆదేశించారు. ధర్మగిరిలో టిటిడి నిర్వహిస్తున్న వేదపాఠశాలలో విద్యార్థులకు ఒత్తిడి లేని క్రమశిక్షణతో కూడిన విద్య అందించాలని సూచిం చారు. కల్యాణ వేదికలో బాల్య వివాహాలు నిషేధంపై అవగాహన కల్పిస్తూ తక్షణం బోర్డులు ఏర్పాటు చేయా లని సూచించారు. రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ ఛైర్మన్ కేసలి అప్పారావు, సభ్యులు త్రిపర్ణ ఆదిలక్ష్మి, ముడి మేల లక్ష్మీదేవి బుధవారం ఉదయం తిరుమలలోని వేదపాఠశాల, కల్యాణవేదికలను సందర్శించారు. వేదపాఠశాలలో తరగతి గదులను, విద్యార్థుల వసతి గమనించారు. అధికారులకు పలు సూచనలు చేశారు. అనంతరం శ్రీవారి ఆలయ పరిసరాలు. ముఖ్యకూడళ్ళలో భిక్షాటన చేస్తున్న బాలలను గుర్తించి వారికి పునరావాసం కల్పించాలని అధికారులకు సూచించారు.

తెలంగాణ ప్రభుత్వం
జిల్లా పంచాయతీరాజ్ ఇంజనీర్, పెద్దపల్లి కార్యాలయం
టెండరు ప్రకటన నెం.T1/09/DPRE/PDPL/2022-23 తేది: 03.09.2022
పనుల సంఖ్య(09) పనులపేరు: 1) పెద్దపల్లి, పాలకుర్తి మరియు అంతేగావ్ (M) లో GP భవనాలు (07) నం. అంచనా ధర: రూ.68.80 లక్షలు. 2) పెద్దపల్లి & ధర్మారం (M)లో సిసి రోడ్లు (02) నం. అంచనా ధర: రూ.16.00 లక్షలు. పెద్దపల్లి జిల్లా పనులు. టెండరు షెడ్యూలు చివరి తేదీ:13.09.2022న టెండరు షెడ్యూలు జారీ చేయబడు తేదీ: 12.09.2022న. టెండరు స్వీకరణకు చివరి తేదీ: 14.09.2022 మ.3.00గం.వరకు. టెండర్లు తెరచుట: 14.09.2022న మ.3.30గం.
సం/-. జిల్లా పంచాయతీరాజ్ ఇంజనీర్, పెద్దపల్లి.
DIPR.No.1505-DP/CL/Advt/1/2022-23 తేది: 07.09.2022

వార్త

గ్రంథాలయాలు ప్రపంచానికి కిటికీలు. గ్రంథాయాల్లేని ఊళ్లు అజ్ఞానాంధకార కూపాలు.

-చిలకమర్తి

# పెరుగుతున్న పౌష్టికాహారలోపం!


ప్రజలు తీసుకుంటున్న పోషక విలువలతో కూడిన ఆహారాన్నిబట్టే ఆ దేశఆర్థిక పరిస్థితి సంకేతాలు ఇస్తుంది. ప్రపంచ జనాభాలో పౌష్టికాహారం లోపంతో బాధపడుతున్న బాలల్లో నాలుగోవంతు భారత్‌లో ఉన్నారని ఐక్యరాజ్య సమితి నివేదికలు ఆందోళన కలిగిస్తున్నాయి. భారత్‌లో గత మూడు దశాబ్దాలుగా ప్రజలఆర్థిక పరిస్థితుల్లో వచ్చిన మార్పులు, ఆహారఅలవాట్లను మార్చివేశాయి. వాస్తవంగా చూస్తే భారత్‌లో ఎవరెన్ని చెప్పినా ఎన్ని అడ్డంకులున్నా దాటుకుంటూ వ్యవసాయరంగం పురోగామిస్తుందనే చెప్పొచ్చు. అందుకు పెరుగుతున్న విస్తీర్ణం, దిగుబడులు సజీవ సాక్ష్యంగా నిలుస్తున్నాయి.అయితే ఒకపక్క రైతులు పండించిన పంటలు కొనేవారు లేక,కొన్నా నిల్వచేసుకునే పరిస్థితులు లేక దేశవ్యాప్తంగా లక్షలాది క్వింటాళ్ల ధాన్యం మక్కిపోతున్నాయి. ప్రభుత్వ గోదాముల్లో ఇలా మక్కిపోతున్న ఆహార దినుసులు లెక్కపెట్టలేని పరిస్థితి. ఇంకొక పక్క పౌష్టికాహారం సంగతి దేవుడెరుగు. రెండు పూటల తిండిలేక అర్థాకలితో అల్లాడుతున్న నిరుపేదలు కోట్లలో ఉన్నారు. ఆమాటకొస్తే ప్రపంచవ్యాప్తంగా కూడా పరిస్థితి ఆందోళనకరంగానే ఉంది. మనిషి ఆకలితో అలమటించే పరిస్థితులు రూపుమాపాలనే లక్ష్యాన్ని అందుకోవడం కష్టసాధ్యమని ఐక్యరాజ్యసమితి తాజా నివేదిక స్పష్టం చేసింది. 2030 నాటికి ఆకలి సమస్యను అధిగమించాలని ఐక్యరాజ్యసమితి నిర్ణయించుకున్న లక్ష్యాన్ని చేరుకోవడానికి కేవలం మరోఎనిమిదేళ్ల మాత్రమే మిగిలి ఉన్నాయి. కానీ కరోనా రక్కసి, ఇతర విషజ్వరాలు తదితర కారణాలతోపాటు మరెన్నోసమస్యలు పెరిగిపోవడంతో యేటా ఆకలితో అలమటించేవారి సంఖ్య ఆందోళనకరంగా పెరుగుతున్నదని ఐక్యరాజ్యసమితే స్పష్టం చేస్తున్నది. గత యేడాది ప్రపంచవ్యాప్తంగా ఎనభైరెండు కోట్ల ఎనభైలక్షల మంది ఆకలి సమస్యను ఎదుర్కొన్నట్లు సర్వేలో బయటపడింది. 2019లో కరోనా రక్కసి సృష్టించిన బీభత్సం తర్వాత పదిహేను కోట్లమంది అధికమయ్యారు. అంతేకాదు దీంతోపాటు ప్రపంచవ్యాప్తంగా ప్రతి ముగ్గురులోనూ ఒకరు అంటేదాదాపు 231 కోట్లకుపైగా మంది ఆహారభద్రతా సమస్యను ఎదుర్కొంటున్నారు. పౌష్టిక విలువలతో కూడిన ఆరోగ్యకరమైన ఆహారాన్ని సమకూర్చుకునే స్థితిలో లేనివారిసంఖ్య కూడా క్రమేపీ పెరుగుతున్నది. ఐక్యరాజ్యసమితి ఆధ్వర్యంలో ఫుడ్ అండ్ అగ్రికల్చర్ ఆర్గనైజేషన్ (ఎఫ్ఏఓ)తాజాగా ప్రచురించిన ఫుడ్ సెక్యూరిటీ అండ్ న్యూట్రిషన్ 2022 పేరుతో విడుదల చేసిన నివేదిక స్పష్టం చేసింది. ఇదే పరిస్థితి కొనసాగితే 2030నాటికి ప్రపంచ జనాభాలో ఎనిమిది శాతంమంది పౌష్టికాహార లోపానికి గురవుతారని ఆ నివేదిక వెల్లడించింది. ప్రపంచంలోనేకాదు భారత దేశంలోకూడా సమస్య తీవ్రంగా ఉన్నట్లు నివేదిక స్పష్టం చేసింది.మొత్తానికి కరోనా తర్వాత పరిస్థితి మరింత దయనీయంగా మారింది.ఆర్థిక అసమానతలు,సరఫరా వ్యవస్థ దెబ్బతినడం,ఆహారం,ఎరువులు,ఇంధనం ధరలు ఊహించనిరీతిలో పెరగడం ద్రవ్యోల్బణాన్ని మరింతగా పెంచాయి. ఇప్పటికీ దేశంలోదాదాపు పది హేనుశాతం జనాభా ఆకలిబాధలు తప్పడంలేదు. మొత్తం 117 దేశాల నుంచి సేకరించిన సమాచారంతో రూపొందించిన ప్రపంచ ఆకలి సూచీలో భారత్‌ది 102వస్థానం. భారతదేశం వరకే తీసుకుంటే దాదాపు పంతొమ్మిది కోట్లమంది పౌష్టికాహార సమస్యతో బాధపడుతున్నారు. ఇందులో పదిహేనునుంచి నలభై తొమ్మిదేళ్ల లోపు వయసు ఉన్న మహిళల్లో యాభైఒక్క శాతం అత్యంత బలహీనంగా ఉంటున్నారని ఆహార, వ్యవసాయ సంస్థ ఎఫ్ఏఓ నివేదిక పేర్కొంది. అందులో అధికశాతం రక్తహీనత సమస్యలు ఎదుర్కొంటున్నారు. అన్నింటికంటే 2019లో చిన్నారుల ఆరోగ్యపరిస్థితిపై యునిసెఫ్ నివేదిక ప్రకారంచనిపోతున్న ఐదేళ్లపిల్లలో అరవైతొమ్మిదిశాతం సరైన పౌష్టికాహారం లేక ప్రాణాలు వీడిస్తుండడం ఆందోళన కలిగించేఅంశం. నాలుగున్నర కోట్లమందిపిల్లలు వారివయసుకు తగినట్లు పెరగడంలేదు. రెండున్నర కోట్ల మంది పిల్లలు ఎత్తుకు తగిన బరువు ఉండడం లేదు. ఇవన్నీ పరిశీలిస్తే దేశ ప్రజలకు సంపూర్ణ పౌష్టికాహారం లభ్యతసాధ్యమేనా అనే అనుమానాలు కలగక తప్పదు.తక్కువ బరువుతో పుడుతున్నపిల్లలో ఏడున్నరశాతం పుట్టిన ఐదేళ్లలోనే మరణిస్తున్నారని గతంలో ఒక నివేదిక వెల్లడించింది. మరి ఈభూమ్మీద పుట్టినవారి ఎవరికైనా రాజ్యాంగం కల్పించిన హక్కే జీవించే హక్కు. అలాంటిది కన్నులైనాతెరవని పసిగుడ్డులకు సరైనఆహారం అందక చనిపోతేదానికి బాధ్యత వహించాల్సింది పాలకులే.తల్లీబిడ్డకు పోషకాహారం అందివ్వలేకపోతే ఆ పాపం ప్రభుత్వాలదే అవుతుంది.అందుకోసం కొత్తపథకాలగురించి ఆలోచించకపోయినా ఉన్నపథకాలు ఏమేరకు త్రికరణ శుద్ధిగా అమలు చేస్తున్నారో, ఎంతవరకు ఉపయోగపడుతున్నాయనే విషయంపై సమగ్రపరిశీలన చేయాల్సిన అవసరంఉంది.పట్టణాలు, నగరాలు అపరిశుభ్ర వాతావరణంలో నివసించేవారిలో కూడా అనారోగ్యాలు వ్యాప్తి చెందడంవల్లన అక్కడ పెరుగుతున్న పిల్లలు బాధితులవుతున్నారని ప్రపంచ ఆరోగ్యసంస్థ యునిసెఫ్ నిర్వహించిన అనేకసర్వేల్లో బయటపడింది. వాతావరణం, నీరు కలుషితం కావడంతో డయేరియా వంటి రోగాల బారినపడి అసువులు బాసే వారిసంఖ్య కోకొల్లలు. పిల్లలో పౌష్టికాహార లోపం లేకుండా చేయడానికి వారికి బలవర్ధపు ఆహారం అందివ్వాలని ప్రభుత్వాలు ఐసిడిఎస్ వంటి పథకాల కోసం కోట్లాదిరూపాయలు వెచ్చిస్తున్నా వాటి ఫలితాలు అంతంత మాత్రంగానే ఉన్నాయి. ప్రస్తుతం నెలకొన్న పరిస్థితులు అంచనా వేసుకొని లక్ష్య సాధన దిశలో ప్రభుత్వాలు త్రికరణశుద్ధి అడుగులు వేయాలి. కేంద్రప్రభుత్వం ప్రత్యేకించి దీనిపై పటిష్టమైన ప్రణాళికతో కొత్త కార్యాచరణకు నడుంకట్టాలి.

ఈ ప్రపంచంలో సాధ్యం కానిదంటూ ఏదీ ఉండదు. అయితే అందుకు అవలంబించే విధానం లోపభూయిష్టంగా ఉండరాదు.



ఎల్లెన్ గ్లాస్గో

గౌరవం అన్నది పదవులు, హోదాలు పొందడంలో లేదు. పదవులు, గౌరవవాదులకు మనం అర్హులం అనే భావనలోనే గౌరవం ఉంటుంది.అదే అసలైన హోదా.



అరిస్టాటిల్

## ప్రజావాక్కు



### విజృంభిస్తున్న వ్యాధులు

ఇటీవలి వర్షాలకు శ్రీకాకుళం జిల్లాలో పలు సీజనల్ వ్యాధులు విజృంభిస్తున్నాయి. గ్రామాలు, పట్టణాలు అనే తేడా లేకుండా అన్ని చోట్లా రోగపీడితులు కనిపిస్తున్నారు. జలుబు, జ్వరం, ఒళ్లనొప్పులతో బాధపడుతున్న వారు దాదాపుగా ప్రతీ ఇంటిలో కనిపిస్తున్నారు. దీనికితోడు దేశవ్యాప్తంగా కరోనా కేసులు కూడా పెరుగుతుండడంతో రోగులకు కరోనాభయం కూడా తోడయింది. విషజ్వరాలు,మలేరియా, డయేరియా, డెంగ్యూ, ఫైలేరియా వంటి వ్యాధులబారిన వేలాది మంది పడి ఆస్పత్రులకు పరుగులు తీస్తున్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో సిబ్బందితోపాటు మందుల కొరత కూడా వేధిస్తుండడంతో రోగులు ప్రైవేట్ ఆస్పత్రులకు పరుగులు తీస్తున్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో కావాల్సిన రక్తపరీక్షలకు పరికరాలు పనిచేయకపోవడం వలన తప్పనిసరిగా ప్రైవేట్ ల్యాబ్‌లకు వెళ్లాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి. వర్షాకాలంలో ముందస్తు నివారణా చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి ముందుగా ఆదేశించినా తదనుగుణంగా పటిష్టమైన కార్యాచరణ చేపట్టడంలో జిల్లావైద్యఆరోగ్య శాఖవిఫలమైందని ప్రజలు ఆరోపిస్తున్నారు.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

### వారసత్వ కట్టడాలను కాపాడుకోవాలి

తెలంగాణ రాష్ట్రంలోనే హైదరాబాద్ తర్వాత అతిపెద్ద నగరంగా,విద్యాబాండాగారంగా,వైద్యరంగంలో,సాంస్కృతి రంగంలో పురోగమిస్తున్న ఓరుగల్లు నగరానికి యునెస్కో గుర్తించిన అభ్యసన నగరాల ప్రపంచ నెట్‌వర్క్‌లో భాగస్వామి కావడం అభినందనీయం. చారిత్రకంగా సుప్రసిద్ధమైన ఓరుగల్లు నగరానికి గుర్తింపు రావడం పట్ల ఉమ్మడి వరంగల్ జిల్లావాసుల్లో ఆనందం వెల్లివిరుస్తుంది. యునెస్కో సుస్థిర సమగ్ర అభివృద్ధికి కార్యక్రమాలు చేపట్టడానికి వీలుకలిగే ఈ గుర్తింపు వల్ల మరోసారి ఓరుగల్లు నగరం కీర్తిప్రతిష్టలు ప్రపంచవ్యాప్తంగా అయ్యే అవకాశం ఉంది.

-కామిడి సతీష్‌రెడ్డి, గోపాల్‌పూర్, హన్మకొండజిల్లా

### చరవాణిని దూరం చేయాలి

అత్యధిక నేరాలకు చరవాణిలే కారణమని ఓ అధ్యయనంలో తేలింది. నేరాల సంఖ్య గణనీయంగా పెరగడానికి, ప్రపంచం ఇంతదారుణంగా తయారవ్వటానికి చరవాణులే కారణమవుతున్నాయి. చరవాణులను దూరం చేసి, పుస్తకాలకే పిల్లల్ని చేరువ చేయాలి. పుస్తకాలు మాత్రమే మనిషికి జ్ఞానాన్ని ఇస్తాయి అన్నసత్యంఅందరికి తెలుసుకాబట్టి పుస్తకాలకే అందరూ ప్రాముఖ్యం ఇవ్వాలి.

-మా.శ్రీ.రాజు, పాల్వంచ

### విశ్వాస తీర్మానాల సీజన్

దేశంలో ఇప్పుడు విశ్వాస తీర్మానాల సీజన్ నడుస్తున్నట్లుంది. బిజెపియేతర పార్టీ పాలిత రాష్ట్రాల్లో వారం క్రితం ఢిల్లీలో ఆప్ సర్కారు విశ్వాసతీర్మానం పెట్టుకుని నెగ్గింది. నిన్న జార్ఖండ్‌లో యూపిఏ సర్కారు కూడా అదే బాట పట్టింది. రెండు చోట్లా అధికారంలో ఉన్న బిజెపి వ్యతిరేక పక్షాలు తమ తమ పార్టీల్లో కేంద్ర ప్రాయోజిత చీలికల్ని నివారించడానికి ఈ మార్గాన్ని ఎన్నుకున్నాయి. ప్రమాదబీమా, జీవితబీమాల కోసం ఇన్సూరెన్స్ పాలసీలు తీసుకొని అదనపు ప్రీమియం కట్టుకున్నట్టు ప్రజల విశ్వాసం పొంది పూర్తి మెజారిటీతో ఐదేళ్లకోసం వారి నుండి లైఫ్ గ్యారెంటీ పొందిన పార్టీలు, మళ్లీ మధ్య మధ్యలో ఇలా విశ్వాస తీర్మానాలద్వారా గ్యారంటీలు పొందాల్సి రావడం విడ్డూరం.కేంద్రంలో అధికారం ఉన్న పార్టీ తనకు అస్మదీయులు కానీ పార్టీల్నినిరంతరం అభద్రతా భావంలో ఉండేలా చూడడం అంటే అదిఅనైతికం.

-డా.డి.వి.జి.శంకరరావు, పార్వతీపురం

### వ్యాసెక్టమీకి ముందుకు రావాలి

ఒకరిద్దరు పిల్లలు తర్వాత సంతాన నిరోధానికి దంపతులకు శస్త్రచికిత్స శాశ్వత పరిష్కారం. ఇందుకోసం పురుషులకు చేసే వ్యాసెక్టమీ,మహిళలకు చేసే ట్యూబెక్టమీ అందుబాటులో ఉన్నాయి.కుటుంబ నియంత్రణ ఆపరేషన్ మహిళలే చేయించుకోవాలనే పాతతరం సంప్రదాయం నేటికీ కొనసాగుతుంది. మగవారి ఆలోచన తీరు మారాలి. తాము ఆపరేషన్ చేయించుకొనేందుకు ముందుకు రావాలి. వైద్యులు వ్యాసెక్టమీ గురించి అవగాహన కల్పించాలి.దీనిపైఉన్నసందేహాలను నివృత్తిచేయాలి. వ్యాసెక్టమీ శస్త్రచికిత్సలు ఒక చిన్నపాటి గాటుతో చేస్తారు. ఆపరేషన్ అయిన వెంటనే ఇంటికి వెళ్లిపోవచ్చు. మూడు రోజుల తర్వాత పనులను యధావిధిగా చేసుకోవచ్చు. ప్రభుత్వ ఆస్పత్రుల్లో ఈ శస్త్రచికిత్సలు ఉచితంగా చేస్తారు.

-చల్లాచంద్రశేఖర్‌రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

### ఎవరిని మభ్యపెడుతున్నారు?


సిపిఎస్‌పై మూడు సంవత్సరాల తర్వాత పరిష్కారం వెదుకుతున్నానని ముఖ్యమంత్రిగారు చెప్పడం హాస్యాస్పదంగాఉంది.అవగాహనలేక హామీ ఇచ్చామన్నారు. నిజానికి అగ్రిగోల్డ్ బాధితుల నుంచి ఏ ఒక్కరికి ఇచ్చిన హామీని సక్రమంగా, సమగ్రంగా అమలు చేసింది లేదు. పాదయాత్రలో చెప్పిన దానికి పూర్తి విరుద్ధంగా పాలన సాగుతుంది. విభజన హామీలు కేంద్రం మెడలు వంచి మరీ సాధిస్తామని చెప్పి, ఇప్పుడు బాధ్యత అధికారులదే అంటున్నారు.

-కంభంపాటి కోటేశ్వరరావు, విశాఖపట్నం

ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# నిరక్షరాస్యతపై అక్షర సమరభేరి మోగించాలి

**అక్షరాస్యత లేకపోవడమే సమాజానికి శాపం. యునెస్కో వారి గణాంకాల ప్రకారం ఇప్పటికీ అగ్రరాజ్యమైన అమెరికాతో సహాపలుదేశాల్లో చాలా మంది నిరక్షరాస్యులుగా మిగలడం బాధాకరం. సౌత్ సహారన్ ఆఫ్రికా గురించి ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. ప్రపంచమంతా ఈ ఆధునిక యుగంలో ఇంకా నిరక్షరాస్యులుగా మిగలడం శోచనీయం. నిరక్షరాస్యత వలన కలిగే అనర్థాలను తెలియచెప్పి, ప్రజలను చైతన్యపరచడం ద్వారా అక్షరాస్యతా శాతం పెంచాలనేది యునెస్కో తపన.**



సుంకవల్లి సత్తిరాజు

మారుతున్న కాలానికి అనుగుణంగా మన విద్యా విధానం మారాలి.అభివృద్ధి చెందిన దేశాల విద్యావిధానాన్ని పరిశీలించి, మన దేశానికి అనుగుణంగా ఉన్నత ప్రమాణాలతో కూడిన సొంత విద్యా విధానం రూపొందించుకోవాలి. ఒకవైపు విద్యావంతుల శాతం పెరుగుతున్నా,మరొకవైపు కనీసఅక్షరజ్ఞానం లేక, ప్రపంచ స్థితిగతులను తెలుసుకునే మార్గం కానరాక, బతుకు తెరువుకు చోటులేక అలమటిస్తున్నవారెందరో ప్రపంచంలో ఈనాటికీ దిక్కుతోచని సంకట స్థితిలోఉన్నారు. స్త్రీవిద్యకు పలు దేశాల్లో అవాంతరాలు ఏర్పడుతున్నాయి. తాలిబన్ల ఏలుబడిలో అఫ్ఘానిస్థాన్‌లో జరుగుతున్న అరాచకం స్త్రీ విద్యను సమాధి చేసింది. ఇకనైనా ప్రపంచం మారాలి. మూఢత్వ భావాలు అక్షరాస్యతకు అడ్డంకి కారాదు. అక్షరాస్యత విలువను గుర్తించి ప్రపంచంలోని పలు దేశాలు అందరికీ విద్యావకాశాలు కల్పించడానికి కృషి చేస్తున్నాయి. అనంతమైన విజ్ఞానం అక్షరంతోనే ప్రారంభం. అక్షరం చైతన్యానికి ఆలంబన. అక్షరం ప్రగతికిమూలం.అజ్ఞాన హరణానికి, విజ్ఞాన సముపార్జనకు అక్షరం అత్యంత శక్తివంతమైన ఆయుధం. అక్షరజ్ఞానం లేకపోవడం ఆధునిక సమాజానికి గొడ్డలిపెట్టు. 'చదువు' అనంతమైన సాగరం. అలాంటి చదువుల సాగరాన్ని, లవలేశమైనా మధించి, తద్వారా కొంతైనా జ్ఞానాన్ని మస్తిష్కంలోకి ప్రవేశపెట్టి,మేధస్సును వికసింపచేసుకోవడానికి ఒక భాష కావాలి. ఆ భాషకు లిపి కావాలి. లిపికి అక్షరం మూలం. కొన్ని అక్షరాల సముదాయాలే మన భావ వ్యక్తీకరణకు మూలాధారాలు. కాబట్టి ప్రతీ ఒక్కరూ నడుస్తున్న చరిత్రను గమనించి, తద్వారా సామాజిక, ఆర్థిక,రాజకీయ, విద్య,శాస్త్ర, సాంకేతిక, సమాచార రంగాల్లో అవగాహన పెంపొందించుకోవాలి.అందుకు విద్యఅవసరం. అలాంటి విద్యకు అక్షరజ్ఞానం అవసరం.ప్రపంచం పలురంగాల్లో ముందుకు దూసుకుపోతున్నది.అయితే కొన్ని దేశాల్లో, కొన్ని ప్రాంతాల్లో ఇంకా కొంతమంది ప్రజలు కనీస అక్షరజ్ఞానానికి నోచుకోకపోవడం అత్యంత దురదృష్టకరం.ఒకప్పుడు చదవడం, రాయడం మాత్రమే అక్షరాస్యతగా నిర్వచించడం జరిగింది.అయితే నేటిఆధునిక ప్రపంచంలో అక్షరాస్యత అంటే నాలుగు అక్షరాలు దిద్దుకుని, సంతకం నేర్చుకుని, అదే చదువనుకోవడం కేవలం అపోహ మాత్రమే. గతానికి, వర్తమానానికి ప్రపంచ పోకడలో హస్తిమశకాంతమంత వ్యత్యాసముంది. మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా అక్షరాస్యత నిర్వచనం కూడా మారాలి. సమాజాన్ని అవగాహన చేసుకుని, మోసాలకు దోపిడీకి గురి కాకుండా అందివచ్చిన అవకాశాలు చేజారిపోకుండా వినియోగించుకోవడం, రాజకీయంగా, ఆర్థికంగా ఎదగడం కోసం కుటుంబాలను సమర్థవంతంగా పోషించుకోవడం కోసం, ఉపాధి అవకాశాలను పెంపొందించుకోవాలి. తమ పిల్లలకు సరైన విద్య అందించడం వంటి విషయాల్లో తగిన పరిజ్ఞానం, అవగాహన అవసరం. అందుకోసం ప్రతీ ఒక్కరూ తమ శక్తి సామర్థ్యాలను పెంపొందించుకోవడానికి అనువైన తెలివితేటలు అవసరం. అక్షరాస్యత అందుకు ప్రోద్భలమిస్తుంది. గతంలో జనాభా తక్కువ.ప్రతీ ఒక్కరు తమవృత్తుల్లో స్థిరపడి జీవనోపాధి పొందేవారు.ఉద్యోగావకాశాలు ఏ కొద్ది మందికో పరిమితమయ్యేవి. ఇప్పుడు ఆ పరిస్థితులు మారిపోయాయి.అనేక వృత్తులు అదృశ్యమైపోయాయి. ఇలాంటి పరిణామాల నేపథ్యంలో ప్రతీ ఒక్కరూ చదువుకుని, ఉపాధి పొందవలసి ఉంది. ప్రతీ చిరు ఉద్యోగానికి సైతం విద్య కొలబద్ధగా మారింది. కాబట్టి అక్షరాస్యతకు విశేష ప్రాధాన్యత పెరిగింది. ప్రపంచ అక్షరాస్యతాశాతం 86.3 శాతంగా నమోదు కాబడింది. 15సంవత్సరాల కనీస వయసు గల బాలబాలికలు ఈ అక్షరాస్యతా శాతంలో ఉన్నారు. 15 సంవత్సరాలు దాటిన పురుషుల అక్షరాస్యతా శాతం 90శాతం, స్త్రీ అక్షరాస్యత 82శాతంగా ఉంది. ప్రపంచవ్యాప్తంగా ఇంకా 781 మిలియన్ల మంది ప్రజలకు కనీసం చదవడం,రాయడం రాదు. అభివృద్ధి చెందిన దేశాల్లో అక్షరాస్యతా శాతం 99.2శాతంగా ఉంది. అమె



రికాలో 88శాతం, చైనాలో సుమారు 97 శాతం అక్షరాస్యత నమోదు కాబడింది. ఆఫ్రికా దేశాల అక్షరాస్యత సుమారు 70 శాతం. ప్రపంచంలో అత్యధిక అక్షరాస్యత గల దేశంగా ఫిన్లాండ్‌ను పేర్కొంటున్నారు. ఉజ్బెకిస్థాన్, ఉక్రెయిన్, లాత్వియా, చెక్ రిపబ్లిక్ వంటిదేశాలు అధిక అక్షరాస్యత గల దేశాలుగా పరిగణింపబడుతున్నాయి. ఈ దేశాలు దాదాపుగా నూటికి నూరుశాతం అక్షరాస్యత సాధించాయి. శాన్ మారినో, ఎస్టోనియా, లిథువేనియా, బెలారస్, తజికిస్థాన్, అజర్బైజాన్,క్యూబా లాంటి దేశాలు 99 శాతానికిపైగా అక్షరాస్యత సాధించాయి. ఛాడ్, గునియా, దక్షిణ సుడాన్, నైగర్ దేశాలు ప్రపంచంలో అతి తక్కువ అక్షరాస్యతగల దేశాలుగా పరిగణించబడుతున్నాయి. 19 శాతం అక్షరాస్యతతో అట్టడుగు స్థానంలో ఉండే నైగర్‌లో ప్రస్తుతం 35శాతం అక్షరాస్యత నమోదైంది. ప్రపంచంలో అత్యల్ప అక్షరాస్యత గల దేశాలుగా దక్షిణ సుడాన్, నైగర్‌లుపిలవబడుతున్నాయి. పశ్చిమ దక్షిణ ఆసియాలోను సబ్ సహారన్ ఆఫ్రికాలోను అక్షరాస్యులు అధికంగా ఉన్నారు. భారతదేశానికి పొరుగున ఉన్న బంగ్లాదేశ్ 78 శాతం, పాకిస్థాన్ 58 శాతం, అక్షరాస్యత కలిగి ఉన్నాయి. ఇక ఇతర దేశాల విషయానికి వస్తే యు.ఎ.ఇ 95 శాతం అక్షరాస్యత కలిగి ఉంది. భారతదేశంలో అక్షరాస్యతా శాతం 77.7గానమోదు కాబడింది. కేరళ 96.2 శాతంతో భారత్‌లో అత్యధిక అక్షరాస్యత గల రాష్ట్రంగా అవతరించబడింది. ఢిల్లీ 88.7శాతం, ఉత్తరాఖండ్ 84.4 శాతం, హిమాచల్‌ప్రదేశ్ 92.2 శాతంతో అక్షరాస్యతతో దేశంలో అగ్రగామి అక్షరాస్యతగల ప్రాంతాలుగా కొన్నిసర్వే ఫలితాలు సూచిస్తున్నాయి. బీహార్, అరుణాచల్‌ప్రదేశ్, జార్ఖండ్ రాష్ట్రాలు 60-66 శాతం మధ్య తక్కువ అక్షరాస్యత 73.4 శాతంగా మహిళలఅక్షరాస్యత 59.5శాతంగా, తెలంగాణలో పురుషుల అక్షరాస్యత 80శాతంగా, మహిళల అక్షరాస్యత 65శాతంగా ఉన్నట్లు కొన్నినివేదికలు సూచిస్తున్నాయి. భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చేటప్పటికి దేశ అక్షరాస్యతా శాతం కేవలం 12 శాతం మాత్రమే. అయితే ఇంకా దేశం అక్షరాస్యతలో పరిపూర్ణత సాధించలేదు. భారతీయసగటు అక్షరాస్యత 77.7శాతం.రాబోవు సంవత్సరాల్లో సగటు అక్షరాస్యతా శాతం గణనీయంగా పెరగడానికి ఇంకా విశేషమైన కృషిజరగాలి. నవీన కాలంలో ప్రపంచం ఇంకా అక్షరాస్యతకు దూరంగాఉండడం క్షంతవ్యంకాదు. ప్రపంచంవేగంగా పరుగెడుతున్నా ఇంకా కొంతమంది మూర్ఖభావజాలంతో చదువు పట్ల వెనుకంజ వేయడం అవమానకరం.ఇకనైనా ప్రజల్లో చాందసవాద భావాలు మారాలి. తాలిబన్ల తరహా భావాలు అభివృద్ధికి ఆటంకం. లింగ వివక్షత లేని విద్యకు శ్రీకారం చుట్టాలి. అందరికీ విద్యఅందాలి. ప్రపంచం పరిపూర్ణమైన అక్షరాస్యత దిశగా సాగాలి. అక్షరాస్యత ప్రాధాన్యతను గుర్తించి, ప్రతీ సంవత్సరం సెప్టెంబరు 8వతేదీన యునెస్కో చొరవతో 1966వ సంవత్సరం నుండి జరుగుతున్న అంతర్జాతీయ అక్షరాస్యతా దినోత్సవం 2022వ సంవత్సరంలో అధిక ప్రాధాన్యత సంతరించుకుంది. కొవిడ్ నేపథ్యంలో విద్యారంగం అత్యధికంగా నష్టపోయింది.ఈ దృష్ట్యా రాబోవు కాలంలో విద్యారంగాన్ని డిజిటలైజ్ చేయకతప్పదు. ఈ దిశగా సాగే ప్రయత్నాలు ముమ్మరం చేయాలి. మారుతున్న పరిస్థితుల నేపథ్యంలో అక్షరాస్యతకు సరైన నిర్వచనం ఇవ్వాలి. వేలాది వ్యర్థమైన మాయమాటలకంటే విలువైన ఒక్కమాటే విశ్వాన్ని చైతన్యపరుస్తుంది. అలాంటి మాటల తూటాలే ధరిత్రినేలి చరిత్ర సృష్టించిన సంఘటనలు కోకొల్లలు. రవిగాంచని చోటు కవి గాంచునన్న భావం అక్షరసత్యం. కవుల కావ్యాక్షరాలే సంఘ సంస్కరణలకు, స్వాతంత్ర్య కాంక్షకు ఆజ్యంపోసిన బీజాక్షరాలైన సందర్భాలెన్నో. అక్షరానికున్న శక్తిఅలాంటిది.అక్షరమంటే నాశనం కానిది. అలాంటి అక్షరసమూహాలే పదాల పొందికగా మారి చిందరవందరగా పడి ఉన్న పూలన్నింటినీ ఒకే దారంతో పూలమాలగా మార్చేందుకు ఆధారం.అలాగే అక్షరసమూహం అనంతమైన విజ్ఞానంగా మారేందుకు సోపానం.అక్షరాల మహిమ అనన్య సామాన్యం. అక్షరం ఒక ఆయుధం, అక్షరమే అనంతకోటిని నడిపేఆధారం.అక్షరాలను నేర్చుకుని ప్రపంచగతినే మార్చే మేథస్సు మానవుల సొంతం.అక్షరంలోనే అనంతవిశ్వం ఇమిడి ఉంది. అక్షర సమూహాలే పదాలు, పదాల కలయికలే వాక్యాలై, వాక్య సమూహాలే పాఠాలై, అధ్యాయాలై, పుస్తకాలై, మహాగ్రంథాలై మానవాళిని నడిపించగలవు. అక్షర జ్ఞానం లేకపోతే సమాజంలో ఛీత్కారాలే తప్ప సత్కారాలు మిగలవు. అంతటి విలువైన అక్షరసంపదను తృణీకరించవద్దు. అక్షరాస్యత లేకపోవడమే సమాజానికి శాపం. యునెస్కో వారి గణాంకాల ప్రకారం ఇప్పటికీ అగ్రరాజ్యమైన అమెరికాతో సహాపలుదేశాల్లో చాలా మంది నిరక్షరాస్యులుగా మిగలడం బాధాకరం. సౌత్ సహారన్ ఆఫ్రికా గురించి ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. ప్రపంచమంతా ఈ ఆధునిక యుగంలో ఇంకా నిరక్షరాస్యులుగా మిగలడం శోచనీయం. నిరక్షరాస్యత వలన కలిగే అనర్థాలను తెలియచెప్పి, ప్రజలను చైతన్యపరచడం ద్వారా అక్షరాస్యతా శాతం పెంచాలనేది యునెస్కో తపన. ●

# వర్సిటీల్లో ప్రమాణాలు దిగజారుతున్నాయా?


కె.రమేశ్ యాదవ్

విద్యావ్యవస్థలో నిధుల కేటాయింపులు, విశ్వవిద్యాలయాల్లో నియామకాల ప్రస్తుత పరిస్థితులను చర్చించినట్లయితే తెలంగాణ ఒక ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడితే కామన్ విద్యావిధానం ద్వారా ముఖ్యమంత్రి కొడుకైనా, అటెండర్ కొడుకైనా ఒకే బడిలో పక్కన పక్కన కూర్చొని చదువుకునే సౌకర్యాలుంటాయని, యూనివర్సిటీలను ప్రపంచ ప్రఖ్యాత ఆక్స్‌ఫర్డ్, స్టాన్‌ఫర్డ్, కేంబ్రిడ్జ్ హార్వర్డ్ యూనివర్సిటీల సరసన నిలిపే విధంగా వర్సిటీలను తయారు చేద్దామని విద్యార్థులను, విద్యార్థి నాయకులను ఆనాడు ఊహల్లో ముంచిన నేటి పాలకులకు వర్సిటీల పట్ల పట్టింపు ఎందుకులేకపోయిందో అర్థంకాని అవమానకర పరిస్థితి నేడు దాపురించింది. ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలోని యూనివర్సిటీల్లో దాదాపుగా మొత్తం 2979 ప్రొఫెసర్ పోస్టులు ఉండగా అందులో ప్రస్తుతం 2152 ప్రొఫెసర్, అసిస్టెంట్ ప్రొఫెసర్, అసోసియేట్ ప్రొఫెసర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. అంటే దాదాపు మూడువంతుల పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఈ 75 శాతం ఖాళీలలో కొన్ని శాఖల్లో ఒకే ఒక ఆచార్యుడితో నెట్టుకొస్తున్న శాఖలు కొన్ని ఉన్నాయి. 60ఏళ్ల తెలంగాణ రాష్ట్ర ప్రత్యేక ఉద్యమానికి ఊపిరిలూదిన, ఉస్మానియా విశ్వవిద్యాలయం వంటి 100 ఏళ్ల నిండిన యూనివర్సిటీలో ఉండాల్సిన ప్రొఫెసర్లు 1280మంది. ఇందులో ప్రస్తుతం ఉన్నది కేవలం 325 మంది ప్రొఫెసర్‌లు మాత్రమే. అంటే 955 ప్రొఫెసర్ పోస్టులు ఖాళీగా ఒక్క ఉస్మానియా విశ్వవిద్యాలయంలోనే దర్శనమిస్తున్నాయి. అంటే మిగతా వర్సిటీల పరిస్థితి, డిగ్రీ కళాశాల, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో, పాఠశాల విద్యావ్యవస్థ రాష్ట్రంలో ఎంతగా కుంటుపడిందో, పడుతుందో, పట్టిస్తున్నారో అర్థం చేసుకోవచ్చు.రాష్ట్ర వర్సిటీలపై నిర్లక్ష్యానికి ప్రధాన కారణం లేకపోలేదు. నాడు కే.జి నుంచి పీ.జి వరకు ఉచిత విద్య అని నినాదించిన వారే. నేడు గ్రామీణ ప్రాంత ప్రాథమిక విద్య నుండి యూనివర్సిటీ విద్య వరకు అన్నింటిని ఎత్తేస్తు కొన్నింటిని నిర్లక్ష్యం చేస్తూ, కొన్నింటిని ప్రభుత్వ విద్యను నిండాముంచి ప్రైవేట్ విద్యాసంస్థలకు దోచిపెట్టే ప్రణాళికలే అమలవుతుందనడంలో ఎటువంటి సందేహం లేదు. ప్రభుత్వ వర్సిటీలను పట్టించుకోకపోవడం, నిధుల కేటాయింపులు చేయకుండా,బోధన బోధనేతర సిబ్బంది పోస్టుల భర్తీ చేయకుండా వర్సిటీల భూములను కబ్జాలకు కేంద్రంగా చేస్తూ నిర్లక్ష్యం చేయడం మూలంగా తప్పనిసరి పరిస్థితుల్లో ప్రైవేట్ విద్యాసంస్థలే దిక్కుఅనే ఆలోచన కల్పించడం జరుగుతుంది. ప్రభుత్వ వర్సిటీలను పట్టించుకోకపోవడానికి నిధుల కొరత సృష్టించడానికి గలకారణాల్లో ప్రధానమైంది నేడు యూనివర్సిటీల్లో పల్లెటూర్లకు చెందిన పేద, బడుగు, బలహీన వర్గాల నుండి వచ్చేవారే నూటికి 95 శాతం వరకు ఉంటున్నారు. అంటే పాలకుల వర్గాలు ఎవరు కూడా ప్రభుత్వ వర్సిటీల్లోకి రావడం లేదు. ఇదే సమయంలో వారు ప్రైవేట్ ప్రముఖ విద్యాసంస్థలు లేదావిదేశాల్లో ఉన్నత చదువులకు వెళ్తున్నారు. కాబట్టి పాలకుల నిర్లక్ష్యానికి ఇది ప్రధాన కారణంగానూ గ్రహించవచ్చు. ఇప్పటికేరాష్ట్ర వర్సిటీలు కేవలం ప్రభుత్వ కొలువుల ప్రిపరేషన్‌కు ఆవాస కేంద్రంగా నిలుస్తున్నాయితప్ప ఎటువంటి తరగతుల నిర్వహణ గాని, పరిశోధనలుగాని, చర్చలు గాని, సదస్సుగాని, సమావేశాలు గాని నిర్వహించబడడం లేదు.కొన్ని శాఖల్లో కొంత మంది ప్రొఫెసర్లకు ఆసక్తి ఉన్నా నిర్వహణ సౌకర్యాలు లేవు.●

# యుద్ధం తీవ్రతలో చైనా హస్తం!

కనుమ ఎల్లారెడ్డి

తూర్పు ఆసియాలో ఉత్తర కొరియా ఒకటి. చైనాకు మిత్రదేశం. రెండు దేశాల రక్షణ వ్యవస్థ అత్యంత బలోపేతం.ఉక్రెయిన్ యుద్ధంవల్ల రష్యాకు చైనా దగ్గర అయింది. వాస్తవంగా రష్యాకు అమెరికాకు పోసాగదు.ఈ నేపథ్యంలో అగ్రదేశం అటు తైవాన్‌కు, ఇటు ఉక్రెయిన్‌కు ఆయుధ సరఫరా చేస్తుండటంతో చైనా కలవరపాటుకు గురైంది.ముఖ్యంగా తైవాన్‌కు ఆయుధ సరఫరా చేయడం చైనాకు ఆగ్రహం తెప్పించింది. ఇవన్ని అగ్రదేశం ఏమాత్రం పట్టించుకోలేదు.అయితే ఉక్రెయిన్ యుద్ధంలో రష్యాకు ఆయుధాలు సరఫరా చేయాలని తద్వారా అమెరికాకు చెక్‌పట్టాలని ఉత్తర కొరియా కూడా తలుస్తోంది. అందుకే ఉత్తర కొరియా రష్యాకు ఆయుధాలు ఇవ్వాలని నిర్ణయించుకుంది. ఒక అగ్ర దేశానికి (రష్యా) మరో దేశం ఆయుధాలు సరఫరా చేయడం ఇదే ప్రథమం. ఉత్తర కొరియా ఒకప్పుడు రష్యా ప్రాపకంలోనే ఉండేది. 1948 సెప్టెంబర్ 9న కమ్యూనిస్టు దేశంగా మారింది. ఈ దేశం ఎక్కువగా ఖనిజాలు, లోహ ఉత్పత్తులు ప్రధానంగా ఎగుమతులు చేస్తున్నది. ఉక్రెయిన్‌తో రష్యానెలల తరబడి యుద్ధం చేస్తున్నా ఉక్రెయిన్ పూర్తిగా రష్యా హస్తగతం చేసుకోలేకపోతోంది. అందుకు కారణం ఉక్రెయిన్‌కు అమెరికా అణు సహాయం చేస్తోంది. అందుకే ఉక్రెయిన్ రష్యాకు ఏమాత్రం లొంగకుండా యుద్ధం చేస్తోంది.అది తెలిసే చైనా ప్రోద్బలంతో రష్యాముందడుగువేసింది. ఉత్తర కొరియాను అణుసహాయం కోరమని రష్యాను అభ్యర్థించినట్లు తెలుస్తోంది. రష్యా కూడా చైనా మాటలలోని అంతర్యాన్ని గ్రహించి ఉక్రెయిన్‌కు అమెరికా ఎలాఆయుధాలు సరఫరాచేస్తుందో తెలుసుకొని, ఇప్పుడు రష్యాకు ఉత్తరకొరియా దేశం నుంచి ఆయుధాలు సరఫరా చేసుకోవాలని తలంచింది.అందుకు తడవుగా రష్యా ఉత్తర కొరియా నుంచి ఆయుధాలు దిగుమతి చేసుకుంటున్నదని అమెరికాలోని వార్తసంస్థ న్యూయార్క్ టైమ్స్ ఓ నివేదిక వెల్లడించింది. చాలా శక్తి పాటవం గల ఆయుధాలు ఉత్తరకొరియా నుంచి రష్యా దిగుమతి చేసుకుంటున్నది. అయిన ఉక్రెయిన్ బెదరలేదు. ఉత్తరకొరియా నుంచి రష్యా ఎన్నిఆయుధాలు దిగుమతి చేసుకున్నదనేది స్పష్టంగా తెలియడం లేదు.మొత్తానికి రష్యా ఉత్తరకొరియా నుంచి ఆయుధాలు దిగుమతి చేసుకుంటున్నట్లు భోగట్టా. రష్యా, ఉత్తరకొరియా నుండి రాకెట్లు, ఫిరంగులు కొనుగోలు చేస్తోంది. దీన్నిబట్టి చూస్తే రష్యాదగ్గర ఉన్న ఆయుధాలు ఏవి కూడా ఉక్రెయిన్‌పై ప్రభావం చూపడం లేదనేది సుస్పష్టం. అయితే రష్యా దగ్గర ఉన్న ఆయుధాలు నిస్సారమైనవా! అనే అనుమానం కలుగుతోంది. అందుకు నిదర్శనంగారష్యా, ఇరాన్ నుండి డ్రోన్లను తెప్పించుకుంది. అవి సమర్థవంతంగా పనిచేయకపోవడంతో రష్యా కలవరం చెంది ఉత్తర కొరియా నుంచి ఆయుధాలు దిగుమతి చేసుకోవాలని నిర్ణయించుకుంది. ఉక్రెయిన్‌ను నిలువరించాలంటే రష్యాఆయుధాలు సరైన ఫలితాలు ఇవ్వడం లేదని ఒసమాచారం. ఉక్రెయిన్ ఇంతకాలం లొంగకపోవడానికి బలమైన కారణం



అమెరికా నుంచి ఉక్రెయిన్‌కు ఆయుధాలు సరఫరా కావడమే. అది రష్యాకు ఆగ్రహం తెప్పించినట్లు అయింది. అది చైనా పసిగట్టి కమ్యూనిస్ట్ దేశమైన ఉత్తరకొరియాను రష్యా దగ్గరకు చేర్చింది. ఎందుకంటే రష్యాలో ఉన్నది కమ్యూనిస్ట్ పార్టీనే. రష్యాకు, ఉత్తర కొరియా చెలిమికి చైనా మధ్యవర్తిత్వం వహించి రెండు దేశాలను దగ్గరకు చేర్చింది. నిజానికి ఉత్తరకొరియాకు, దక్షిణ కొరియాకు ఏ మాత్రం సరిపోదు.అయితే ఉత్తర కొరియా చాలా బలమైన దేశం. దక్షిణ కొరియా ఆ స్థాయిలో లేదు. అందుకే చైనా ప్రోద్బలంతో రష్యా ఉత్తర కొరియా నుంచి ఆయుధాలు సరఫరా చేసుకోమని సూచించినట్లు తెలుస్తోంది.ఇవన్ని అగ్రదేశమైన అమెరికాకుతెలుసు. అందుకే ఉక్రెయిన్‌కు సహాయం అందిస్తోంది. యుద్ధం ఇంతవరకు కొనసాగడమంటే అమెరికా సమకూర్చిన ఆయుధాలే. ఇదే రష్యాకు కంటగింపుగా ఉంది.అందుకే అమెరికాకు శత్రుదేశాలైన అటుచైనా, ఇటు ఉత్తర కొరియాతో సన్నిహితంగా రష్యా మెలగుతోంది. దీని వెనుక అంతా చైనాహస్తం ఉందని తెలుస్తోంది. మామూలుగా రష్యాకు,ఉత్తర కొరియాకు స్నేహ సంబంధాలు అంతంతమాత్రమే. రష్యాను ఉత్తర కొరియాను బలోపేతం చేస్తే అమెరికాను నిలువరించవచ్చని చైనా తలుస్తోంది. అందుకే విశ్వంలోని కమ్యూనిస్ట్ ప్రభుత్వాలను ఏకం చేయాలనే ధోరణి కానవస్తోంది. రష్యా యూరోప్, ఆసియా ఖండాలలో వ్యాపించి ఉంది. యూరోప్‌లో రష్యాబలమైన దేశాలలో ఒకటి. అందుకే చైనా ఆసియా ఖండంలోని ఉత్తరకొరియాకు,రష్యాకు స్నేహహస్తం అందించడానికిపూనుకుంది. దాని ఫలితమే రష్యా, ఉత్తర కొరియా నుంచి ఆయుధాలు కొనుగోలుకు ముందుకు వచ్చింది. ఇదంతా గమనిస్తే రష్యాఅణు పాటవంపై అనుమానాలు కలుగుతున్నాయి. రష్యాలోని ఆయుధ సామాగ్రి, క్షిపణులు నిస్సారమా! అనే సందేహం కలుగుతోంది. కేవలం సైనికులు మాత్రమే ఎదురొడ్డి పోరాడుతున్నారు. వారి చేతిలో బలమైన ఆయుధాలు లేవని స్పష్టమవుతోంది. రష్యా, ఉక్రెయిన్ దేశంలోని కీలకమైన నగరాలను ధ్వంసం చేసినా అది ఇంకా అత్యంత కీలకం. దుర్భేద్యమైన కీవ్ నగరాన్ని స్వాధీనం చేసుకోలేకపోతున్నది.దీనికి బలమైన కారణం అమెరికా అందిస్తున్న ఆయుధాలే ఇందులో సందేహంలేదు. దీన్ని బట్టి చూస్తే అమెరికా, తైవాన్‌కు ఉక్రెయిన్‌కు కేవలం సరఫరా చేసిన ఆయుధాలే ఇంత బలోపేతమైతే, ఇంకా అమెరికా ఎంత బలమైన అణు పాటవం కలదో అర్థమవుతోంది. ఒకవేళ రష్యా ఆగ్రహించి అమెరికాపై కాలుదువ్వితే మాత్రం పరిణామాలు తీవ్రంగా ఉంటాయి. అందుకే రష్యా వెనకడుగు వేస్తోంది. అమెరికా, రష్యా యుద్ధం వస్తే చైనా, ఉత్తర కొరియా రష్యాకు మద్దతు పలకవచ్చని వాటి ఉద్దేశంగా ఉంది. ఇది ఏమాత్రం అమెరికా పరిగణనలోకి కూడా తీసుకోదు. అమెరికాపై కాలు దువ్వడానికి ఉత్తర కొరియా సాహసించదు. చైనా,రష్యా మద్దతు ఇస్తున్న అంత తెలివి తక్కువ పని చేయదు. చైనా మాత్రం అమెరికాతో యుద్ధం చేయాలనే ధోరణిలో ఉంది. అందుకు అమెరికా ఏమాత్రం బెదరకుండా తైవాన్‌కుభారీ ఆయుధ సరఫరా చేసింది.ఇది చైనాకు సహించడం లేదు. అందుకే రష్యాకు ఉత్తరకొరియా ఆయుధాలు సరఫరా చేయండని,వాటిని కొనుగోలు చేయమని రష్యాకు తెలియపరచి తద్వారా రెండు దేశాలు పరస్పరం దగ్గరవుతాయని చైనా ఎత్తుగడగా ఉంది. ఇప్పుడు ఉత్తర కొరియా అందించిన ఆయుధాలతో రష్యా ఏమాత్రం ఉక్రెయిన్‌ను నిలువరిస్తుందో తెలుస్తుంది. యుద్ధం ఆగిపోయి ప్రపంచ శాంతి నెలకొనాలని అన్ని ఖండాలలోని దేశాలు కోరుకుంటున్నాయి. ●

# ఆధునీకరించిన కర్తవ్యపథ్ రెడీ

## నేడు ప్రారంభించనున్న ప్రధాని మోడీ



**న్యూఢిల్లీ, సెప్టెంబరు 7:** దేశరాజధానిలో రాష్ట్రపతి భవన్‌నుంచి ఇండియా గేట్‌వరకూ ఉన్న మార్గాన్ని ఆధునీకరించిన తర్వాత కర్తవ్యపథ్‌గా నామకరణం చేసారు. ఈ మార్గాన్ని గురువారం ప్రధాని నరేంద్రమోడీ ప్రారంభించనున్నారు. కొత్తగా ఆధునీకరించిన ఈ మార్గంలో రాజ్‌పథ్ మార్గాన్నే ఇపుడు కర్తవ్యపథ్‌గా నామకరణంచేసినట్లు తెలుస్తోంది. ప్రజల సాధికారత, యాజమాన్యానికి గుర్తుగా ఈపేరు పెట్టారని కేంద్ర ప్రభుత్వ అధికార వర్గాలు వెల్లడించాయి. అంతేకాకుండా ఇండియాగేట్ వద్ద నేతాజీ సుభాష్‌చంద్రబోస్ విగ్రహాన్ని కూడా ప్రధాని ఆవిష్కరిస్తారు. నవీనభారతావని అమృత్‌కాల్ సందర్భంగా ప్రధానమంత్రి రెండో పంచ్‌ప్రాణ్‌ప్రణాళిక అమలు సందర్భంగా వీటిని ఏర్పాటుచేస్తున్నట్లు తెలుస్తోంది. వీటి ఏర్పాటుద్వారా వలసవాద ఆలోచనలనుంచి మొత్తం భారతావనిని తప్పించేందుకు వీలవుతుందని అంచనా. కేంద్ర ప్రజా పనులశాఖ ఇందుకు సంబంధించి ఐదు విక్రయజోన్లు ఏర్పాటుచేసింది. ఒక్కొక్కజోన్‌లోను 40 మంది విక్రేతలను అనుమతిస్తారు. ఇండియా గేట్‌వద్ద రెండు బ్లాక్‌లు ఏర్పాటుచేసారు. ఒక్కొక్క బ్లాక్‌లోను ఎనిమిది షాపులుంటాయి. కొన్ని రాష్ట్రాలు ఈ షాపుల్లో ఫుడ్‌స్టాల్స్‌ల ఏర్పాటుకు ముందుకువచ్చాయి. మోడీ ప్రభుత్వ సెంట్రల్ విస్టా పునరుద్ధరణ ప్రాజెక్టుకింద ఈ ప్రాంతం ఆధునీకరించింది. పిఎంఒ ఆఫీసుకు వచ్చే రాజ్‌పథ్, సరిపరాల ప్రాంతాల్లో సందర్శకుల తాకిడి ఎక్కువయిందని అందువల్లనే మౌలికవనరులు పెంచాల్సిన అవసరం ఏర్పడిందన్నారు. మరుగుదొడ్లు, తాగునీటి వసతి, వీధుల్లో ఫర్నిచర్, పార్కింగ్‌వసతిని కూడా ఏర్పాటు చేయాల్సిన అవసరం ఏర్పడింది. ఇపుడు కొత్తగా ఆధునీకరించిన కర్తవ్యపథ్ సుందరీకరించిన పరిసరాలు, లాన్లు, పాదచారుల మార్గాలు హరిత వనాలు, పిల్లకాలువలు, విక్రేతలకోసం ఏర్పాటు చేసిన కియోస్క్‌లను ఏర్పాటుచేసారు. మొత్తం 19 ఎకరాల్లో కాలువల వ్యవస్థను పునరుద్ధరించారు. ఏరియేటర్ల వంటి వాటితో వాటికి మౌలికవనరులు సమకూర్చారు. మొత్తం 16 వంతెనలు కూడా ఉన్నాయి. రెండు కాలువల్లోను పడవల్లో వెళ్లేందుకు కూడా అనుమతించారు. ఒకటి కృషిభవన్‌వద్ద మరొటి వాణిజ్యభవన్‌వద్ద ఉంటాయి. రాజ్‌పథ్ వెంబడి మొత్తం 3.90 లక్షల చదరపు మీటర్ల అభివృద్ధిచేసారు. కొత్తగా ఎర్రటి గ్రానైట్ నడక మార్గాలు 15.5 కిలోమీటర్లమేర ఏర్పాటుచేసారు. పార్కింగ్ వాహనాలు 1125 వరకూ ఏర్పాటు చేసుకునే వీలుంటుంది. మొత్తం 35 బస్సులు కూడా పార్కింగ్‌చేసుకునే వసతిని ఇండియా గేట్‌వద్ద ఏర్పాటుచేసారు. 74కిపైగా విద్యుత్ స్తంభాలు పునరుద్ధరించారు. మరో 900కిపైగా కొత్త విద్యుత్‌దీపస్తంభాలు ఏర్పాటు అయ్యాయి. సుమారు 400కుపైగా బెంచ్‌లు, 150కిపైగా డస్ట్ బిన్‌లు, 650కిపైగా కొత్త సూచికల పలకాలు ఏర్పాటుచేసారు. పార్లమెంటు సెంట్రల్‌విస్టాలో భాగంగానే ఈకర్తవ్యపాత్‌ను అధునీకరించినట్లు ప్రజాపనులవిభాగం అధికారులు తెలిపారు.



## మేధోమథన సంస్థ

# సిపిఆర్‌పై ఐటి దాడులు

### ఢిల్లీ, హర్యానా, మహారాష్ట్ర, గుజరాత్‌లలో ఒకేసారి సోదాలు

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 7:** దేశరాజధాని కేంద్రంగా నడుస్తున్న వ్యతంత్ర మేధోమథన సంస్థ సెంటర్‌ఫర్ పాలసీ రీసెర్చిపై ఆదాయపు పన్ను శాఖ అధికారులు దాడులు జరిపారు. హర్యానా, మహారాష్ట్ర, గుజరాత్ రాష్ట్రాల్లోని 20 ప్రాంతాల్లో ఐటి అధికారులు ఏకకాలంలో దాడులు జరిపారు. 20కిపైగా రిజిస్టరు అయిన ఎన్నికల సంఘం గుర్తింపులేని రాజకీయ పార్టీలకు లెక్కకుమించి నిధులు వచ్చినట్లు ఐటిశాఖ గుర్తించింది. సుమారు పదిమంది అధికారులు సిపిఆర్ కార్యాలయంలో మొత్తం ఖాతాల రికార్డులనుపరిశీలిస్తున్నారు. మధ్యాహ్నం నుంచి అధికారులు ఇక్కడేమకాం వేసి మొత్తం సమగ్ర పరిశీలనచేస్తున్నారు. ఈసంస్థను ఒకప్పుడు విద్యావేత్త ప్రతాప్‌భానుమెహతా నడిపించారు. బిజెపిపై తరచూ విమర్శలుచేసే ఆయన తర్వాత ఇపుడు మీనాక్షి గోపీనాథ్ నిర్వహిస్తున్నారు. జెఎన్‌యులో ఆమె పొలిటకల్ సైంటిస్ట్‌గా పనిచేస్తున్నారు. అంతేకాకుండా లేడీ శ్రీరామ్ కళాశాలకు ప్రిన్సిపాల్‌గా కూడా పనిచేసారు. సంస్థ అధ్యక్షురాలు, ఛీఫ్ ఎగ్జిక్యూటివ్‌గా యామిని అయ్యర్ కొనసాగుతున్నారు. మాజీ విదేశాంగ కార్యదర్శి శ్యామ్‌సారన్, ఐఐఎం ప్రొఫెసర్ రమా బిజాపుర్కార్‌లు కూడా ఉన్నారు. తమ సంస్థను కేంద్ర ప్రభుత్వం లాభాపేక్షలేని సంస్థగా గుర్తించిందని, సంస్థకు వచ్చే విరాలాలకు పన్ను మినహాయింపు ఉందని సంస్థ వాదిస్తోంది. సిపిఆర్ దేశీ, అంతర్జాతీయ వనరులనుంచి నిధులు స్వీకరిస్తోంది. ఫౌండేషన్స్, కార్పొరేట్ విరాళాలు, ప్రభుత్వాలు, విదేశీ అంతర్జాతీయ సంస్థలనుంచికూడా సిపిఆర్‌కు విరాళాలు అందుతాయి. అన్ని లావాదేవీలకు ఖచ్చితమైన రికార్డులునిర్వహిస్తున్నట్లు అన్నింటినీ తమ సంస్థ వెబ్‌సైట్‌లోనే పొందుపరుస్తున్నట్లు వివరించింది.

1973లో స్థాపించిన ఈసంస్థ లాభాపేక్ష లేని, పక్షపాత వైఖరిలేని, స్వతంత్ర సంస్థగా పని చేస్తోందని వాదించింది. గుర్తింపులేని రాజకీయ పార్టీలనుంచి నిధులు వచ్చాయన్న అభియోగాలు ఐటి అధికారులుచెపుతున్నారు. వాస్తవానికి కేంద్రం వివరాలప్రకారం మొత్తం 2858 పార్టీలు రిజిష్టరు అయి ఉన్నాయి. వాటిలో 2796 పార్టీలు గుర్తింపు లేని పార్టీలుగానే ఉన్నాయి. అంటే కనీస ప్రామాణికాలను కూడా పాటించనందున వాటిని స్వతంత్ర పార్టీలుగా గుర్తింపు ఇవ్వలేదని ఎన్నికలసంఘం ప్రకటించింది. ఇటువంటి వాటినుంచి నిధులు ఎలా అందాయో చెప్పాల్సిందేనని ఇపుడు ఐటిశాఖ దాడులు సోదాలునిర్వహిస్తోంది.



## రామ్‌నాథ్ కోవింద్‌కు

# జడ్‌ప్లస్ భద్రత

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 7:** భారతమాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్‌కోవింద్‌కు జడ్‌ప్లస్ కేటగిరీ భద్రతను ఏర్పాటుచేసారు. సిఆర్‌పిఎఫ్ సిబ్బందితోకూడిన భద్రతాదళం రామ్‌నాథ్ వెంట ఉంటుంది. అఖిల భారత స్థాయిలో కోవింద్‌కు సిఆర్‌పిఎఫ్ సాయుధ భద్రతను ఏర్పాటుచేసారు. వివిఐపి సెక్యూరిటీ కమాండో యూనిట్‌కు రామ్‌నాథ్ కోవింద్ భద్రత బాధ్యతలు అప్పగించారు. కేంద్ర నిఘా సంస్థల నివేదికలను పరిశీలించిన హోంశాఖ ఇందుకు సంబంధించి కొత్తగా సెక్యూరిటీ కవర్ ఏర్పాటు చేసింది. మధ్య ఢిల్లీలో మాజీ రాష్ట్రపతి ఇల్లు జన్‌పథ్‌రోడ్డులో ఉంది. 14వ రాష్ట్రపతిగా 76 ఏళ్ల రామ్‌నాథ్‌కోవింద్ జులైలోనే ఆ పదవినుంచి దిగిపోయారు. కొత్త రాష్ట్రపతిగా ద్రౌపది ముర్ము బాధ్యతలుస్వీకరించిన తర్వాత కోవింద్ తన కొత్తనివాసానికి మారారు. ఇందుకోసం ఇపుడు ఆయనకు కొత్తగా సిఆర్‌పిఎఫ్ భద్రతను పెంచారు.

## ఒక్కరోజులో కరోనా కేసులు 5368, 16 మందిమృతి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, సెప్టెంబరు7:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది. గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 5368 కేసులు నమోదయ్యాయి. 16మంది మరణించారు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారినపడిన మొత్తం బాధితుల సంఖ్య 4,44,69,661కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది. మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,38,93,590మంది కోలుకోగా 48,014మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,28,057కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి రేటు 98.70 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19శాతంగా ఉంది.

# కర్ణాటక మాజీ సిఎంపై అవినీతి ఆరోపణలు

### ప్రైవేటు ఫిర్యాదును విచారించిన కర్ణాటక హైకోర్టు

**బెంగళూరు,సెప్టెంబరు 7:** కర్ణాటక మాజీ ముఖ్యమంత్రి బిఎస్ యెడియూరప్పపై దాఖలయిన ప్రైవేటు ఫిర్యాదును పరిగణనలోనికి తీసుకున్న కర్ణాటక హైకోర్టు మాజీ ముఖ్యమంత్రిపై కేసునమోదుచేయాలని ఆదేశాలు జారీచేసింది. యెడియూరప్ప కుమారుడు విజయేంద్ర, మనుమడు శశిధర్ మరాడి, అల్లుడు సంజయ్‌శ్రీలకు కూడా ఈ అవినీతిలోప్రమేయం ఉందని ఫిర్యాది కోర్టుకు పిటిషన్ దాఖలుచేసారు. ప్రభుత్వ కాంట్రాక్టులు మంజూరుకోసం లంచాలు స్వీకరించారని ఆయనపై ప్రైవేటు ఫిర్యాదు దాఖలయింది. టిజె అబ్రహాం అనే సామాజిక కార్యకర్త ఈ ఫిర్యాదును దాఖలుచేసారు. యెడియూరప్ప ఆయన కుటుంబ సభ్యులు రామలింగం కన్‌స్ట్రక్షన్ కంపెనీ, ఇతర డొల్లకంపెనీలనుంచి కాంట్రాక్టులు మంజూరు చేసినందుకుగాను లంచాలు భారీ ఎత్తున తీసుకున్నారని, బెంగళూరు డెవలప్‌మెంట్ అథారిటీ పరిధిలోని కాంట్రాక్టుల్లో అవినీతిచోటుచేసుకుందని ఆరోపణలుచేస్తూ ప్రైవేటు ఫిర్యాదు దాఖలుచేసారు. ఈ ఆరోపణలపై ప్రత్యేక దర్యాప్తుబృందం ఏర్పాటుచేసి విచారణజరిపించాలని కోరారు. రాష్ట్ర గవర్నర్, జిల్లా సెషన్స్‌కోర్టులు ఈ ఫిర్యాదుపై దర్యాప్తునకు తిరస్కరిస్తే హైకోర్టు మాత్రం ఒక పోలీస్ అధికారితో దర్యాప్తుచేయించాలని కోరారని గుర్తుచేసింది. దర్యాప్తునకు గవర్నర్ తిరస్కరించడాన్ని పట్టించుకోవాల్సిన అవసరం లేదని ఒక పోలీస్ అధికారి ఒక దర్యాప్తుసంస్థకుచెందిన అధికారి చేసినఫిర్యాదుపై స్పందించాల్సిందేనని, అందువల్లనే టిజె అబ్రహాం గవర్నర్ అనుమతికోసం కోరారని, దీనిపై సెషన్స్‌కోర్టు తిరస్కరించేందుకు ప్రధాన ఆధారం కాదని అభిప్రాయపడింది. యెడియూరప్ప తనయులు, కుటుంబ సభ్యులతోపాటు బిడిఎ ఛైర్



పర్సన్ చంద్రకాంత్ రామలింగం, ఎమ్మెల్యే ఎస్‌టి సోమశేఖర్; ఐఎఎస్ అధికారి జిసిప్రకాష్; కె.రవి, విరుపాక్షప్పలపై దర్యాప్తుచేయించాలనికోరారు. గత ఏడాది జులై 8వ తేదీ సెషన్స్‌కోర్టు డిస్మిచేసిన తర్వాత అబ్రహాం హైకోర్టును ఆశ్రయించాడు. జస్టిస్ సునీల్‌దత్‌యాదవ్ విచారణకు స్వీకరించి ఉత్తర్వులు రిజర్వులో ఉంచారు. విచారణలో సెషన్స్‌కోర్టు ఉత్తర్వులను పక్కనపెడుతూ మళ్లీ తిరిగి విచారణచేయాలని సెషన్స్‌కోర్టును ఆదేశించింది. అవినీతినిరోధక చట్టం, ఐపిసి, మనీలాండరింగ్ నిరోధక చట్టాలపరిధిలో విచారణచేయాలని ఫిర్యాది కోరిన అభ్యర్థనను పరిశీలించాలని ఆదేశించింది. అబ్రహం తన ఫిర్యాదులో రామలింగం కన్‌స్ట్రక్షన్ కంపెనీకి బిడిఎ ప్రాజెక్టు మంజూరుచేసినందుకుగాను ఐఎఎస్ అధికారి జిసిప్రకాష్ 12కోట్లు లంచం డిమాండ్‌చేసారని ఈ మొత్తం యెడియూరప్పకోసం అని చెప్పినట్లు పేర్కొన్నారు.

## ప్రపంచంలో రోజురోజుకూ పెరుగుతున్న

# కరోనా బాధితులు

### 61.15 కోట్లకుపెరిగిన వైరస్ బాధితులు

### 65.07 లక్షలకు చేరుకున్న మృతులు

**జెనీవా, సెప్టెంబరు 7:** ప్రపంచదేశాల్లోకరోనా కేసులు రోజురోజుకూ పెరుగుతున్నాయి. గడచిన 24 గంటల్లో 3.31 లక్షలకేసులు వెలుగులోకిరాగా ప్రతి పదిలక్షల జనాభాలో 78,458 మందికి కరోనాసోకి 835 మంది చనిపోతున్నారు. ప్రపంచదేశాల్లో బుధవారం నాటికి మొత్తం 61.15 కోట్లమందికికరోనాసోకి 65.07 లక్షలమంది చనిపోయారు. మరో 41,956 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 58.92 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.58 కోట్లమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. యూరోప్ దేశాల్లో 22.27 కోట్లమందికి కరోనాసోకి వారిలో 19.06 లక్షలమంది చనిపోయారు. మరో 9069 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 21.67 కోట్లకుపైగా నమోదుకాగా మరో 40.59 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో పోరాటంచేస్తున్నారు.

ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 11.48 కోట్లమందికి కరోనాసోకి వారిలో 15.26 లక్షలమంది చనిపోయారు. 9038 మందిపరిస్థితి విషమంగా ఉంది. రికవరీలు 10.87 కోట్లకుపైగా నమోదుకాగా మరో 44.84 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 18.54 కోట్లమందికి కరోనాసోకి వారిలో 14.71 లక్షలమంది చనిపోయారు. మరో 12,263 మందిపరిస్థితి ఆందోళనగాఉంది. రికవరీలు 17.79 లక్షలవరకూ ఉన్నాయి. మరో 60.39 లక్షలమంది ఇప్పటికీ ఆసుపత్రు ల్లోనే కొనసాగుతున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం 6.37 కోట్లమందికి పైగా కరోనా బాధితులుంటే వారిలో 13.26 లక్షలమంది చనిపోయారు. మరో 10,424 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 61.8 కోట్లకుపైగానమోదుకాగా మరో 6.09 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో పోరాటంచేస్తున్నారు. ఆఫ్రికా దేశాల్లో మొత్తం కరోనా కేసులు 1.26 కోట్లకుపైగా నమోదుకాగా వారిలో 2.57 లక్షలమంది చనిపోయారు.

రికవరీలు 1.19 కోట్లకుపైగా నమోదుకాగా 4.16 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. ఇక 19 ద్వీపకల్పదేశాల్లో మొత్తం 1.22 కోట్లమందికి వైరస్‌సోకి 19,798 మంది చనిపోయారు. రికవరీలు 1.20 కోట్లకుపైగా నమోదుకాగా 1.84 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో పోరాటంచేస్తున్నట్లు ప్రపంచ ఆరోగ్యసంస్థకు నివేదికలందాయి.

## ఉజ్బెకిస్థాన్‌లో షాంఘై సహకార శిఖరాగ్ర సదస్సు

### భేటీ కానున్న చైనా, రష్యా అధినేతలు జిన్‌పింగ్, పుతిన్

**బీజింగ్, సెప్టెంబరు 7:** ఉజ్బెకిస్థాన్‌లో షాంఘై సహకార సంస్థ (ఎస్‌సిఒ) శిఖరాగ్ర సదస్సు సందర్భంగా వచ్చే వారం చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్, రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ కీలక భేటీ కానున్నారు. ఈ చర్చల్లో భారత ప్రధాని నరేంద్ర మోడీ కూడా పాల్గొంటారు. దాదాపు పది రోజుల లోపే సమర్‌కండ్‌లో నిర్వహించే ఎస్‌సిఒ నేతలతో సాధారణ సమావేశానికి సన్నద్ధం అవుతున్నామని బీజింగ్‌లోని రష్యా రాయబారి అంద్రీ డినిసోవ్ బుధవారం తెలిపారు. మహమ్మారి కొవిడ్ మొదలైనప్పటి నుంచి తొలిసారిగా పూర్తిస్థాయి శిఖరాగ్ర సమావేశం జరుగుతున్నదని, ఈ సదస్సు ఆసక్తికరంగా ఉంటుందని ఆయన అన్నారు. వివరణాత్మకమైన అజెండాతో ఎస్‌సిఒ నేతలు వివిధ రకాల బృంద సమావేశాలు, ప్లీనరీ సెషన్లు, పూర్తి సమావేశాలు నిర్వహించేందుకు తీవ్రమైన కసరత్తులు చేస్తున్నారని అంద్రీ డెనిసోవ్‌ను వెల్లడించినట్లు రష్యా టాస్ న్యూస్ ఏజెన్సీ వివరించింది. నిజం చెప్పాలంటే చైనా భాగస్వాములతో ఇప్పుడే తాము కలిసిమెలిసి పనిచేయగలగుతున్నామని చైనాలోని రష్యా రాయబారి వివరించారు. బీజింగ్‌లో గత ఫిబ్రవరిలో జరిగిన చర్చల తర్వాత ఇరువురు అగ్రదేశాల అధ్యక్షులు సమావేశం కావడం ఇదే తొలిసారి. తమ రెండు దేశాల బంధం శాశ్వతమైనదని వారు అప్పటి చర్చల సందర్భంగా అన్నారు. మూడేళ్ల తర్వాత చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ మొదటిసారి వేరే దేశంలో జరిగే ఎస్‌సిఒ శిఖరాగ్ర సదస్సు హాజరయ్యే నిమిత్తం ఆయన ఈ నెల 14 కజకిస్తాన్‌కు బయలుదేరుతున్నారు.

ఆ మరుసటి రెండు రోజులు (15, 16వ తేదీల్లో) శిఖరాగ్ర సదస్సులో పాల్గొంటారు. ఇదిలా ఉండగా.. చైనా అధ్యక్షుడి విదేశీ పర్యటనను ఆ దేశ విదేశాంగ మంత్రిత్వ శాఖ బుధవారంనాటికి ధ్రువీకరించలేదు. కాగా, ఎస్‌సిఒ సదస్సుకు భారత ప్రధానమంత్రి నరేంద్రమోడీ కూడా హాజరు కానున్నారని, అలాగే రష్యా అధ్యక్షుడు పుతిన్‌తో చర్చలు జరిపే అవకాశం ఉందని విదేశాంగశాఖ వర్గాలు తెలిపాయి.

## బెంగాల్ మంత్రి నివాసాల్లో సిబిఐ సోదాలు

**కోల్‌కతా, సెప్టెంబరు 7:** దర్యాప్తు సంస్థలను కేంద్రం దుర్వినియోగం చేస్తోందని ఒక పక్క ప్రతిపక్షాలు గగ్గోలు పెడుతున్న వేళ పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీకి వరుస షాక్‌లు తగులుతున్నాయి. తాజాగా మరో బెంగాల్ మంత్రి మొలోయ్ ఘటక్ నివాసాల్లో సిబిఐ తనిఖీలు చేపట్టింది. బొగ్గు కుంభకోణం కేసులో ఈ దాడులు నిర్వహిస్తున్నట్లు అధికారులు వెల్లడించారు. ఈ సోదాల నిమిత్తం సిబిఐ భారీ బలగంతో వచ్చింది. కొందరు మహిళా సిబ్బంది కూడా బృందంలో ఉన్నారు. కోల్‌కతాలోని లేక్ గార్డెన్ ప్రాంతం, అసన్‌సోల్‌లోని మంత్రి నివాసాల్లో తనిఖీలు జరిపారు. ఇదే బొగ్గు కుంభకోణం కేసులో మరో నాలుగు ప్రాంతాల్లో సోదాలు జరిగాయి. కాగా మొలోయ్ ఈ కేసులో ఇదివరకే ఇడి విచారణను ఎదుర్కొన్నారు. బొగ్గు కుంభకోణం కేసులు ఆయన పేరు వినిపించినందున మేం వాస్తవాలను గుర్తించాల్సి ఉంది. ఈ కేసులో ఆయన పాత్ర ఉన్నట్లు మా వద్ద ఆధారాలున్నాయి అని సిబిఐ అధికారి ఒకరు మీడియాకు వెల్లడించారు. ఈ మధ్యకాలంలో ఉపాధ్యాయుల నియామక కుంభకోణంలో బెంగాల్ మాజీ మంత్రి పార్థా ఛటర్జీని ఇడి అరెస్టు చేసిన సంగతి తెలిసిందే. అలాగే పశువుల అక్రమ రవాణా కేసులో తృణమూల్ కాంగ్రెస్ నేత అనుబ్రతా మండల్‌ను



సిబిఐ అదుపులోకి తీసుకుంది. ఇటీవల ముఖ్యమంత్రి మమతా బెనర్జీ మేనల్లుడు అభిషేక్ బెనర్జీని ఇడి ఎనిమిది గంటలపాటు ప్రశ్నించిన సంగతి తెలిసిందే. విచారణ అనంతరం ఆయన కేంద్రంపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు.

దర్యాప్తు సంస్థలను వినియోగించకుండా బిజెపి అగ్రనేత, కేంద్ర హోం మంత్రి అమిత్‌షాకు రాజకీయాలు చేయడం రాదని మండిపడ్డారు. బొగ్గు కుంభకోణం కేసులో 41 మందిపై సిబిఐ చార్జిషీట్ దాఖలు చేసింది. అయితే అందులో అభిషేక్ పేరు లేకపోవడం గమనార్హం.

# పోలీసుల అదుపులో చర్ల ఎల్‌ఓఎస్ రజిత



చర్ల ఎల్‌ఒసీ రజిత

- ఈమె మావోయిస్టు అగ్రనేత దామోదర్‌భార్య
- మరో దళ సభ్యురాలితో పాటు నలుగురు ఉన్నట్లు సమాచారం
- దోకుపాడు అటవీ ప్రాంతంలో అదుపులోకి తీసుకున్న భద్రతా బలగాలు
- పట్టుబడినవారిలో 20 మంది గ్రామస్తులు?
- రజితను తక్షణమే కోర్టులో హాజరుపరచాలి
- ఏదైనా హాని తలపెడితే టిఆర్‌ఎస్ నాయకులదే బాధ్యత
- తగిన మూల్యం చెల్లించుకోకతప్పదు
- ఆజాద్‌పేరిట పత్రికలకు లేఖ విడుదల

**చర్ల, సెప్టెంబరు 7, ప్రభాతవార్త :** మావోయిస్టు చర్ల ఎల్‌ఒఎస్ కమాండర్ (లోకల్ ఆర్గనైజింగ్ స్క్వాడ్) రజితను పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు తెలిసింది. ఛత్తీస్‌ఘడ్ అటవీ ప్రాంత గ్రామమైన డోకుపాడు గ్రామంలో అనారోగ్యం కారణంగా ఇబ్బంది పడుతున్న రజిత సమాచారాన్ని ముందుగానే తెలుసుకున్న పోలీసులు గ్రామాన్ని చుట్టుముట్టి ఆమెను అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం.

మావోయిస్టు అగ్రనేత దామోదర్ (బడే చొక్కారావు) భార్య కాగా మరో దళ సభ్యురాలు దనితో పాటు మరో ముగ్గురు కూడా ఉన్నట్లు తెలుస్తుంది. గ్రామస్తులను సైతం బందీగా తీసుకు వచ్చినట్లు ఆరోపణలు వస్తున్నాయి. సరిహద్దు ప్రాంతంలో ఇటీవల మావోయిస్టు కార్యక్రమాలు ఉధృతం చేశారు. అందులో భాగంగా ఆగస్టు 21న మాజీ మావోయిస్టు జీవన్‌ను కిష్టారంపాడులో అదుపులోకి తీసుకుని మూడు రోజుల అనంతరం ప్రజాకోర్టు నిర్వహించి ఆయన చేసిన తప్పులను గ్రామస్తుల సమక్షంలో ప్రజాకోర్టు నిర్వహించి బేషరతుగా విడుదల చేశారు.

అనంతరం తాజాగా ఆగస్టు 30న కుర్నపల్లి ఉపసర్పంచ్ ఇర్పా రాముడును ఇన్‌ఫార్మర్ నెపంతో హత్యచేశారు. ఘటన ప్రదేశంలో లేఖ సైతం విడుదల చేశారు. మావోయిస్టు పార్టీ చేస్తున్న వరుస సంఘటనలతో అప్రమత్తమైన పోలీసులు వారి చర్యలను ధీటుగా ఎదుర్కొనేందుకు ఉపక్రమించారు. ఈ క్రమంలో జిల్లా ఎస్పీ డా.వినీత్ .జీ ఏఎస్పీ రోహిత్‌రాజ్, చర్ల సి.ఐ అశోక్‌లు మావోయిస్టులు ఆదివాసీ ప్రజలను భయబ్రాంతులకు గురిచేస్తూ వారిని నయనోభయనో లొంగదీసుకుని సంఘ విద్రోహ చర్యలకు వాడుకుంటున్నారని, అనంతరం హత్యలకు పాల్పడుతున్నారని పత్రికలకు పలు ప్రకటనలు విడుదల చేయడంతో పాటు మావోయిస్టులే లక్ష్యంగా వారం రోజులుగా అటవీ ప్రాంతాన్ని జల్లెడ పడుతున్నారు.

ఈ సమయంలో రజిత సమాచారాన్ని ముందుగానే తెలుసుకున్న భద్రతా బలగాలు డోకపాడు అటవీ ప్రాంతంలో ఆమెను అదుపులోకి తీసుకున్నట్లు తెలిసింది.

**రజితను తక్షణమే కోర్టులో హాజరుపరచాలి : ఆజాద్**

పోలీసుల అదుపులో ఉన్న చర్ల ఎల్‌ఒఎస్ కమాండర్ రజితను తక్షణమే కోర్టులో హాజరుపరచాలని పోలీసుల అదుపులో ఉన్న వారికి ఎలాంటి హానీ తలపెట్టినా అధికార పార్టీ నాయకులు మూల్యం చెల్లించుకోక తప్పదని భద్రాద్రికొత్తగూడెం జిల్లా, అల్లూరి సీతారామరాజు డివిజన్ కమిటీ కార్యదర్శి ఆజాద్ పత్రికలకు లేఖ విడుదల చేశారు. బుధవారం తెల్లవారుజామున తెలంగాణ, ఛత్తీస్‌ఘడ్ పోలీసులు మూకుమ్మడిగా డోకుపాడు, కుర్నపల్లి, కూనవాయి గ్రామాలపై దాడి చేసి అనారోగ్యంతో ఉన్న చర్ల ఎల్‌వోఎస్ కమాండర్ రజిత, దళ సభ్యురాలు దనితో పాటు మరో నలుగురిని అదుపులోకి తీసుకున్నట్లు ఆయన వెల్లడించారు.

పోలీసుల అదుపులో ఉన్న మావోయిస్టు సభ్యులను తక్షణమే కోర్టులో హాజరుపరచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వారిని బూటకపు ఎన్‌కౌంటర్ చేసే ప్రమాదం ఉందని, అరెస్టు చేసిన వారికి ఎలాంటి ప్రాణహానీ తలపెట్టినా ప్రభుత్వం, పోలీసులు పూర్తి బాధ్యత వహించాల్సి వస్తుందన్నారు. పోలీసుల అదుపులో ఉన్న వారికి ఎలాంటి హానీ కలిగినా అధికార పార్టీ నేతలు తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని ఆజాద్ పేరిట పత్రికలకు విడుదల చేసిన లేఖలో పేర్కొన్నారు. పోలీసులు రజిత అరెస్ట్‌ను ధృవికరించలేదు.

## ఒక పక్క లాక్‌డౌన్, మరోపక్క భూకంపం

# చైనాలో వణికిపోతున్న ప్రజలు

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 7:** చైనాలోని సిచువాన్ ప్రావిన్స్‌లో సోమవారం వచ్చిన భూకంపం ప్రజలకు ప్రాణాంతకంగా మారింది. ఓ పక్క కఠిన లాక్‌డౌన్ కారణంగా బయటకు వెళ్లలేని పరిస్థితుల్లో భూకంపం వచ్చింది. దీనిలో ఇప్పటి వరకు కనీసం 65 మంది మృతి చెందినట్లు సమాచారం. సిచువాన్ ప్రావిన్స్ రాజధాని చెంగ్డూ నగరంలో భూకంప సమయంలో ప్రాణాలు కాపాడుకోవడానికి ఇళ్ల బయటకు పారిపోతున్న ప్రజలను అధికారులు అడ్డుకొన్నారు. చాలాచోట్ల ఇళ్ల బయటకు వెళ్లే మార్గాలను అధికారులు ముందుగానే మూసివేసి ఉంచడంతో ఇబ్బంది పడ్డారు. దాదాపు 2.1 కోట్ల మంది ప్రజలు ఉన్న ఈ నగరంలో కఠిన లాక్‌డౌన్‌ను అమలు చేస్తున్నారు. ప్రస్తుతం చైనాలో జీరో కొవిడ్ పాలసీని అమలు చేస్తున్నారు. ఒక్కకొవిడ్ కేసు బయటపడినా ఆ ప్రాంతం మొత్తాన్ని మూసి వేస్తున్నారు. అపార్ట్‌మెంట్ భవనాల్లో కొవిడ్ కేసులు బయటపడితే మొత్తం భవనాన్ని సీల్ చేస్తున్నారు. ఇలాంటి సమయంలో భూకంపం రావడంతో ప్రజలు భయంతో భవనంతలుపులవద్దకు వచ్చి పెద్దపెద్దగా కేకలు వేస్తూ కనిపించారు. ఈ ఘటనలపై చెంగ్డూ హెల్త్ కమిషన్ వీఛాట్‌లో స్పందించింది. 'భూకంపాలు, వరదలు, అగ్నిప్రమాదాలు ఇతర విపత్తుల సమయంలో ప్రజల ప్రాణాలను రక్షించడానికే ప్రాధాన్యం ఇస్తాము అని పేర్కొంది.



బుధవారం క్యాంపు కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతున్న కాంగ్రెస్ ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు

## ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్నా అసెంబ్లీ సమావేశాలను పొడిగించాలి

### కాంగ్రెస్ ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు డిమాండ్

**మంథని-ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రజల సమస్యలను పరిష్కరించటానికి ప్రభుత్వానికి ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్నా అసెంబ్లీ సమావేశాలను కేవలం రెండు రోజులకే పరిమితం కాకుండా మూడు వారాలపాటు నిర్వహించాలని కాంగ్రెస్ ఎమ్మెల్యే, ఎఐసిసి కార్యదర్శి శ్రీధర్‌బాబు డిమాండ్ చేశారు. బుధవారం పెద్దపల్లి జిల్లా మంథనిలోని క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రస్తుతం అసెంబ్లీ సమా వేశంలో అధికార పార్టీ సభ్యులు ఎక్కువ మంది ఉండటంతో ఒకరిపైన మరోకరు కితాబులు ఇచ్చుకోవటానికే సభసమయాన్ని వినియోగించు కుంటు న్నారని సంఖ్యాబలాన్ని అడ్డుపెట్టుకుని ప్రతిపక్షాల గొంతు నొక్కుతున్నారని ఆయన ఆరోపించారు. రాష్ట్రప్రజలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలపైన జవాబుదారితనంగా ప్రభుత్వం అసెంబ్లీలో నడుచుకోవాలన్నారు. అసెంబీల్లో ప్రతిపక్షాలు అడిగే ప్రతిప్రశ్న ప్రజలకు సంబంధించనది ప్రజలకోసమే అనుకోవాలన్నారు. ఏదో నామమాత్రంగా సమావేశాలు నిర్వహించి చేతులు దులుపుకునే కార్యక్రమాన్ని ప్రభుత్వం చేస్తుందన్నారు. రెండురోజులపాటు అసెంబ్లీ సమావేశాలు ఏర్పాటుచేసి ఏవిధంగా ప్రజాసమస్యలను పరిష్కా రం చేస్తారని ఆయన అన్నారు. రాష్ట్రంలో ఉన్న అనేక సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకరావటానికి కనీసం మూడు వారాలపాటు సభను నిర్వహించే విధంగా ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ పక్షాన కోరటం జరిగిందన్నారు. అదేవిధంగా సభ జరిగే సమయంలో స్పీకర్ ప్రతిపక్షాలకు ఎక్కువ సమయం కేటాయించే విధంగాచూపి ప్రజల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేవిధంగా సహకరించాలన్నారు. అసెంబ్లీ ద్వారా ప్రజాసమస్యలను తెలుసుకోవటంతోపాటు ప్రభుత్వ ప్రగతిని వివరించే అవకాశం తీసుకోవాలన్నారు.

## శ్రీరామోజు హరగోపాల్‌కు కాళోజీ పురస్కారం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, సెప్టెంబరు 6:** ప్రముఖ కవి, చరిత్ర పరిశోధకులు శ్రీరామోజు హరగోపాల్‌ను కాళోజీ నారాయణరావు పురస్కారానికి రాష్ట్ర ప్రభుత్వం ఎంపిక చేసింది. ఈ అవార్డుతో పాటు రూ. 1,01,116 నగదు బహుమతి, జ్ఞాపికతో ఆయనను ప్రభుత్వం సత్కరించనున్నది. ఈ మేరకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. తెలంగాణ ఉద్యమానికి ప్రజాకవి,పద్మ విభూషణ్ కాళోజీ నారాయణరావు ఇచ్చిన స్ఫూర్తిని స్మరించుకుంటూ ఆయన జయంతి రోజైన సెప్టెంబర్ 9న రాష్ట్ర ప్రభుత్వం సాహిత్యంలో విశేష కృషి చేసిన వారికి ఈ అవార్డును ఇస్తున్నది. 2021 సంవత్సరానికి గాను పెన్నా శివరామకృష్ణను ఎంపిక చేసిన విషయం తెలిసిందే. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ప్రతి యేడాది కాళోజీ జయంతిని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తున్న విషయం విదితమే.

## 1.52 లక్షల మంది పిల్లలకు పోషకాహార లోపం

**హైదరాబాద్, సెప్టెంబరు 7, ప్రభాతవార్త:** తెలంగాణలో పోషకాహార లోపంతో 1,52,524 మంది పిల్లలు ఉన్నారు. దేశ వ్యాప్తంగా 33 లక్షల మందికి పైగా పిల్లలు పోషకాహార లోపంతో బాధపడుతున్నారు. వీరిలో తీవ్రమైన పోషకాహార లోపం ఉన్న పిల్లలు 17,76,902 మంది ఉండగా, పోషకాహార లోపంతో 15.46 లక్షల మంది ఉన్నారు. తీవ్రమైన పోషకాహార లోపం ఉన్న కేటగిరీలో మహారాష్ట్ర, బీహార్, గుజరాత్‌లు అగ్ర స్థానంలో ఉన్నాయి. ఈ మేరకు వీటి వివరాలను కేంద్ర మహిళా, శిశు అభివృద్ధి మంత్రిత్వ శాఖ వెల్లడించింది. మహారాష్ట్రలో అత్యధికంగా పోషకాహార లోపం ఉన్న పిల్లల సంఖ్య 6,16,772 మంది ఉండగా, వీరిలో పోషకాహార లోపంతో 1,57,984 మంది, తీవ్ర పోషకాహార లోపంతో 4,58,788 మంది ఉన్నారు. అలాగే రెండో స్థానంలో ఉన్న బీహార్‌లో మొత్తం 4,75,824 మంది పోషకాహార లోపంతో ఉండగా, వీరిలో 1,52,083 మంది తీవ్ర పోషకాహార లోపంతో బాధ పడుతున్నారు. మూడో స్థానంలో ఉన్న గుజరాత్‌లో 3,20,465 మందిలో తీవ్ర పోషకాహార లోపంతో 1,65,324 మంది, 1,55,101 మంది పోషకాహార లోపంతో ఉన్నారు. ఇక తెలంగాణలో 1,52,524 మంది బాలలు పోషకాహార లోపంతో బాధ పడుతుండగా, వీరిలో 57,491 మంది తీవ్ర పోషకాహార లోపంతోను, 95,033 మంది పోషకాహార లోపంతో ఉన్నారు. ఆంధ్రప్రదేశ్ విషయానికి వస్తే 2,67,228 మంది పోషకాహార లోపంతో ఉండగా, వీరిలో 1,97,954 మంది తీవ్ర పోషకాహార లోపంతోను, 69,274 మంది పోషకాహార లోపంతో ఉన్నారు.

## దోస్త్ స్పెషల్ కేటగిరీ సర్టిఫికెట్ వెరిఫికేషన్ 12కు వాయిదా

### రాష్ట్ర ఉన్నత విద్యామండలి ఛైర్మన్ లింబాద్రి

**హైదరాబాద్, సెప్టెంబరు 7, ప్రభాతవార్త:** రాష్ట్రంలో దోస్త్ ద్వారా చేపడుతున్న డిగ్రీ అడ్మిషన్లకు సంబంధించి ఫేజ్-3లో ఈ నెల 9న నిర్వహించనున్న స్పెషల్ కేటగిరీ అభ్యర్థుల సర్టిఫికెట్ వెరిఫికేషన్‌ను వాయిదా వేశారు. అదే రోజు వినాయక నిమజ్జనం ఉన్నందున.. అభ్యర్థులు సర్టిఫికెట్ వెరిఫికేషన్‌కి రావడానికి రవాణా సమస్యలు ఉత్పన్నం అవుతాయని భావించిన రాష్ట్ర ఉన్నత విద్యామండలి సర్టిఫికెట్ వెరిఫికేషన్‌ను 9కి బదులుగా 12వ తేదీకి మార్చినట్టు దోస్త్-2022 కన్వీనర్ ప్రొఫెసర్ ఆర్ లింబాద్రి బుధవారం తెలిపారు. ఆ దృష్ట్యా దోస్త్-3వ ఫేజ్‌లో 9న సర్టిఫికెట్ వెరిఫికేషన్ ఉన్న పీహెచ్, సీఏపీ, ఎన్‌సీసీ, ఎక్స్‌ట్రా కరికులమ్ యాక్టివిటీస్ అభ్యర్థులు 12న యూనివర్సిటీ హెల్ప్‌లైన్ సెంటర్లలో సర్టిఫికెట్ వెరిఫికేషన్‌కు హాజరు కావాలని సూచించారు.

# తెలంగాణ విద్యుత్ కేంద్రానికి రుణం ఇవ్వండి

## యాదాద్రి పవర్ ప్రాజెక్టుకు పెండింగ్‌లో రూ.1000 కోట్లు

## చర్చనీయాంశంగా కేంద్ర మంత్రుల వ్యవహారం

**హైదరాబాద్, సెప్టెంబరు 7, ప్రభాతవార్త:** తెలంగాణ విద్యుత్ ఉత్పత్తి కేంద్రాల విషయంలో కేంద్ర మంత్రులు పరస్పర విరుద్ధంగా వ్యవహరిస్తున్నారు. తెలంగాణ విద్యుత్ ఉత్పత్తి కేంద్రాలకు రుణాల మంజూరును నిలిపివేయవద్దని కేంద్ర భారీ పరిశ్రమల శాఖ మంత్రి మహేంద్రనాథ్‌పాండే మరో కేంద్ర విద్యుత్ శాఖ మంత్రి ఆర్‌కె సింగ్‌కు తాజాగా రాసిన లేఖ చర్చ నీయాంశమవుతోంది. తెలంగాణ విద్యుత్ ఉత్పత్తి సంస్థ (టిఎస్ జెన్‌కో)కు గతంలో మంజూరు చేసిన రుణాలను విడుదల చేయాలని, వాటిని ఆపివేయవద్దని, ఇందువల్ల విద్యుత్ ఉత్పత్తి కేంద్రాకు సంబంధించిన పనులు చేస్తున్న కాంట్రాక్టు సంస్థలు ఇబ్బందులు పడుతున్నాయని ఆ లేఖలో పేర్కొన్నారు.

కాగా ప్రధానంగా తెలంగాణలోని యాదాద్రి విద్యుత్ ఉత్పత్తి కేంద్రానికి సంబంధించి గత నెలాఖరు నాటికి 1,000 కోట్ల రూపాయల మేర బకాయిలు కేంద్ర విద్యుత్ ఆర్థిక సంస్థల నుండి తెలంగాణ జెన్‌కోకు రావాల్సి ఉన్నట్లు అంచనా. మణుగూరు వద్ద 1080 మెగావాట్ల సామర్థ్యంతో భద్రాద్రి విద్యుత్ ఉత్పత్తి కేంద్రం, మరో 4 వేల మెగావాట్లతో నల్లగొండ జిల్లా దామెరచర్ల వద్ద యాద్రాద్రి, కొత్తగూడెంలో ఇంకో 800 మెగావాట్ల సామర్థ్యంతో 7వ దశ విద్యుత్ ఉత్పత్తి కేంద్రాల నిర్మాణాన్ని జెన్‌కో చేపట్టింది. ఈ మూడు కేంద్రాల నిర్మాణం పనుల నిమిత్తం 30 వేల కోట్ల రూపాయలతో కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ భెల్‌కు అప్పగించారు. అయితే ప్రస్తుత 2022-23 ఆర్థిక సంవత్సరంలో యాదాద్రి పవర్ ప్రాజెక్టుకు దాదాపు 1,000 కోట్ల రూపాయల మేర నిధులు విడుదల చేయక పెండింగ్‌లో ఉన్నాయి. దీన్ని దృష్టిలో ఉంచుకుని మంత్రి మహేంద్రనాథ్‌పాండే మరో మంత్రి ఆర్‌కె సింగ్‌కు లేఖ రాశారు. కాగా ఈ లేఖకు కేంద్ర విద్యుత్ శాఖ స్పందిస్తూ రుణం ఎందువల్ల నిలిపివేయబడిందనేదానిపై వివరాలు ఇవ్వాల్సిందిగా తెలంగాణ విద్యుత్ ఉత్పత్తి సంస్థకు లేఖ రాసింది. కాగా తెలంగాణలోని భద్రాద్రి, యాదాద్రి విద్యుత్ ఉత్పత్తి కేంద్రాల పనులకు గాను రూరల్ ఎలక్ట్రికల్ కార్పొరేషన్ (ఈఆర్‌సీ), పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్ (పిఎఫ్‌సి)లతో రుణాల నిమిత్తం టిఎస్ జెన్‌కో ఒప్పందాలు చేసుకుంది.

అయితే కేంద్రం రుణాలపై ఫిజికల్ రెస్పాన్సిబిలిటీ మేనేజ్‌మెంట్ (ఎఫ్ఆర్ఎంబి) ఆంక్షలు అమలు చేస్తున్న నేపథ్యంలో రుణాలను విడుదల చేయకుండా ఆయా విద్యుత్ ఫైనాన్స్ సంస్థలు నిలిపివేశాయి. రాష్ట్ర ప్రభుత్వ పూచీకత్తు ఇస్తూ మరల ఒప్పందాన్ని చేసుకుంటేనే మిగిలిన రుణం విడుదల చేస్తామని ఇటీవల విద్యుత్ ఎలక్ట్రికల్ కార్పొరేషన్ జెన్‌కోకు రాసిన లేఖలో స్పష్టం చేసింది. దీనిపై జెన్‌కో స్పందించక పోవడంతోనే బకాయిలను పెండింగ్‌లో ఉంచినట్లు కేంద్ర విద్యుత్ మంత్రిత్వ శాఖ అధికారవర్గాలు వెల్లడించాయి.

# సభాపతి గౌరవాన్ని తగ్గిస్తున్నది టిఆర్ఎస్ నేతలే

- తాను ఏనాడు స్పీకర్‌ను అవమానించేలా మాట్లాడలేదు
- బిజెపి ఎమ్మెల్యే ఈటల రాజేందర్



**హైదరాబాద్, సెప్టెంబరు 7, ప్రభాతవార్త:** తాను ఎప్పుడు కూడా స్పీకర్‌ను అవమానించేలా మాట్లాడలేదని బిజెపి ఎమ్మెల్యే ఈటల రాజేందర్ అన్నారు. బుధవారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. టిఆర్ఎస్ నేతలే సభాపతి గౌరవాన్ని తగ్గిస్తున్నా్రన్నారు. 20 సంవత్సరాలలో స్పీకర్‌ను అవమానించిన ఘటనలు లేవన్నారు. మరమనిసి అన్నందుకు తనపై ఇష్టారీతిన విమర్శలు చేస్తున్నారన్నారు. అసెంబ్లీ సమావేశాలు రెండు రోజులే నిర్వహించడమేంటి అంటూ ప్రశ్నించారు. ప్రజా సమస్యలపై పోరాడేందుకు వెనక్కితగ్గేది లేదని స్పష్టం చేశారు. బిఏసి సమావేశానికి బిజెపి ఎమ్మెల్యేలను ఆహ్వానించడకపోవడంపై ఈటల అభ్యంతరం వ్యక్తం చేశారు. చావుకు సిద్ధపడతానే తప్ప రాజీ పడేది లేదన్నారు. దమ్ముంటే సిఎంను తన ముఖాన్ని చూడమనండి అన్నారు. ఇప్పటికీ ఛాలెంజ్ చేస్తున్న ఎక్కడి నుంచి పోటీ చేయమంటారో చెప్పాలంటూ సవాల్ విసిరారు. స్పీకర్ సభకు అధిపతి అని, అందరి హక్కులు కాపాడాలన్నారు. స్పీకర్ తనకు తండ్రిలాంటివారని పేర్కొన్నారు. హుందగా బతికిన వ్యక్తి స్పీకర్ అని అటువంటి వ్యక్తి అగౌరపరిచింది తాను కాదన్నారు. ప్రజా సమస్యలు మీద 20 సంవత్సరాలుగా ఏవిధంగా ప్రస్తావించానో అదేవిధంగా ప్రస్తావించానన్నారు. ప్రతిపక్షాలకు కాళేశ్వరంప్రాజెక్టు పర్యటనకు ఎందుకు అనుమతి ఇవ్వడం లేదని ప్రశ్నించారు. పార్టీలకు అతీతంగా సభ్యులకు అవకాశం కల్పించడం శాసనసభ స్పీకర్ పని అన్నారు. శాసనసభ అనేది ప్రజల సమస్యలు చర్చించి నిర్ణయాలు తీసుకునే గొప్ప వేదిక అన్నారు. పోలీసు పహారాల మధ్య అసెంబ్లీ సమావేశాలు నిర్వహిస్తూ వస్తున్నారన్నారు. ఇనుపకంచెల మధ్య ప్రగతిభవన్‌లో ఉంటున్నా రన్నారు. మంత్రులకు వాళ్ల శాఖలపై అధికారాలు లేవన్నారు. నలుగురు సిఎం దగ్గర పనిచేశానన్నారు. ఎప్పుడు ఇలా వాళ్లు వ్యవహరించలేదన్నారు. స్పీకర్ ఇటువంటి చర్యలకు పాల్పడలేదన్నారు. స్పీకర్ తనకు తండ్రి లాంటి వారని, టిఆర్ఎస్, కాంగ్రెస్, ఎంఐఎం ఒక్కటేనన్నారు.

# గ్యాస్ సిలిండర్, యూరియా బస్తాలపై ప్రధానమంత్రి మోడీ ఫోటోలు పెడతాం

**ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత**

**నిజామాబాద్, సెప్టెంబరు 7, ప్రభాతవార్త:** రాష్ట్రంలో గ్యాస్ సిలిండర్లు, యూరి యా బస్తాలపై ప్రధానమంత్రి మోడీ ఫొటోలను పెడతామని ఎమ్మెల్సీ కవిత అన్నారు. రేషన్‌షాపుల్లో మోడీ ఫొటోలు ఎందుకు పెట్టడం లేదని కేంద్రం మంత్రి నిర్మలాసీతారామన్ ప్రశ్నించడాన్ని కవిత తప్పు పట్టారు. కేవలం తెలం గాణలో పంచాయితీలు పెట్టడానికి, టిఆర్ఎస్‌ను ఆగం పట్టించేందుకు కేంద్ర మంత్రులు ఇక్కడకు వస్తున్నారని ఆమె అన్నారు. నిజామాబాద్‌లో బుధవారం ఆసరా పింఛన్ల పంపిణీ కార్యక్రమం లో కవిత పాల్గొన్నారు. 57 సంవత్సరాలు దాటిన వారికి పింఛన్లు ఇవ్వాలని ముఖ్యమంత్రి కేసీఆర్ తీసుకున్న నిర్ణయంతో నిజామాబాద్ పట్టణంలో 9వేల మందికి, జిల్లాలో 50 వేల మందికి అదనంగా పింఛన్లు అందుతున్నాయని అన్నారు. దేశంలో మరెక్కడా ఇంత భారీ మొత్తం లో పింఛన్లు అమలుచేయడం లేదని ఆమె అన్నారు. నిజామాబాద్ పట్టణంలో 60 వేల గృహాలు ఉంటే 40 వేల మందికి పింఛన్లు ఇస్తున్నామని ఆమె అన్నారు. నిరుపేదలకు, వృద్ధులకు, బీడీ కార్మికులకు, మానసిక పరిస్థితి సరిగ్గా లేని వారికి కూడా పింఛన్లు ఇస్తున్నట్లు ఆమె వివరించారు. రాష్ట్రం ఏర్పడిన తరువాత వెయ్యి రూపాయల పింఛన్ ఇవ్వడం మొదలు పెట్టామని ఆమె అన్నారు. నిరుపేదలకు పింఛన్ ఇస్తేనే వాళ్ల ఆశీర్వాదంతో తెలంగాణ బంగారు తెలంగాణ అవుతుందని, సంపద సృష్టించే తెలంగాణ అవుతుందని ఆమె అన్నారు. అంతేకాదు ప్రతి ఇంట్లో ఒక్కరికి కాదు ఇద్దరికి పింఛన్ ఇచ్చే స్థాయికి తెలంగాణ సంపద పెరగాలని కోరుకుంటున్నట్లు ఆమె చెప్పారు. ఒకవైపు తెలంగాణ రాష్ట్రం సంక్షేమ పథకాల అమలులో దేశంలో అగ్రస్థానంలో ఉండగా మరోవైపు పేదలకు ఇస్తున్న ఉచితాలను ఆపాలంటూ కేంద్రంలోని బిజెపీ ప్రభుత్వం ప్రయత్నిస్తోందని కవిత విచారం వ్యక్తం చేశారు. ప్రధాని మోదీ బ్యాంకులకు డబ్బులు ఎగ్గొట్టి పోయిన వాళ్ల మిత్రులకు పది లక్షల కోట్లు పంచుతున్నాడని, నిరుపేదలకు మాత్రం ఉచితాలు ఇవ్వవద్దని చెబుతున్నారని ఆరోపించారు. పేదలకు రేషన్, పింఛన్, షాదీముబారక్, స్కాలర్‌షిప్ వంటివి ఇస్తునామని ఆమె అన్నారు. తెలంగాణ ప్రభుత్వంలో కరోనా వచ్చినా పింఛన్ ఇవ్వడం ఆపలేదని అన్నారు. రేషన్, కరెంట్, వ్యవసాయం ఏదీ ఆపలేదని ఆమె అన్నారు. అనంతరం పింఛన్ లబ్దిదారులతో కలిసి ఎమ్మెల్సీ కవిత సంహపంక్తి భోజనం చేశారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ రాజేశ్వర్, నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే బిగాల గణేష్‌గుప్తా, మేయర్ నీతూకిరణ్, నుడా చైర్మన్ ప్రభాకర్, ప్రభుత్వ అధికారులు, పార్టీ నేతలు పాల్గొన్నారు.

# భార్యాభర్తలను విడదీస్తున్న ప్రభుత్వం

- 13 జిల్లాల్లో స్పౌజ్ టీచర్ల సమస్యలను పరిష్కరించాలి
- స్టేట్ స్పౌజ్ ఫోరమ్ నాయకుల డిమాండ్

**హైదరాబాద్, సెప్టెంబరు 7, ప్రభాతవార్త:** రాష్ట్రంలో భార్యాభర్తలుగా ఉన్న ఉపాధ్యాయులను ప్రభుత్వం జిఒ 317 పేరుతో విడదీసిందని తెలంగాణ స్టేట్ స్పౌజ్ ఫోరమ్ ఆందోళన వ్యక్తం చేసింది. వెంటనే రాష్ట్రంలోని 13 జిల్లాల్లోని స్పౌజ్ టీచర్ల సమస్యలను పరిష్కరించాలని తెలంగాణ స్టేట్ స్పౌజ్ ఫోరమ్ నాయకులు డిమాండ్ చేశారు. జిఒ 317 కారణంగా భర్త ఒక జిల్లాలో.. భార్య ఒక జిల్లాలో విధులను నిర్వహించాల్సి వస్తోందని.. గత 8 నెలలుగా నరక యాతన అనుభవిస్తున్నామని ఫోరమ్ నేతలు ఆవేదన వ్యక్తం చేశారు. తమ సమస్యలను వెంటనే పరిష్కరించి తమ పిల్లలకు దూరం కాకుండా చూడాల న్నారు. స్పౌజ్ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ స్పౌజ్ బాధితులు ఉపాధ్యాయ దినోత్సవం రోజున పాఠశాల విద్య డైరెక్టర్ కార్యాలయం ముందు మౌన దీక్షను చేసినప్పటికీ సమస్య పరిష్కారం కాలేదన్నారు. జనవరిలో ఉపాధ్యాయుల జిల్లాల కేటాయింపు ప్రక్రియను ప్రభుత్వం చేపట్టిందని.. ఈ ప్రక్రియకన్నా ముందే మెమో 1655 ప్రకారం దంపతులకు వారు కోరుకున్న జిల్లాలు కేటా యించాల్సి ఉంది.. కానీ అలా జరగలేదన్నారు. సీనియారిటీని పరిగణనలోకి తీసుకొని దంపతులను వేర్వేరు జిల్లాలకు కేటాయించారని చెప్పారు. అప్పీల్ చేసుకోమని.. ఒకే జిల్లాకు కేటాయిస్తామని అధికారులు చెప్పారని.. కానీ అప్పీల్ చేసుకున్నాక 19 జిల్లాల్లో స్పౌజ్ బదలీలు చేపట్టారని.. 13 జిల్లాల్లో స్పౌజ్ బదలీలను బ్లాక్‌లిస్టులో పెట్టారని.. ఎందుకు బ్లాక్ లిస్టులో చేర్చారో చెప్పడంలేదని స్పౌజ్ బాధితులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం 1900 మంది తీవ్రమానసిక ఆందోళనలో ఉన్నారని తెలిపారు.

## రాహుల్‌గాంధీకి పదవులపై ఆశ లేదు

## దేశం కోసం పాటుపడుతున్న వ్యక్తి

### పిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్‌కుమార్‌గౌడ్

**హైదరాబాద్, సెప్టెంబరు 7, ప్రభాతవార్త:** ఎఐసిసి అగ్రనేత రాహుల్‌గాంధీ భారత్ జోడో యాత్ర కన్యాకుమారి నుంచి ప్రారంభం అయిందని, అయితే రాహుల్‌గాంధీకి పదవుల మీద ఆశ లేదని, దేశం కోసం పాటు పడుతున్న వ్యక్తి అని టిపిసిసి వర్కింగ్ ప్రసిడెంట్ మహేష్‌కుమార్‌గౌడ్ అన్నారు. బుధవారం గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. సెప్టెం బరు 7 ప్రతిష్టాత్మకం దినం అన్నారు. క్విట్ ఇండియా ఉద్యమం ప్రారంభమైన దినోత్సవం అన్నారు. భారత్ జోడో యాత్ర దేశాన్ని ఒక్కటిగా అఖండంగా ఉంచడానికి పోరాడుతున్నారన్నారు. కులాలు, మతాల పేరుతో రాజకీయాలు చేస్తున్న పార్టీలకు గుణపాఠం చెప్పాలన్నారు. కన్యాకుమారి నుంచి కశ్మీర్ వరకు విభిన్న తత్వాలు ఉన్న భారతదేశ ఒక్కటే అని చెప్పే ఉద్దేశంతో 3500 కిలోమీటర్లు నడిచే సాహసోపేతమైన యాత్ర అన్నారు. తెలంగాణలో మక్తల్ నుంచి జుక్కల్ వరకు 13 రోజులుపాటు వివిధ ప్రాంతాల్లో కొనసాగు తుందన్నారు. తెలంగాణ వచ్చిన తరువాత కూడా జిల్లాలు, ప్రాంతాల వారీగా విడగొట్టి ప్రయత్నం జరుగుతుందన్నారు. అన్ని విధాల అభివృద్ధి చేయాలని సాగే యాత్ర అన్నారు. రాహుల్‌గాంధీ ఈ రోజు రాజీవ్‌గాంధీ మరణించిన చోట నివాళులు అర్పించి మొదలవుతుందన్నారు. ప్రజలు ఈ యాత్రను మనస్ఫూర్తిగా ఆదరించాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. పార్టీలకు అతీతంగా రాహుల్ గాంధీ లౌకికతత్వాన్ని కోరుకునే నాయకులు, ప్రజలు కాంగ్రెస్ పార్టీతో కలిసి రావాలన్నారు. పొంగులేటి సుధాకర్‌రెడ్డి పరిపూర్ణమైన కాంగ్రెస్ వాదిగా కొనసాగుతారన్నారు. భారత్ జోడో యాత్రను కాంగ్రెస్ జోడో అనడం సరైంది కాదని, ఆయన ఎన్ఎస్‌యుఐ నుంచి వచ్చిన నాయకుడు అన్నారు.



## సిఎల్‌పి నేత భట్టి విక్రమార్కతో గద్దర్ భేటీ

### నూతన పార్లమెంటు భవనానికి అంబేద్కర్ పేరు పెట్టాలి

**హైదరాబాద్, సెప్టెంబరు 7, ప్రభాతవార్త:** నూతన పార్లమెంటు భవనానికి రాజ్యాంగ నిర్మాత డా.బి. ఆర్ అంబేద్కర్ పేరు పెట్టేందుకు ఒత్తిడి తీసుకుని రావాలని కోరుతూ ప్రజాయుద్ధ నౌక గద్దర్ సిఎల్‌పి నేత భట్టి విక్రమార్కను కోరారు. బుధవారం సిఎల్‌పి కార్యాలయంలో భట్టి విక్రమార్కను కలిసి వినతి పత్రం అందించారు. వర్షాకాల అసెంబ్లీ సమావేశాల్లో ప్రభుత్వం దృష్టికి తీసుకుని వచ్చి, అసెంబ్లీలో తీర్మనం జరిగే విధంగా ఒత్తిడి తేవాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ ప్రేమ్ సాగర్‌రావు, మహేష్‌రాజ్, దయానంద్, పవన్‌కుమార్, హనుమంతరావులు ఉన్నారు.

**నూతన పార్లమెంటు భవనానికి అంబేద్కర్ పేరు పెట్టాలి: మల్లు రవి**

కేంద్ర ప్రభుత్వం దేశ రాజధానిలో నూతనంగా నిర్మించిన పార్లమెంటు భవనానికి రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ పేరు పెట్టాలని పిసిసి సీనియర్ ఉపాధ్యక్షుడు మల్లు రవి అన్నారు. ఈ విషయంలో కేంద్రం సానుకూలంగా స్పందించాలన్నారు. త్వరలో నిర్వహించనున్న కానిస్టేబుల్, ఎస్సై ఉద్యోగాల అర్హత పరీక్షల్లో బిసి, ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులకు రిజర్వేషన్ల ప్రకారం మార్కులను నిర్ణయించాలని ఆయన అన్నారు.

## ఎన్‌డిఏ ఎనిమిదేళ్లలో ఒక్క వాగ్దానం పూర్తిచేయలేదు


### కాంగ్రెస్ సీనియర్ నేత విహెచ్

**హైదరాబాద్, సెప్టెంబరు 7, ప్రభాతవార్త:** కేంద్రంలోని ఎన్‌డిఏ ప్రభుత్వం ఇచ్చిన హామీలలో ఏ ఒక్క దానిని పూర్తి చేయలేదని కాంగ్రెస్ సీనియర్ నేత వి.హనుమంతరావు మండి పడ్డారు. బుధవారం గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లా డారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్‌డిఏ ఎనిమిది సంవత్స రాలలో ఏ వాగ్దానం పూర్తిచేసిందని ప్రశ్నించారు. పబ్లిక్ సెక్టార్ సంస్థలను అదానీ, అంబానీలకు అప్పగిస్తున్నారన్నారు. సిబిఐ, ఈడి దాడులతో ప్రతి పక్షాలను నిర్వీర్యం చేస్తున్నారన్నారు. రాహుల్‌గాంధీ భారత్ జోడోతో ప్రజలను ఐక్యం చేయడానికి బయలుదేరారని అన్నారు. రాహుల్‌గాంధీ తండ్రి రాజీవ్‌గాంధీ హిందూ-ముస్లిం ఐక్యత కోసం సద్భావన యాత్ర చేశారన్నారు. బిజెపి నేతలు అమిత్ షా, నడ్డా, బండి అందరూ కెసిఆర్ అవినీతి అంటారే తప్ప ఒక్క కేసు ఉండదన్నారు. తెలంగాలో భారత్ జోడో యాత్రను ఘనంగా స్వాగతించాలన్నారు.

## నర్సాపూర్-యశ్వంత్‌పూర్-నర్సాపూర్ మధ్య నాలుగు ప్రత్యేక రైళ్లు: ద.మ.రైల్వే

**హైదరాబాద్ సెప్టెంబరు 7, ప్రభాతవార్త:** నర్సాపూర్-యశ్వంత్‌పూర్-నర్సాపూర్‌ల మధ్యన నాలుగు ప్రత్యేక రైళ్లను నడిపించనున్నట్లు దక్షిణ మధ్య రైల్వే బుధవారం నాడొక ప్రకటనలో పేర్కొంది. ఈ నెల 9న నర్సాపూర్ - యశ్వంత్‌పూర్ మధ్యన ట్రైన్ నెంబర్ 07153 మధ్యాహ్నం 3.20కి బయలుదేరి మరుసటిరోజు ఉదయం 10.50కి చేరుకోనుంది. అలాగే తిరుగు ప్రయాణంగా యశ్వంత్‌పూర్ నుండి మధ్యాహ్నం 3.50కి బయలుదేరి నర్సాపూర్‌కు ఆమారునాడు ఉదయం 8.30 గంటలకు చేరుకుంటుందని దమ రైల్వే వెల్లడించింది. ఈ ప్రత్యేక రైళ్లు వివిధ స్టేషన్లలో ఆగనుంది. ముఖ్యంగా పాలకొల్లు, భీమవరం టౌన్, ఆకివీడు, కౌకలూరు, గుడివాడ, విజయవాడ, గుంటూరు, నర్సరావుపేట, దొనకొండ, మార్కాపూర్ రోడ్, నంద్యాల, డోన్, అనంతపురం, ధర్మవరం పెనుకొండ, హిందూపూర్, ఎలకొండ స్టేషన్లలో ఆగనుందని తెలిపింది. ముఖ్యంగా ఈ ట్రైన్‌లలో స్లీపర్ క్లాస్‌తో పాటు 2 ఏసి, 3 ఏసి, జనరల్, సెకెండ్ క్లాస్ కోచ్‌లు ఉంటాయని వెల్లడించింది.

# దక్షిణ తెలంగాణపై సిఎం కెసిఆర్ తీవ్రవివక్ష



నాగర్‌కర్నూల్ బహిరంగ సభలో మాట్లాడుతున్న వైఎస్ షర్మిల

- నల్లమట్టి దోపిడీతో కోట్లు గడించిన ఎమ్మెల్యే జనార్దన్‌రెడ్డి
- వైఎస్సార్ ప్రవేశపెట్టిన ప్రతి పథకం ఓ అద్భుతం
- నాగర్‌కర్నూల్ బహిరంగసభలో షర్మిల

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, సెప్టెంబరు 7, ప్రభాతవార్త:** మరణంలేని మహానేత వైఎస్సార్ అని ఆయన ఏ పథకం ప్రారంభించినా అది అద్భుతమేనని వైఎస్సార్‌టిపి అధ్యక్షురాలు షర్మిల అన్నారు. కెసిఆర్ దక్షిణ తెలంగాణ పట్ల తీవ్రవివక్ష చూపుతున్నారని, ఇక నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి దోపిడీకి కేరాఫ్‌గా మారి నల్లమట్టి జనార్దన్‌రెడ్డిగా మారారని దుయ్యబట్టారు. వైఎస్సార్‌టిపి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల నిర్వహిస్తున్న ప్రజా ప్రస్థానయాత్ర సందర్భంగా బుధవారం నాగర్‌కర్నూల్ బస్టాండ్ సెంటర్‌లో బహిరంగ సభ నిర్వహించారు. ఈ సభలో ఆమె మాట్లాడుతూ కెసిఆర్‌తోపాటు స్థానిక ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డిపై తీవ్రంగా ధ్వజమెత్తారు. తెలంగాణాలో కెసిఆర్ వైఫల్యాలతో ప్రజలుతీవ్ర ఇబ్బందులు ఎదుర్కుంటుంటే ప్రశ్నించే ప్రతిపక్షమే లేకుండా పోయిందన్నారు. కెసిఆర్ అన్ని వర్గాలను మోసం చేశాడని విమర్శించారు. ఇక స్థానిక రాజకీయాలపై మాట్లాడుతూ నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే మెడికల్ కళాశాలపేరిట దళితుల భూములను లాక్కుని వారిని రోడ్డుపై వేశారని వారికి సరైన పరిహారం ఇవ్వకుండా కుటుంబాలను మోసి చేశాడని ఆరోపిం చారు. నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యేకు దళితులు మనుషుల్లా కనిపించడంలేదని అన్నారు. మెడికల్ కళాశాల భూనిర్వాసిత దళితులు పోరాటం చేస్తే వారికి అండగా తెలంగాణా వైఎస్సార్ పార్టీ ఉంటుందని హామీ ఇచ్చారు. మీ ఎమ్మెల్యే ఎవరని ప్రజలను ప్రశ్నించిన ఆమెకు మర్రిజనార్దన్‌రెడ్డి అంటూ ప్రజలనుండి సమాధానం వచ్చింది. ప్రతిగా షర్మిల స్పందిస్తూ ఆయన పేరు మర్రి జనార్దన్ రెడ్డికాదు నల్లమట్టి జనార్దన్‌రెడ్డి అన్నారు. పాలమూరు రంగారెడ్డికి నల్లమట్టి సరఫరా చేసి కోట్లు గడించారని, నాగర్‌కర్నూల్ ట్యాంక్‌బండ్ కేసరి సముద్రం పనుల్లోకూడా నల్లమట్టి జనార్దన్‌రెడ్డి చేతివాటం చూపా రన్నారు. మార్కెట్‌యార్డ్ తరలింపులో డబ్బులు దండుకున్నారని, అవినీతికి కేరాఫ్‌గా నల్లమట్టి జనార్దన్‌రెడ్డి మారారన్నారు. నియోజకవర్గంలోని ఐదు మండలాల్లో ఒక్కో గ్రామాన్ని దత్తత తీసుకుని ఎలాంటి అభివృద్ధి చేయలేదన్నారు. కెసిఆర్ 55ఏండ్లవారికి పింఛన్లు ఇవ్వాలంటే నల్లమట్టి జనార్దన్‌రెడ్డి మాత్రం తన అనుచరులకు నలభై ఏండ్లకే పింఛన్లు ఇప్పించుకున్న ఘనుడ న్నారు. ఈ విషయం బయటపడేసరికి ఆయనకు ముఖం ఎక్కడ పెట్టుకోవాలో తెలియడం లేదన్నారు. ఇలాంటి అవినీతిపరులు మనకు ఎమ్మెల్యేలుగా అవసరమా అంటూ ప్రశ్నించారు. దొంగ చేతికి తాళాలు ఇచ్చినట్లు టిఆర్ఎస్‌కు అధికారం ఇస్తే రాష్ట్రంలో కెసిఆర్ నాగర్‌కర్నూల్‌లో నల్లమట్టి జనార్దన్‌రెడ్డి ప్రజల సొత్తు దోచుకుంటున్నారని దుయ్యబట్టారు.



హైదరాబాద్‌లో కొత్తగా అందుబాటులోకి వచ్చిన మొబైల్ షి టాయ్‌లెట్లను ప్రారంభించిన బల్దియా కమిషనర్ లోకేష్ కుమార్, సిటీ కొత్వాల్ ఆనంద్. చిత్రంలో షీ బృందాల అదనపు డిసిపి శిరీషా రాఘవేంద్ర తదితరులు

## జంట నగరాల్లో మహిళల కోసం మొబైల్ షి టాయ్‌లెట్ల ఏర్పాటు

**హైదరాబాద్, సెప్టెంబరు 7, ప్రభాతవార్త:** జంట నగరాలు, శివారు ప్రాంతాలలో మహిళల కోసం కొత్తగా 12 మొబైల్ షీ టాయ్‌లెట్లు అందుబాటులోకి వచ్చాయి. వీటిని హైదరాబాద్‌లో జరిగిన ఓ కార్యక్రమంలో బల్దియా కమిషనర్ లోకేష్ కుమార్, సిటీ కొత్వాల్ ఆనంద్‌లు లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా బల్దియా కమిషనర్ లోకేష్ కుమార్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో సేఫ్ సిటీ ప్రాజెక్ట్‌లో భాగంగా వీటిని ఏర్పాటు చేసినట్టు తెలిపారు. బల్దియా పరిధిలో రద్దీగా వుండే ప్రాంతాలలో 24 గంటల పాటు ఈ మొబైల్ టాయ్‌లెట్లు మహిళల అవసరాలను తీరుస్తాయని, ఈ మొబైల్ టాయ్‌లెట్లను ఉచితంగా వాడుకునేందుకు అవకాశం వుందని ఆయన తెలిపారు. ప్రతీ మొబైల్ టాయ్‌లెట్‌లో వెయ్యి లీటర్ల నీరు వుంటుందని, నలుగురు మహిళలు ఏకకాలంలో వీటిని ఉపయోగించుకునే విధంగా వీటిని నిర్మించడం జరిగిందని ఆయన వెల్లడించారు. ఈ కార్యక్రమంలో సిసిఎస్ జాయింట్ సిపి గజారావు భూపాల్, సెంట్రల్ జోన్ డిసిపి రాజేష్ చంద్ర, షీ బృందాల, భరోసా కేంద్రం అదనపు డిసిపి శిరీషా రాఘవేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## ఉర్దూ, పర్షియన్ భాషల పరిరక్షణకు చర్యలు

**మంత్రి కెటిఆర్ సమక్షంలో ఇరాన్, ఇండియా మధ్య ఒప్పందం**

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, సెప్టెంబరు 7:** భారత్, ఇరాన్ మధ్య ఉమ్మడి వారసత్వం అయిన ఉర్దూ, పర్షియన్ భాషలతో పాటు చారిత్రక మాన్యుస్క్రిప్ట్‌ల మరమ్మతు, పరిరక్షణ, డిజిటలైజేషన్ వంటి అంశాలపై బుధవారం ఒక అవగాహనా ఒప్పందం కుదిరింది. ఐటీ, పరిశ్రమల మంత్రి కల్వకుంట్ల తారక రామారావు సమక్షంలో హెచ్ఈ ఇస్లామిక్ రిపబ్లిక్ ఆఫ్ ఇరాన్ రాయబారి డాక్టర్ అలీ చెగెని ఈ ఎంఒయుని అందుకున్నారు. స్టేట్ ఆర్కైవ్స్ అండ్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్, తెలంగాణ ప్రభుత్వం నూర్ మైక్రోఫిల్మ్ ఇంటర్నేషనల్ సెంటర్, ఇరాన్ కల్చరల్ హౌస్, ఇండియాలోని ఇరాన్ ఎంబసీ, ఢిల్లీ మధ్య దీనికి సంబంధించిన ఒప్పందం ఉండనుంది. ఈ చొరవ లక్షలాది పత్రాలకు జీవం పోస్తుందని, భవిష్యత్ తరాలకు తెలంగాణకు సంబంధించిన గొప్ప వారసత్వం, చారిత్రక అంశాలను తెలియజేసేలా ఉంటుందని మంత్రి కెటిఆర్ అన్నారు. ఎంఒయు కార్యక్రమంలో ఐటీ, పరిశ్రమల ముఖ్య కార్యదర్శి జయేష్ రంజన్, స్టేట్ ఆర్కైవ్స్ అండ్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ డైరెక్టర్ డాక్టర్ జరీనా పర్వీన్, డాక్టర్ మెహదీ ఖాజే పిరి, ప్రత్యేక కార్యదర్శి డాక్టర్ ఐ.విష్ణువర్ధన్‌రెడ్డి పాల్గొన్నారు.

## మళ్లీ ముంచెత్తిన వాన

≫ కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం జిల్లాల్లో అతి భారీ వర్షాలు, ఆదిలాబాద్, కుమ్రంభీం ఆసిఫాబాద్, నిర్మల్, నిజామాబాద్, ఖమ్మం, నల్లగొండ, సూర్యపేట, మహబూబాబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్, మల్కాజ్‌గిరి, నాగర్‌కర్నూల్‌లో అక్కడక్కడ భారీ వర్షాలు కురుస్తాయని వివరించింది. మరికొన్ని జిల్లాల్లో ఉరుములు, మెరుపులు, గంటకు 30-40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీస్తాయని చెప్పింది. 10న మంచిర్యాల, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, కామారెడ్డి జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు... ఆదిలాబాద్, కుమ్రంభీం ఆసిఫాబాద్, నిర్మల్, యాదాద్రి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, సంగారెడ్డి, మెదక్ జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ వెల్లడించింది. ఈ మేరకు ఎల్లో, ఆరెంజ్ అలెర్ట్ జారీ చేసింది.

హైదరాబాద్ నగర వ్యాప్తంగా రెండు రోజులుగా భారీ వర్షం కురుస్తున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో మూసీ నదికి వరద పోటెత్తింది. ఈ నేపథ్యంలో మూసారాంబాగ్ బ్రిడ్జి వద్ద మూసీ ఉధృతంగా ప్రవహిస్తోంది. వరద నీటితో మూసారాంబాగ్‌లో బ్రిడ్జి మునిగిపోయింది. బ్రిడ్జిపై నుంచి వరద నీరు ప్రవహిస్తుండటంతో రాకపోకలు నిలిచిపోయాయి. ట్రాఫిక్‌ను వేరే మార్గాల్లో మళ్లించారు.

ముసారంబాగ్ బ్రిడ్జిని మూసివేయడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇక చాదర్‌ఘాట్ బ్రిడ్జి నుంచి నల్లగొండ ఎక్స్ రోడ్డు వరకు భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. వాహనాలు నెమ్మదిగా కదులుతున్నాయి. అవసరమైతేనే బయటకు రావాలని నగర వాసులకు పోలీసులు సూచిస్తున్నారు. మెహిదీపట్నం, గోషామహల్, మంగల్‌హాట్, ఆసిఫ్‌నగర్, జియాగూడ, పురానాపూల్, బహదూర్‌పురా, ఫలక్‌నామా, చంద్రాయణగుట్ట, అఫ్జల్‌గంజ్, లక్డీకాపూల్, నాంపల్లి, పంజాగుట్ట, అమీర్‌పేట, ఖైరతాబాద్, బంజారాహిల్స్, జూబ్లీహిల్స్, హైటెక్‌సిటీ, మాదాపూర్, కొండాపూర్, సికింద్రాబాద్, కవాకట్‌పల్లి, బాలానగర్, బోయిన్‌పల్లి, శేరిలింగంపల్లి, చిలకలగూడ, తిరుమలగిరి, మారేడుపల్లి, ప్యాట్నీ సెంటర్, బేగంపేట్, సోమాజిగూడ, రాంనగర్, తార్నాక, ఓయు, అంబర్‌పేట్, దిల్‌సుఖ్‌నగర్, ఎల్బీనగర్, మలక్‌పేటతో పాటు పలు ప్రాంతాల్లో వాన దంచికొట్టింది.

# జంట నగరాల్లో మళ్లీ భారీ వర్షం.. అనేకచోట్ల ట్రాఫిక్ జామ్‌లు

**పలుచోట్ల కుండపోత.. మరో మూడు రోజులపాటు వర్షాలు**

**హైదరాబాద్, సెప్టెంబరు 7, ప్రభాతవార్త:** జంట నగరాలలో వరుసగా రెండవరోజు కుండపోత వర్షం పడింది. దాదాపు మూడు వారాల తరువాత మంగళవారం నా డు జంట నగరాలతో పాటు శివార్లలోని అనేకచోట్ల భారీ వర్షం కురవడం తెలిసిందే. బుధవారం ఉదయం కొంతసేపు ఎండలు కాసినా మధ్యాహ్నం తరువాత వాతావర ణం ఒక్కసారిగా మారిపోయి ఏకధాటిగా అనేక ప్రాంతాలలో కుండపోత వర్షం పడడంతో రహదారులతో పాటు లోతట్టు ప్రాంతాలు జలమయంకాగా రోడ్లపై ఎక్కడిక క్కడ ట్రాఫిక్ జాంలు ఏర్పడింది. బంగాళాఖాతంలో ఏర్పడ్డ ఉపరితల ఆవర్తనం కారణంగా మంగళవారం నుంచి తెలంగాణలోని పలుచోట్ల వానలు పడుతుండగా బుధ వారం కూడా ఇది కొనసాగింది. ఈ వానలు వచ్చే మూడు రోజుల పాటు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరించింది.

హైదరాబాద్ మహా నగరం భారీవర్షం ధాటికి మరోసారి తడిసి ముద్దయ్యింది. ఈ ఏడాది వర్షాకాలం మొదలయ్యాక నగరంలోని అనేక ప్రాంతాలలో వేరు వేరు స మయాలలో వర్షాలు కురవడం తెలిసిందే. అయితే బుధవారం నాడు దీనికి భిన్నంగా నగర మంతటా గంటన్నరకు పైగా వర్షం దంచి కొట్టింది. నెల రోజుల వరకు వా న లు రాష్ట్రంలో వరుసగా కురవగా మూడు వారాలుగా ఎండలు దంచికొట్టడం విదితమే.

ఈ ఎండల ధాటికి ప్రజలు విలవిలలాడుతున్న తరుణంలో మంగళవారం ఒ క్కసారిగా వానలు కురవడంతో వాతావరణం చల్లబడింది. బుధవారం విషయానికి వస్తే ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు ఎండలు కాయగా మధ్యాహ్నం మూడున్న ర గంటల తరువాత ఆకాశంలో ఒక్కసారిగా మబ్బులు కమ్ముకుని నాలుగు గంటల సమయంలో అనేకచోట్ల చీకటిలా మారి భారీ వర్షం ముంచెత్తింది. దీని తరువా త భారీ వర్షం కొన్నిచోట్ల గంట వరకు ఇంకొన్ని చోట్ల గంటన్నరకు పైగా కురిసింది. వర్షం ధాటికి సిటీ రహదారులన్నీ చెరువులను తలపించాయి. దీని కారణంగా అనేకచో ట్ల లోతట ్ట ప్రాంతాలు నీట మునగగా పల్లపు ప్రాంతాల్లో వరదనీరు ముంచెత్తి ఇళ్లను ముంచేశాయి. సాయంత్రం వేళ అందరు కార్యాలయాల నుంచి ఇళ్లకు వెళ్లే సమ యంలో దాదాపు అన్ని ప్రాంతాలలో భారీ వర్షం కురవడంతో రహదారులపై వర్షం నీరు చేరి వాహనాలు ఎక్కడి కక్కడ నిలిచి పోవడంతో ట్రాఫిక్ స్తంభించింది. భారీ వర్షం ధాటికీ హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ పరిధుల్లోని అనేకచోట్ల ట్రాఫిక్ వ్యవస్థ అస్తవ్యస్థంగా మారింది. నగరంలోని ప్రధాన రహదారులతో పాటు ఇతర మా ర్గాలలోనూ వరదనీరు చేరడంతో వాహనాలు గంటల తరబడి నిలుచుండి పోవాల్సి వచ్చింది. మంగళ వారం కూడా దాదాపు ఇటువంటి పరిస్థితులే తలెత్తగా బుధవారం కూడా ఇది పునరావృత్తమయ్యింది. ట్రాఫిక్ జాంలను పరిష్కరించేందుకు పోలీసులు రోడ్లపైనే వుండి వాహనాలను ఇతర ప్రాంతాల మీదుగా మళ్లించారు. రహదారులపై నిలిచిపోయిన వాన నీటిని తొలగించేందుకు వాటర్ వర్క్స్, బల్దియా అధికారులు రంగంలో దిగి పరిస్థితిని కొంతమేర చక్కదిద్దారు.

**మరో మూడు రోజులపాటు భారీ వర్షాలు**

ఇదిలావుండగా బంగాళాఖాతంలో ఏర్పడ్డ ఉపరితల ఆవర్తనం కారణంగా వచ్చే మూడు రోజుల పాటు జంట నగరాలు, శివారు ప్రా తాలు, రాష్ట్రంలోని మరికొన్ని చోట్ల భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ పేర్కొంది. ఈ నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా వుండాలని ఆ విభాగం అధికారులు హెచ్చరించారు.

# నీట్, జెఇఇ, సియుఇటి ప్రవేశపరీక్షలను విలీనం చేసే ప్రతిపాదన లేదు

**● కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెల్లడి**




**న్యూఢిల్లీ, సెప్టెంబరు 7:** నీట్, జెఇఇ, సియుఇటి వంటి జాతీయస్థాయి ప్రవేశపరీక్షలను విలీనం చేసే ప్రతిపాదనేదీ లేదని కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెల్లడించారు. రాజస్థాన్‌లోని కోట శిక్షణా కేంద్రంలో విద్యార్థులతో మాట్లాడుతూ ఈ విషయం వెల్లడించారు. కేంద్ర విశ్వవిద్యాలయాల్లో ప్రవేశాల కోసం ఈ యేడాది నుంచి మొదలుపెట్టిన సియుఇటిలోకే నీట్, జెఇఇ మెయిన్‌ను విలీనం చేయాలని యోచిస్తున్నట్లు యుజిసి ఛైర్మన్ ఎం.జగదీష్‌కుమార్ ఇటీవల చెప్పారు. ప్రస్తుతం ఈ మూడు పరీక్షలను ఎన్‌టిఎ నిర్వహిస్తోంది. మూడు వేర్వేరు పరీక్షలను ఒకే పరీక్ష కిందికి తెస్తే ఎన్‌టిఎ దాన్ని మరింత సమర్థంగా నిర్వహించడానికి వీలవుతుంది. విద్యార్థులు ఒకే పరీక్ష రాసి తమకు వచ్చిన మార్కుల ఆధారంగా ఏదో ఒక కోర్సును ఎంచుకోవడానికి వీలవుతుంది. అందుకే ఈ కొత్త విధానాన్ని తీసుకురావాలని యోచిస్తున్నాం అని ఆయన తెలిపారు. ఈ అంశంపై సంబంధిత భాగస్వాములతో చర్చించి ఏకాభిప్రాయానికి రావడానికి ఒక కమిటీ ఏర్పాటు చేయబోతున్నామని చెప్పారు. అయితే ఈ తరహా నిర్ణయాలను తొందరపడి తీసుకోకూడదని ఓ మీడియా సంస్థతో మాట్లాడుతూ అన్నారు. దీంతో ఈ నిర్ణయంపై విద్యార్థి, ఉపాధ్యాయ సంఘాలు ఒకింత ఆందోళనకు గురయ్యాయి. ఈ క్రమంలోనే విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాని నుంచి స్పందన వచ్చింది. ప్రస్తుతానికి విలీన ప్రతిపాదన ఏదీ లేదని, ఎలాంటి ఒత్తిడి లేకుండా పరీక్షలు సిద్ధం కావాలని కేంద్రమంత్రి భరోసా ఇచ్చారు.

# ఇంజినీరింగ్ ఫీజులపై మరోసారి కాలేజీ యాజమాన్యాలతో చర్చలు

- జూలైలో టిఎఎఫ్ఆర్‌సి ఆమోదించిన ఫీజుల్లో మార్పులు
- వారంలో మార్పుల అనంతరం ఫీజులపై ఉత్తర్వులు

**హైదరాబాద్, సెప్టెంబరు 7, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రైవేటు ఇంజనీరింగ్ కాలేజీల్లో ఫీజుల పెంపుపై విద్యార్థులు, తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్న నేపథ్యంలో.. కాలేజీ యాజమాన్యాలతో మరోసారి చర్చించిన అనంతరం ఫీజులను నిర్ణయించాలని ప్రభుత్వం భావిస్తోంది. ఇందుకు సంబంధించి టీఏఎఫ్ఆర్‌సీ ఒకటి, రెండు రోజుల్లో ఇప్పటికే ఫీజుల నేపథ్యంలో కాలేజీ యాజమాన్యాలతో జులైలో ముఖాముఖి నిర్ణయించిన ఫీజులను కాకుండా వాటిలో మార్పులు చేయడం కోసం మరోసారి కాలేజీ యాజమాన్యాలతో చర్చలు జరపనున్నారు. ఇందుకు సంబంధించి వారం రోజుల్లో పనులు పూర్తి చేయాలని భావిస్తున్నట్టు తెలుస్తోంది. ఇప్పటికే ఎంసెట్ ఇంజనీరింగ్ కౌన్సెలింగ్‌లో భాగంగా మొదటి విడత సీట్ల కేటాయింపు కూడా చేపట్టారు. అయితే ఫీజుల విషయంలో హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చిన నేపథ్యంలో మరోసారి చర్చలు జరిపి ఫీజులను నిర్ణయించనున్నారు. మొదటి చర్చలు జరిపిన సందర్భంలో గత రెండేళ్లుగా కరోనా పరిస్థితులు ఉన్న నేపథ్యంలో 2022-25 బ్లాక్ పిరియడ్‌కు సంబంధించి కాలేజీలకు ఫీజులను టీఏఎఫ్ఆర్‌సీ నిర్ణయించింది. అయితే ఈ ఏడాది 2022-23 విద్యా సంవత్సరంలో ఫీజులను పెంచకుండా ఉండాలని ప్రభుత్వానికి సిఫారసు చేసింది. అయితే ఇందుకు కాలేజీ యాజమాన్యాలు అంగీకరించకుండా.. తమకు ఫీజులను పెంచాలని కోర్టును ఆశ్రయించడంతో టీఏఎఫ్ఆర్‌సీ అంగీకరించిన ఫీజులను వసూలు చేసుకోవడానికి కాలేజీలకు అనుమతి ఇస్తూ హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చిన విషయం తెలిసిందే. వాటి మూలంగా ఫీజులు పెరగాల్సి ఉంది. కాబట్టి అంతగా ఫీజులను పెంచకుండా మొత్తం బ్లాక్ పరియడ్‌కు వర్తింప చేసేలా ఫీజులను మరోసారి కాలేజీ యాజమాన్యాలతో చర్చించి నిర్ణయం తీసుకోవాలని టీఏఎఫ్ఆర్‌సీ నిర్ణయించింది. వారం రోజుల్లో ఇందుకు సంబంధించిన ప్రక్రియను పూర్తి చేసి ప్రభుత్వానికి ప్రతిపాదనలను పంపించే అవకాశం ఉంది. ఈ సారి టీఏఎఫ్ఆర్‌సీ పంపిన ఫీజులనే ఆమోదిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులను ఇచ్చే అవకాశం ఉంది. మొత్తంగా ఎంసెట్ ఇంజనీరింగ్ రెండో విడత సీట్ల కేటాయింపు కంటే ముందుగానే ఫీజులను ఫైనల్ చేసి ఉత్తర్వులను ఇచ్చే యోచనలో ప్రభుత్వం ఉన్నట్టు తెలుస్తోంది.

# లీజుకు రైల్వే స్థలాలు

**కేంద్ర కేబినెట్ తాజా నిర్ణయం!**

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 7:** ప్రధానమంత్రి నరేంద్రమోడీ నేతృత్వంలో బుధవారం భేటీ అయిన కేంద్ర కేబినెట్ ఓ కీలక నిర్ణయాన్ని తీసుకుంది. భారతీయ రైల్వేలకు చెందిన స్థలాలను లీజుకు ఇచ్చే విషయంపై కేంద్ర కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇస్తూ నిర్ణయం తీసుకుంది. ఇప్పటిదాకా రైల్వే స్థలాలను లీజుకు ఇచ్చే అవకాశమే లేకపోగా తాజాగా ఈ స్థలాలను ప్రైవేట్ వ్యక్తులు లీజుకు తీసుకునే వెసులుబాటు లభించింది. పిఎం గతి శక్తి యోజనకు నిధులు సమకూర్చుకునేందుకు రైల్వే స్థలాలను లీజుకు ఇవ్వాలని కేంద్ర కేబినెట్ నిర్ణయించింది. ఇక పిఎం శ్రీపేరిట సర్కారీ స్కూళ్ల మెరుగుదలకు ప్రధాని మోడీ ప్రకటించిన నూతన పథకానికి కూడా కేంద్ర మంత్రివర్గం ఆమోద ముద్ర వేసింది. రానున్న అయిదేళ్లలో 14 వేల స్కూళ్లను రూ.23 వేల కోట్లతో అభివృద్ధి చేయాలని మంత్రవర్గం తీర్మానించింది. ఈ పథకం ద్వారా దేశవ్యాప్తంగా 18 లక్షల మంది విద్యార్థులకు లబ్ధి చేకూరనుందని కేబినెట్ తెలిపింది.



## విద్వేష రాజకీయాలే నా తండ్రిని బలి తీసుకున్నాయ్

**నా మాతృభూమిని విద్వేషాలకు బలి కానీయను**

**శ్రీపెరంబుదూరులో రాహుల్‌గాంధీ ఉద్వేగం**

**కన్యాకుమారి, సెప్టెంబరు 7:** విభజన, విద్వేషరాజకీయాలకే తన తండ్రి మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీని కోల్పోయానని, మరోసారి ఈ విద్వేషరాజకీయాలకు నా మాతృభూమిని బలికానీయబోనని ఎఐసిసి మాజీ అధ్యక్షుడు రాహుల్‌గాంధీ పేర్కొన్నారు. కాంగ్రెస పార్టీప్రతిష్టాత్మకంగా ప్రారంభించతలపెట్టిన భారత్‌జోడో యాత్రను ప్రారంభించేందుకు కాంగ్రెస్ అగ్రనాయకత్వం కన్యాకుమారికి చేరుకున్న సంగతి తెలిసిందే. జోడోయాత్ర ప్రారంభానికి ముందు తన తండ్రి వీరమరణం పాలయిన శ్రీపెరంబుదూరులోని రాజీవ్ స్మృతిస్థల్‌ను సందర్శించి రాజీవ్‌గాంధీకి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్వేషరాజకీయాలే తన తండ్రిని బలితీసుకున్నాయన్నారు. తండ్రి స్మృతిస్థల్‌ను సందర్శించిన తర్వాత రాహుల్‌గాంధీ ప్రేమ అభిమానాలు విద్వేషాన్ని జయిస్తాయని, భయాన్ని ఆశ ఓడిస్తుందని ఈ రెండింటినీ మనం అధిగమించగలమని రాహుల్ తన ట్విట్టర్‌లో పోస్టుచేసారు. కాంగ్రెస్ పార్టీకి చెందిన సీనియర్ నాయకులుందరూ రాహుల్‌తోపాటు స్మృతిస్థల్‌కు వెళ్లారు. స్మారకం వద్ద కొంతసేపు గడిపారు. రాజీవ్‌గాంధీని ఎల్‌టిటిఇ ఉగ్రవాదులు మానవబాంబుతో హతమార్చినసమయంలో చనిపోయిన వారి కుటుంబాలను కూడా రాహుల్ పరామర్శించారు. తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకెస్టాలిన్ జాతీయ పతాకాన్ని ఎఐసిసి మాజీ అద్యక్షుడు రాహుల్ గాంధీకి అందచేయడం ద్వారా ఈ యాత్రను ప్రారంభిస్తారు.

## సాగర్ ఎడమకాల్వకట్టకు గండి

**నీటమునిగిన వేల ఎకరాల పంటలు**

**సమీప గ్రామాల్లోకి చేరిన నీరు**

**పరిస్థితిని సమీక్షించిన కలెక్టర్**

**సూర్యాపేట, సెప్టెంబరు 7, ప్రభాతవార్త:** నల్లగొండ జిల్లాలో నాగార్జున సాగర్ ఎడమకాల్వకట్టకు గండి పడి వేల ఎరాలు నీటమునిగింది. 10 గ్రామాల్లోకి నీరు చేరింది. నిడమనూర మండలంలోని వేంపాడు సమీపంలోని 32.10వ కిలో మీటర్ వద్దర ఎడమకాల్వకట్టకు గండి పడింది బుధవారం సాయంత్రం 4.30 గంటలకు కట్ట తెగిపోగా.. స్థానికులు గంట అనంతరం గుర్తించి అధికారులకు సమాచారం అందించారు. అప్పటికే జరగాల్సినా నష్టం జరగిపోయింది. నిడమనూరు పరిధిలో కాల్వకట్ట అంచులో ఉన్న గుంటుకగూడెం, నర్సింహులగూడెం, నిడమనూరు, బండకపురం పరిసర ప్రాంతాల్లోకి నీరు చేరాయి. సురక్షిత ప్రాంతానికి హాస్టల్ బాలికలు ఎడమ కాల్వకట్టకు గండి పడిన అనంతరం నిడమనూరు వరకు నీరు చేరుతుండటంతో అధికారుల అప్రమత్తం అయ్యారు. హాస్టల్ ఉన్న దాదాపు 87 మంది విద్యార్థినులను స్థానిక బాలాజీ ఫంక్షన్ హాల్ కు తరలించారు. అనంతరం స్థానికుల నాయకుల సహాయంతో వారికి అల్పహారాన్ని ఏర్పాటు చేశారు. కాల్వకట్టకు గండి పడిన విషయం తెలియగానే కలెక్టర్ వినయ్ కుమార్ రెడ్డి నిడమనూరుకు చేరుకున్నారు. నీరు చేరుతున్న గ్రామాలను పరిశీలించి, పరిస్థితిని సమీక్షించారు. ఫంక్షన్ హాల్ ఉన్న విద్యార్థులను మోడల్ స్కూల్ హాస్టల్‌కు తరలించారు.

## సిపిఎస్ విధానం అమలులో సాంకేతిక ఇబ్బందులు

**ఎపి విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ**

**సచివాలయం సెప్టెంబరు 7, ప్రభాతవార్త:** పాత ఫించన్ విధానంతో సాంకేతిక ఇబ్బందులు ఉన్నాయని ఆ కారణంగానే రాష్ట్ర ప్రభుత్వం గ్యారంటీ పెన్షన్ స్కీం అమలు చేసి ఉద్యోగులకు మేలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం యోచిస్తుందని రాష్ట్ర ఉన్నత విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ తెలిపారు. మంగళవారం కేబినెట్ భేటి అనంతరం విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సీపీఎస్ రద్దుపై హామీ ఇచ్చిన మాట వాస్తవమేనని అయితే ఆర్థిక పరమైన ఇబ్బందులు, సాంకేతిక ఇబ్బందులు ఉన్నతాధికారుల బృందం పరిశీలించి జీపీఎస్ సూచించారని తెలిపారు. ఇప్పటివరకు పెన్షన్ స్కీమ్‌లో లేని ఉద్యోగులందరికీ న్యాయం జరిగేలా రూపొందించనట్టు తెలిపారు. దీనిపై ఉద్యోగ సంఘాలు కనీసం చర్చించేందుకు కూడా రాకపోవడం సీపీఎస్‌లోని ఉద్యోగులపై ఏ మాత్రం ప్రేమ లేదనేది అర్థం అవుతుందన్నారు. సీపీఎస్ రద్దు చేసే డిమాండ్‌లో 2004కు ముందు ఉన్న ఉద్యోగస్తులు ఉంటున్నారని ఇది సరైన విధానం కాదన్నారు. సీపీఎస్‌కు నోచుకొని ఉద్యోగులు రాష్ట్రంలో ఎక్కువగా ఉన్నారని వారిందరికి మేలు జరిగేలా రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న చర్యలకు కొన్ని ఉద్యోగ సంఘాలు అడ్డుపడడం జరుగుతుందన్నారు.

## అంగరంగ వైభవంగా కాణిపాకం రథోత్సవం



**కాణిపాకం, సెప్టెంబర్ 7 ప్రభాతవార్త:** కాణిపాకం దేవస్థానంలో జరుగుతున్న స్వామివారి బ్రహ్మోత్సవాలలో భాగంగా మంగళవారం స్వామివారికి రథోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. ఈమేరకు ఉదయం దేవస్థానం వారిచే అర్చకస్వాములు స్వామివారి మూలవిరాట్‌కు ప్రత్యేక అభిషేకాలను నిర్వహించి ధూపదీప నైవేద్యాలను సమర్పించిన అనంతరం భక్తులకు దర్శనం కల్పించారు. అలాగే ఉభయదారులు వరుస ఉభయం తీసుకురాగా సిద్ధి బుద్ధి సమేత గణనాధుని ఉత్సవమూర్తులను అలంకార మండపంలో వుంచి అలంకరించి ప్రత్యేకపూజలు నిర్వహించారు. అనంతరం ఉత్సవమూర్తులను మంగళ వాయిద్యాల నడుమ ఆలయం నుండి తీసుకువచ్చి రథంపై ప్రతిష్ఠించి శాస్త్రోక్తంగా స్వామి అమ్మవార్లకు అర్చకస్వాములు ప్రత్యేకపూజలు నిర్వహించిన అనంతరం మంగళవాయిద్యాలు, అశేషంగా తరలివచ్చిన భక్తజనం గణేష్ నామస్మరణల నడుమ కొంత దూరం లాగి వదిలిపెట్టారు. ఈసందర్భంగా రథంపై భక్తులు బొరుగులు, మిరియాలు, ఉప్పు చల్లి మొక్కులను తీర్చుకున్నారు. తిరిగి మధ్యాహ్నం 3.25 గంటలకు జోరున వర్షం కురుస్తున్నా ఉభయదారులు ఉభయం తీసుకురాగా రథానికి అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించగా.... పదాతి దళాలు, విచిత్ర వేషధారణలు, కోలాటాలు, చెక్కభజనలు, లంబాడి నృత్యాలు వంటి పలు రకాల సాంస్కృతిక కార్యక్రమాల ప్రదర్శనలు భక్తుల గణేష్ నామస్మరణలు మిన్నంటుతుండగా స్వామివారు రథంపై కాణిపాకం పురవీదుల్లో ఊరేగుతూ భక్తులకు దర్శనమిచ్చారు. రథోత్సవాన్ని తిలకించడానికి వివిధ ప్రాంతాలనుండి తరలి వచ్చిన అశేష భక్తజనంతో కాణిపాకం పురవీధులన్ని కిక్కిరిశాయి. రథోత్సవం సందర్భంగా ప్రఖ్యాత కళాకారులచే ప్రదర్శించిన వివిధ రకాల సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను విశేషంగా అలరించాయి.

# గాలిలో కలుస్తున్న విద్యార్థుల ప్రాణాలు

≫ గుర్తించి యాజమాన్యానికి తెలియచేయగానే, లాడ్జ్‌యాజమాన్యం స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వడంతో వారు సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని స్థానికప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. రాజస్థాన్ రాష్ట్రంలోని జోద్‌పూర్‌కు చెందిన కమల్ కపూర్ కుమారుడు మోగా కపూర్ ఈనెల 1, సంగారెడ్డి పోతిరెడ్డిపల్లి చౌరస్తాలోని ఆద్యలాడ్జ్‌లో మూడు నెలల పాటు ఉండటానికి మాట్లాడుకొని దానికి సంబందించిన మొత్తంను అడ్వాన్సుగా చెల్లించినట్లు పోలీసులు తెలిపారు. యాజమాన్యం ఆతనికి లాడ్జ్‌లోని 116 నెంబర్ గదిని ఆతనికి కెటాయించారు. ఆద్దెకు ఉంటున్నప్పటినుండి రోజు ఉదయం 8.30గంటలకు బయటకు వెళ్లి, సాయంత్రం 6గంటలకు గదికి వచ్చేవాడని పోలీసులు తెలిపారు. ఈనెల 6న విద్యార్థి మోగా కపూర్ బయటకు వెళ్ళకుండా గదిలోనే ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. బుదవారం తెల్లవారు జామున 3గంటల సమయంలో లాడ్జ్ సెక్యూరిటి గార్డు మృతి చెంది ఉన్న యువకుని మృతదేహన్ని గుర్తించి యాజమాన్యంకు తెలియజేయగా, వారు పోలీసులకు సమాచరం ఇవ్వడంతో పోలీసులు విచారణ చేపట్టారు. మృతుని తల్లితండ్రులు రాజాస్తాన్ నుండి రవాడానికి ఆలస్యం ఆవుతుందనే ఉద్యేశ్యంతో వారి సమీప బందువుల సమక్షంలోనే శవపరీక్షలు జరిపారు

**వారం రోజుల వ్యవధిలో ఇద్దరు విద్యార్థుల ఆత్మహాత్యలు**

దేశంలోనే టాప్ ఐఐటిలో ఒకటిగా పేరు గాంచిన ఐఐటి హైదరాబాద్‌కు చెందిన విధ్యార్థులు వారం రోజుల వ్యవధిలో ఆత్మహత్యలకు పాల్పడటం విధ్యార్థుల తల్లి తండ్రులలో అందోళనకు గురి చేస్తోంది. విధ్యార్థుల ఆత్మహత్యలకు గల కారణాలు కూడ వెలుగులోనికి రవాడంలేదు. దేశంలోనే పేరు పోందిన ఐఐటిలో ఇలాంటి ఘటనలు చోటు చేసుకోవడం ఐఐటికి ఇప్పటి వరకు ఉన్న పేరుప్రఖ్యాతలు మచ్చతెచ్చే విధంగా ఉన్నాయని పలువురు విద్యావంతులు పేర్కొంటున్నారు. ఈనెల 31న, కర్నూలు జిల్లాకు చెందిన రాహుల్ అనే విద్యార్థి హాస్టల్‌లోని 107గదిలో తన మంచానికి నైలాన్ తాడుతో ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఇతని ఆత్మహత్యకు గల కారాణాలు, ఆది ఆత్మహత్యనేనా అనే విషయాలు తెలియక ముందే , బుదువారం మరో విధ్యార్థి మోగా కపూర్ ఆనే విద్యార్థి సంగారెడ్డి చౌరాస్తాలోని ఆద్య లాడ్జ్‌లో ఆద్దెకు ఉంటూ దానిపైనుండే దూకి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ ఆత్మహత్యలకు కాణాలు ఏంటనేది తేల్చాల్సి బాద్యత స్థానిక పోలీసులపై ఉంది.

**కాగజ్‌నగర్‌లో..**

కుమ్రం భీం జిల్లా ప్రతినిధి ,ప్రభాతవార్త : కాగజ్‌నగర్ పట్టణంలోని కేజీబివిలో 8వ తరగతి చదువుతున్న నగోసె ఐశ్వర్య(13) అనే బాలిక మృతి కుమ్రం భీం జిల్లాలో కలకలం రేపింది. కాగజ్‌నగర్ మండలంలోని అంకుసాపూర్ గ్రామానికి చెందిన నగోసె శంకర్-నీలాబాయి దంపతులకు నలుగురు కుమార్తెలు కాగా మృతిచెందిన బాలికల మొదటి సంతానం. తమ బిడ్డ ఆరోగ్యం పట్ల పాఠశాల యాజమాన్యం తమకు ఎలాంటి సమాచారం ఇవ్వలేదని యాజమాన్యం నిర్లక్ష్యం కారణంగానే తమ బిడ్డ చనిపోయిందని తల్లిదండ్రులు తమకు న్యాయం చేయాలంటూ మృతదేహంతో విద్యాలయం ముందు ఆందోళన చేపట్టారు. వీరికి మద్దతు తెలుపుతూ విద్యార్థి సంఘాల నాయకులు, పలు పార్టీలకు చెందిన నాయకులు ఈ ఘటనకు బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవాలని కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. బాధిత కుటుంబానికి రూ. 25లక్షల పరిహారం, ఇంట్లో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని బీజేపి జిల్లా అధ్యక్షుడు డాక్టర్ కొత్తపల్లి శ్రీనివాస్, నియోజక వర్గ నాయకుడు డాక్టర్ పాల్వాయి హరీష్‌బాబు, బీఎస్పి నియోజకవర్గ నాయకుడు అర్షద్ హుస్సేన్ డిమాండ్ చేశారు. సంఘటనా స్థలానికి జిల్లా అదనపు కలెక్టర్ రాజేశం చేరుకుని కుటుంబ సభ్యులకు తక్షణ సహాయంగా రూ. 50వేల నగదును అందించారు. అంతే గాకుండా కుటుంబంలో ఒకరికి ఉద్యోగం కల్పిస్తామని పరిహారం కింద రూ. 15లక్షల సహాయం కోసం ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపినట్లు తెలిపారు. విద్యార్థి మృతికి కారకులైన కస్తూర్బా గాంధీ విద్యాలయం ఎస్ఓ స్వప్న, ఏఎన్ఎం భారతి, డ్యూటీలో ఉన్న టీచర్ శ్రీలతలను సస్పెండ్ చేశారు. దీంతో కుటింభీకులు ఆందోళన విరమించారు. కాగా జిల్లాలో గత 13 రోజుల నుండి విద్యార్థుల మరణాలు కొనసాగుతూనే ఉన్నాయి. పెంచికల్‌పేట్ మండలంలోని ఎల్లూర్ ఆశ్రమోన్నత పాఠశాల విద్యార్థి ఆలం రాజేష్ పదో తరగతి విద్యార్థి, తిర్యాణి ఆశ్రమ పాఠశాలలోని 5వ తరగతి విద్యార్థి టేకం రమేష్, ఆసిఫాబాద్‌లో డిగ్రీ చదువుతున్న లావుడె సంగీత, సిర్పూర్‌లో 5వ తరగతి చదువుతున్న అశ్విని, అలాగే ఈ రోజు 8వ తరగతి విద్యార్థి ఐశ్వర్య వీరంతా ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లోనే చదువుతూ మృతిచెందారు. వీరి మృతికి సిబ్బంది నిర్లక్ష్యమే కారణమంటు కుటింభీకులు ఆరోపిస్తున్నారు. వరుస విద్యార్థుల మరణాలతో హాస్టల్‌లలో ఎప్పుడు ఏం జరుగుతుందో అనే భయంతో విద్యార్థులు గడపాల్సిన దుస్థితి నెలకొంది. తల్లిదండ్రుల్లోనూ తమ పిల్లల పట్ల ఆందోళన పెరుగుతుంది. ఫలితంగా ఈ రోజు పాఠశాలలోని విద్యార్థులు సెలవు పత్రాలు ఇచ్చి కళాశాల నుండి చాలా మంది వెళ్లిపోయారు. ఇలాగే కొనసాగితే హాస్టళ్లలో విద్యార్థులు ఉండే పరిస్థితి ఉండదు. కావున జిల్లాలోని అన్ని ఆశ్రమ పాఠశాలలు, కేజిబివిలు , గురుకుల పాఠశాలల్లో విద్యార్థుల ఆరోగ్యం పట్ల సరైన శ్రద్ధ వహించాలని తల్లిదండ్రులు కోరారు.

# మంచి అనుభూతి నిచ్చే స్వాతిముత్యం





గణేష్ హీరోగా సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై యువ నిర్మాత సూర్యదేవర నాగవంశీ నిర్మిస్తున్న చిత్రం స్వాతిముత్యం.. ఈచిత్రంలో వర్ష బొల్లమ్మ హీరోయిన్‌గా నటిస్తోంది.. లక్ష్మణ్ కె.కృష్ణ ఈచిత్రంతో దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. ఈచిత్రానికి సంబంధించి పెళ్లి నేపథ్యంలో గీతం బుధవారం విడుదలైంది.. హీరో గణేష్ నాయిక వర్ష బొల్లమ్మతోపాటు రావు రమేష్, వెన్నెల కిశోర్ గోపరాజు రమణ, ప్రగతి, సురేఖావాణి తదితరులు ఈవీడియో చిత్రంలో కన్పించారు. మహతి స్వరసాగర్ సంగీతం అందించారు.. ఈ పాట ప్రేక్షకులను ఎంతగానో అలరిస్తోంది.. డుం..డుం..డుం.. మోగింది మేళం..అంటూ మొదలయ్యే ఈపాట సందర్భాన్ని దర్శకుడు చాలా అద్భుతంగా తెరకెక్కించారు.. ఇది కథానాయకుడు, నాయికల నిశ్చితార్థం జరిగే సందర్భంలో సాగే పాట.. ఈ పాటను రికార్డు చేశారు. సాగర్‌గారు చిన్నపిల్లలతో ఈ పాట పల్లవిని పాడించటంతో ఈ పాటకు మరింత అందం చేకూరింది.. ఈపాటను గీతరచయిత కెకె రచించారు. దర్శకుడు లక్ష్మణ్ మాట్లాడుతూ,, చిత్ర కథాంశం ప్రకారం హీరో,హీరోయిన్ల పెళ్లి గీత మన్నారు. ప్రేక్షకుడు కూడా సహజంగా అనుభూతి చెందేలా చిత్రీకరించటం జరిగిందన్నారు.. దసరా శుభాకాంక్షలతో స్వాతిముత్యం అక్టోబర్5న ప్రేక్షకుల ముందుకు రాబోతోందని నిర్మాత సూర్యదేవర నాగవంశీ తెలిపారు.

# ఆ ఆనందాన్ని ఏమని చెప్పగలను...




కన్నడ ముద్దుగుమ్మ రష్మిక మందన్నా.. పుష్ప బ్లాక్‌బస్టర్ హిట్ తర్వాత కెరీర్‌లో దూసుకుపోతోంది..బాలీవుడ్‌లోనూ ప్రవేశించింది..పలు ప్రాజెక్టులు చేస్తూ ఆకట్టుకుంటోంది.. తన తొలి బాలీవుడ్ మూవీ 'మిషన్ మజ్నూ'. ఈచిత్రంలో సిద్ధార్థ్ మల్హోత్రా హీరోగా నటించారు. ఇండో-పాక్ నేపథ్యంలో సీక్రెట్ మిషన్‌లో రూపొందించారు.అయితే షూటింగ్ పూర్తయినప్పటికీ ఆమె నటించిన 'గుడ్‌బై' ముందుగా రాబోతోంది. తాజాగా ఈచిత్రం ట్రైలర్‌ను విడుదల చేశారు. అక్టోబర్ 7న ఈచిత్రం విడుదల కానుంది. ఇదిలా ఉండా, ఐకాన్‌స్టార్ అల్లు అర్జున్ బ్లాక్‌బస్టర్ మూవీ పుష్పకు సీక్వెల్‌గా పుష్ప2 షూటింగ్ త్వరలోపట్టాలెక్కనుంది.. రెగ్యులర్ షూటింగ్ ఈనెలలోనే ప్రారంభం కానుంది. ఈనేపథ్యంలో ఆమె మీడియాతో ముచ్చటించింది.. ఒకే సమయంలో ఇద్దరు 'ఎ' (అమితాబ్ బచ్చన్, అల్లు అర్జున్)లతో కలిసి వర్క్‌చేయటం ఎలా ఉందని అడిగినప్రశ్నకు ఆమె స్పందించింది. కలల్లో విహరిస్తున్నట్టుగా ఉందని ,అది అల్లు అర్జున్‌గారితో మాత్రమే చెప్పగలనని, పుష్ప2 త్వరలోనే ప్రారంభం కానుందని తెలిపింది.. పుష్ప2 ప్రారంభం కానున్న తరుణంలోనే అమితాబ్ బచ్చన్ సార్‌తో కలిసి నటించిన గుడ్‌బై మూవీ ట్రైలర్‌నుప్రేక్షకులతో పంచుకున్న ఆనందాన్ని ఏమని చెప్పగలను..అంటూ ఆనందం వ్యక్తంచేసింది..

# నిజంగానే 'కొత్త కొత్తగా'...

ఫన్‌ఫుల్ ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై అజయ్, వీర్తి వఘాని హీరోహీరోయిన్లుగా నటించిన చిత్రం 'కొత్తకొత్తగా.' హనుమాన్ వాసంశెట్టి దర్శకత్వం వహించారు. మురళీధర్‌రెడ్డి ముక్కర నిర్మిస్తున్నారు. యూత్‌ఫుల్ ఎంటర్‌టైనర్‌గా ఈచిత్రం రూపొందుతోంది.. బిజి గోవిందరాజు సమర్పిస్తున్నారు. ఈచిత్రం సెప్టెంబర్ 9న ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.. ఈ నేపథ్యంలో ప్రీరిలీజ్ ఈవెంట్‌ను ఘనంగా నిర్వహించారు. దర్శకులు మారుతి, త్రినాధరావు నక్కిన,



గోపీనాథ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.. మారుతి మాట్లాడుతూ, చిన్న సినిమా సూపర్‌హిట్ కొట్టాలనుకునేవాళ్లలోతాను ఒకడిని అని అననఆనరు. నన్ను ఈస్థాయిలోకి తెచ్చింది చిన్నసినిమాలే అన్నారు. నిర్మాత గోవిందరాజుకు సినిమాపట్ల ప్యాషన్ ఉందన్నారు.. ఈసినిమా పాటలు ఇంత సక్సెస్ కావటానికి కారణం అయనే అన్నారు.. చిన్న సినిమా బాగుంటే అన్ని విభాగాలు బాగుంటాయన్నారు. చిన్న సినిమా మధ్యతరగతి కుటుంబం లాంటి దన్నారు. ఈసినిమా పెద్ద విజయం సాధిస్తుందనే నమ్మకం ఉందన్నారు. కార్యక్రమంలో త్రినాధరావు నక్కిన, గోపీనాథ్‌రెడ్డి, ఎస్కెఎన్. అజయ్, వీర్తి వఘాని, దర్శకుడు హనుమాన్, గోవిందరాజు, సోహెల్, శేఖర్‌చంద్ర, అనంతశ్రీరామ్, వెంకట్, లావణ్య, వాసు, కాసర్ల శ్యామ్ తదితరులు ప్రసంగించారు.

# 'మిస్టర్ కింగ్' నుంచి 'నేనెరగని దారేదో'

ప్రముఖ మహిళా దర్శకుడు,. గిన్నిస్ బుక్ రికార్డు గ్రహీత దివంగత విజయనిర్మల మనుమడు శరత్‌కుమార్ హీరోగా పరిచయం అవుతున్నారు. సీనియర్ నరేశ్ అల్లుడు శరణ్‌కుమార్ హీరోగా మిస్టర్ కింగ్ చిత్రం తెరకెక్కుతోంది.. ఈచిత్రాన్ని హన్విక క్రియేషన్స్ పతాకంపై బిఎన్‌రావు




నిర్మిస్తున్నారు. శశిధర్ చావలి దర్శకత్వం వహిస్తున్నారు.. మణిశర్మ సంగీతం అందిస్తున్నారు. ఈచిత్రం నుంచి నేనెరగని దారేదో.. పాటను యూనిట్ విడుదలచేసింది.. యూత్‌ఫుల్ మెలోడీ నెంబర్‌గా ఈ పాటను అద్భుతంగా మణిశర్మ స్వరపరిచారు.. హారిక నారాయణ్ ఆలపించారు.. ఈపాటకు కదలి అందించిన సాహిత్యం ఆకట్టుకుంది.. లవ్లీ మెలోడీగా ఆకట్టుకున్న పాట ఇన్‌స్టెంట్ హిట్‌గా నిలిచింది.. ఈచిత్రం షూటింగ్‌పూర్తిచేసుకుని పోస్ట్‌ప్రొడక్షన్ పనులు జరుపుకుంటోంది..

# సాయిధన్సిక ప్రధాన పాత్రలో 'దక్షిణ'



కబాలి ఫేం సాయిధన్సిక ప్రధానపాత్రలో రూపొందుతున్న చిత్రం 'దక్షిణ'. లేడీ ఓరియెంటెడ్ సస్పెన్స్ థ్రిల్లర్‌గా రూపొందుతోంది.. ఓషో తులసీరామ్ దర్శకత్వం వహిస్తున్నారు.. ఈచిత్రాన్ని కల్ట్ కాన్సెప్ట్స్ పతాకంపై అశోక్ షిండే నిర్మిస్తున్నారు. బుధవారం పూజా కార్యక్రమాలతో ఈచిత్రం ప్రారంభమైంది.. రెగ్యులర్ షూటింగ్ సైతం స్టార్ట్‌చేశారు. హైదరాబాద్‌లోని నరసింహారెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో ఈచిత్రంపూజా కార్యక్రమాలు ఘనంగా జరిగాయి.. ముఖ్యఅతిథిగా ప్రముఖ నిర్మాత వంశీకృష్ణ తొలి సన్నివేశానికి కెమెరా స్విచ్ఛాన్ చేశారు.. ప్రణతి, శ్వేతాభావన క్లాప్ ఇచ్చారు.. ఈచిత్ర నిర్మాత అశోక్ షిండే మాట్లాడారు. సాయిధన్సిక, ఓషో తులసీరామ్ కలయికలో సినిమా చేయటం చాలా సంతోషంగా ఉందన్నారు. మూడు షెడ్యూల్స్‌లో చిత్రీకరణ పూర్తిచేయటానికి సన్నాహాలు చేశామని అన్నారు. తొలి షెడ్యూల్ ప్రారంభమైందని, హైదరాబాద్‌లో ఈనెల 24 వరకు జరుగుతుందన్నారు. రెండో షెడ్యూల్ గోవాలో అక్టోబర్ 6 వరకు ప్లాన్‌చేసినట్టు తెలిపారు. మూడో షెడ్యూల్ హైదరాబాద్‌లో నవంబర్ 1 నుంచి 10 వరకు ఉంటుందన్నారు. దీంతో సినిమా మొత్తం పూర్తవుతుందని తెలిపారు. ఇతర వివరాలను త్వరలో వెల్లడిస్తామని తెలిపారు.

# ఏరంగంలో ఉన్నా సినిమా ఇండస్ట్రీని వదిలి వెళ్లను..



యాభై ఏళ్ల జీవన ప్రయాణంలో దాదాపు 30 ఏళ్ల పాటు సినీరంగంలో కొనసాగుతూ వస్తున్నానని ప్రముఖ నిర్మాత నట్టి కుమార్ అన్నారు. గురువారం తన 50వ పుట్టిన రోజు సందర్భంగా బుధవారం తననివాసంలో ఆయన మీడియాతో మాట్లాడారు. కుటుంబ సభ్యులతో కలిస బర్త్‌డే కేక్ కట్ చేశారు.. ఈసందర్భంగా పలు విషయాలను ఆయన ప్రస్తావించారు. 30 ఏళ్లకు పైగా సినీ పరిశ్రమలో కొనసాగిన నేను ఇతర వ్యాపార రంగాల్లోకి ప్రవేశిస్తున్న ప్పటికీ ఎట్టి పరిస్థితుల్లో సినిమా రంగాన్ని వదిలిపెట్టను అన్నారు. ఇక్కడ ఉంటూనే అనేక ప్రయోగాలు చేయాలనుకుం టున్నానని అన్నారు.. ఇటీవల కొందరు నిర్మాతలు ఏకాభిప్రాయంతో ప్రేక్షకులు థియేటర్లకు రావటం లేదని, తమ సమస్యలను పరిష్కరించుకునేందుకు బంద్‌కు పిలుపునిచ్చారన్నారు. అది సరికాదని ఆయన స్పష్టం చేశారు. దీనివల్ల చిన్ననిర్మాతలు, కార్మికులు మొదలుకొని పెద్దనిర్మాతలు సైతం చాలా నష్టపోయారని అన్నారు. అసలు ఈ బంద్ ఎందుకు చేశారో ఎవ్వరికీ అర్థం కాలేదని విమర్శించారు. థియేటర్లకు ప్రేక్షకులు రాకపోవటం అనేది ఎప్పటికీ ఉండదని, టిక్కెట్ల రేట్లు తగ్గించటంతో పాటు మంచి కంటెంట్ ఉంటే పాత సినిమాలను సైతం ఆదరిస్తారని ఇటీవల విడుదలైన అగ్రహీరోల, ఒకప్పటి బ్లాక్ బస్టర్ సినిమాలు రీరిలీజ్‌న సందర్భంగా మరోసారి నిరూపించాయని అన్నారు. అలాగే ఇటీవల విడుదలై ఘన విజయం సాధించిన చిత్రాలన్నీ కంటెంట్‌ను నమ్ముకుని హిట్ సాధించినవే కావటం గమనార్హం అన్నారు.. నేను కూడ అదే నమ్మకంతో గతంలో విడుదలై ఓ మోస్తరు విజయం సొంతం చేసుకున్న ధనుష్, శృతిహాసన్‌నటించిన తెలుగులో త్రీ (3), తమిళంలో కొలవెరి చిత్రాన్ని అప్పట్లో మేమే విడుదల చేయటం జరిఇందన్నారు. అప్పట్లో ధనుష్‌కు అంతా పాపులారిటీ లేనందున పెద్దగా ఆడలేదు అన్నారు.. ఇపుడు అదే చిత్రాన్ని రెండు తెలుగు రాష్ట్రాల్లో విడుదల చేస్తున్నామని తెలిపారు.. నిర్మాతలు, హీరోలు అందరూ కంటెంట్‌ను నమ్ముకుని సినిమాలు తీయాలని నా అభిప్రాయం అన్నారు.. ఇక నా ఈ పుట్టినరోజు సందర్భంగా కొన్ని కొత్త ప్రాజెక్టులుచేపట్టబోతున్నానని, మీడియా రంగంలోకి అడుగుపెడుతున్నట్టు తెలిపారు. నట్టీస్ ప్యూర్‌విలేజ్ ప్రొడక్టుల ప్రాజెక్టును చేపట్టనున్నట్టు తెలిపారు. మా సంస్థ నుంచి మంచి సినిమాలు వస్తూనే ఉంటాయన్నారు. సినిమా కార్మికులకు అండగా ఉండేందుకు తెలుగు ఫిలిం ఛాంబర్ ఎన్నికల్లో పోటీచేయన్నుట్టు ఆయన తెలిపారు.

# డిఫరెంట్ ఎక్స్‌పీరియన్స్ ఇస్తుంది...



ఆర్యహీరోగా నటించిన తాజా చిత్రం 'కెప్టెన్'.. ఐశ్వర్యలక్ష్మి, సిమ్రాన్, హరీష్ ఉత్తమన్, కావ్యశెట్టి, గోకుల్ నాథ్ ఇతర తారాగణం. శక్తి సౌందర్ రాజన్ దర్శకత్వం వహించారు.. థింక్ స్టూడియోస్ అసోసియేషన్‌తో నిర్మాణ సంస్థ ది స్నో పీపుల్ పతాకంపై ఆర్య నిర్మించారు. తెలుగులో ఈసినిమాను శ్రేష్ట్ మూవీస్ ద్వారా సుధాకర్‌రెడ్డి విడుదల చేస్తు న్నారు. సెప్టెంబర్ 8న ఈసినిమా ప్రేక్షకుల మందుకు వస్తోందన్నారు. ఈసందర్భంగా ప్రీరిలీజ్ ఈవెంట్ నిర్వహించారు. హీరో ఆర్య మాట్లాడుతూ తెలుగు నా తొలిసినిమా వరుడు అన్నారు. అందులో అల్లు అర్జున్‌గారితో నటించినట్టు తెలిపారు. డిఫరెంట్ ఫిల్మ్‌చేయాలని అనుకుం టానని, ప్రేక్షకులు కూడ డిఫరెంట్ ఫిల్మ్స్‌ను చూడటానికి ఇష్టపడుతున్నారని అన్నారు.. ఇది చాలా స్పెషల్ ఫిల్మ్ అని అన్నారు. పాటలతోపాటు అద్భుతమైన నేపథ్య సంగీతం ఉంటుం దన్నారు. సుదాకర్‌రెడ్డి మాట్లాడుతూ, తెలుగు ప్రేక్షకులు ఇవాళ కోరకునే అన్నిఅంశాలు ఇందులో ఉంటాయన్నారు.. నిర్మాత రాజ్‌కుమార్ మాట్లాడుతూ, కథల ఎంపికలో ఆర్యకు గొప్ప అభిరుచి ఉందన్నారు. ఈసారి ఆయన సైన్స్‌ఫిక్షన్ ఎంపిక చేసుకున్నారని అన్నారు.. కార్యక్రమంలో గీత రచయిత రామజోగయ్యశాస్త్రి, దర్శకుడు సుబ్బు మాట్లాడారు. మాళికా అవినాష్, గోకుల్ ఆనంద్, భరత్‌రాజ్, ఆదిత్యమీనన్, సురేష్ మీనన్ తదితరులు నటించారు.

# సస్పెన్స్, థ్రిల్లర్ , మిస్టరీ అంశాలు

ఎస్ఎస్ఎస్ ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై నివాస్ శిష్టు, సారా అచార్ జంటగా రూపొందుతున్న చిత్రం 'రహస్య'.. శివశ్రీ మీగడ దర్శకత్వం వహిస్తున్నారు.. గౌతమి ఎస్ ఈచిత్రాన్ని నిర్మించారు. ఇప్పటికే ఈసినిమా నుంచి విడుదలైన ఫస్ట్‌లుక్ పోస్టర్‌కు, గ్లిమ్స్‌కు , పాటలకు, టీజర్‌కు మంచి స్పందన వచ్చింది. ఈనెల 9న ప్రేక్షకుల ముందుకు ఈచిత్రం రాబోతోంది.. ఈసందర్భంగా హీరో నివాస్ శిష్టు మీడియాతో మాట్లాడారు. మాది వైజాగ్ వద్ద పాలకొండ చిన్నతనం నుంచి సినిమా అంటే ఇష్టం.. అయితే నాకు యాక్టింగ్ చేయాలనే డ్రీమ్ ఉన్నా సరైన దారి దొరకలేదు.. నిట్‌లో నా చదువు అయన తర్వాత నా ఫ్రెండ్ హెల్ప్‌తో కెనడా వెళ్లి అక్కడ సెటిల్ అయిన తనకు పాండమిక్ టైంలో థ్రిల్లర్ నేపథ్యంలోని రహస్య కథ నా దగ్గరకు రావటం జరిగింది. ఇది నా మొదటి చిత్రం ఇక్కడ చాలా మంది నటులు ఉన్నా ఇలాంటి మంచి సినిమాలో హీరోగా విశ్వతేజ అనే పాత్రలో ఎన్ఐఎ అధికారిగా నటించటం చాలా అదృష్టంగా భావిస్తున్నాను.. లక్కీగా ఈ అవకాశం రావటంతో ఇండియాకు రావటం జరిగింది..నేను నటనలో ఎలాంటి ట్రైనింగ్ తీసుకోలేదు.. టీం అంతా ఫుల్ సపోర్ట్ చేయటంతో నాకు నటన ఈజీ అయ్యింది.. ఇద్దరి ఐపిఎస్ ఆఫీసర్స్ వర్క్ చేసే సమంలో వారి మధ్యఎలాంటి ఇగోస్ ఉంటాయి. అలాగే వారు ఒక కేసును ఛేజ్ చేసే క్రమంలో వారి మధ్య ఎలాంటి క్లోజ్ నెస్ పెరుగుతుది ఇంకొకటి ఛేజింగ్ మిస్టరీ ఇలా ఈసినిమాలోరెండు వేరియేషన్స్ చూపించటం జరిగింది.. ఈసినిమా స్క్రిప్టును గురుచరణ్ చాలా అద్భుతంగా రాశారు.. ఆడియెన్స్ ఈ సినిమాకు కనెక్ట్ అయ్యేలా ఉంటుంది.. అలాగే మంచి సాంగ్స్ ఉంటాయి.. సునీల్ కశ్యప్ అద్భుతమైన బ్యాగ్రౌండ్ స్కోర్ అందించారు.. థ్రిల్లర్ నేపథ్యంలో రూపొదుతున్న ఈసినిమాలో డిఫరెంట్ కోణాలను టచ్ చేస్తూ సస్పెన్స్, థ్రిల్లర్ మిస్టరీని కథను దర్శకుడు అనుకున్నట్టేబాగా తీశారు. డాన్స్ మాస్టర్ చంద్ర కిరణ్ హీరో, హీరోయిన్స్ తోచాలా బాగా డాన్స్ చేయించారు.. తెలుగు అప్‌కమింగ్ హీరోయిన్ సారా చాలా చక్కని నటన కనబర్చింది..ఈనెల 9న ప్రేక్షకుల ముందుకు ఈచిత్రం రాబోతోంది.. అందరూ మనస్ఫూర్తిగా ఆశీర్వదిస్తారని కోరుకుంటున్నాను..



# 'ఆడియెన్స్‌కు కచ్చితంగా సంతృప్తి'



ఆర్.విజయ్‌కుమార్ సమర్పణలో విఘ్నేశ్వర ఎంటర్‌టైన్‌మెంట్ పతాకంపై అరుణ్ విజయ్, పల్లక్ లల్వాని , కాళీ వెంకట్, ఆర్ఎస్ఆర్, మనోహర్ కెఎస్‌జి వెంకటేష్, మరుమలార్చి భారతి నటీనటులుగా టిఎన్ఆర్ కుమారవేలన్ దర్శకత్వంలో తమిళంలో ఆర్.విజయ్ కుమార్ నిర్మించిన చిత్రం 'సినం' తెలుగులో ఆక్రోశం పేరుతో సిహెచ్ సతీష్‌కుమార్, శ్రీమతి జగన్మో హిని కొలాబిరేషన్‌తో ఈచిత్రాన్ని విడుదల చేస్తున్నారు. ఈసినిమాకు షబీర్ తబరే ఆలం సంగీతం అందించారు.. అన్ని కార్యక్రమాలు పూర్తిచేసుకుని త్వరలో ఈచిత్రాన్ని విడుదల చేయటానికి సన్నాహాలు చేస్తున్నారు. చిత్ర నిర్మాతలు మాట్లాడుతూ, తెలుగు ప్రేక్షకులు ఎపుడూ ఎమోషన్ సినిమాను బాగా ఇష్ట పడతారని , అందుకే ఇంతకు ముందు మా బ్యానర్‌లో మంచి కమర్షియల్ కంటెంట్ తో వచ్చిన ఏనుగు చిత్రం తెలుగు ప్రేక్షకుల ఆధరాభిమానులను పొందిందన్నారు.. నిర్మాతగా కాకుండా ఒక ప్రేక్షకుడిగా తమిళ సినై ట్రైలర్‌ను చూసి ఆశ్చర్యపోయానని అన్నారు. వెంటనే ఈచిత్రాన్ని తెలుగు ప్రేక్షకులకు అందించాలని అపుడే నిర్ణయించుకున్నట్టు తెలిపారు. ఈసినిమా చూసి బయటకు వచ్చిన ప్రేక్షకుడు నవరసాలు కలగలిపిన చిత్రాన్ని చూశానని సంతృప్తిని కచ్చితంగా పొందుతారన్నారు.

# ఓటిటిలోకి రాబోతోంది..



దుల్కర్ సల్మాన్, మృణాళి ఠాకూర్ హీరోహీరోయిన్లుగా నటించిన చిత్రం 'సీతారామం'. హనురాఘవపూడి దర్శకత్వం వహించారు. ఈచిత్రానికి అద్భుతమైన ప్రశంసలు దక్కిన విషయం తెలిసిందే.. అంతేకాదు బాక్సాఫీసు వద్ద మంచి వసూళ్లు రాబట్టింది..ఈచిత్రం స్ట్రీమింగ్ హక్కులను ప్రముఖ ఓటిటి అమెజాన్ ప్రైమ్ వీడియో పొందింది. ఈచిత్రం సెప్టెంబర్ 9న వీక్షించటానికి అందుబాటులో ఉంటుంది.వైజయంతీ మూవీస్ బ్యానర్ నిర్మించిన ఈచిత్రంలో రష్మిక మందన్న, సుమంత్, తరుణ్‌భాస్కర్ నటించారు.

**కోడి దివ్య ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై హీరో కిరణ్ అబ్బవరం , సంజన ఆనంద్, సిద్ధార్థ్‌మీనన్ తదితరులు నటించిన చిత్రం నేను మీకు బాగా కావాల్సిన వాడిని'... ప్రముఖ దర్శకుడు శ్రీధర్ గాదె దర్శకత్వం వహించారు. దివంగత దర్శకుడు కోడి రామకృష్ణ కుమార్తె కోడి దివ్య దీప్తి నిర్మిస్తున్నారు.. మెలోడీ బ్రహ్మ మణిశర్మ సంగీతం అందిస్తున్నారు.. ఈనెల 16న ప్రేక్షకుల ముందుకు రాబోతున్న సందర్భంగా ఈచిత్రంలో లీడ్‌రోల్‌లో నటించిన ప్రముఖ కొరియోగ్రాఫర్ బాబా భాస్కర్ మీడియాతో మాట్లాడారు. ఆయన మాటల్లోనే..**

# అదృష్టంగా భావిస్తున్నా:



కొరియోగ్రాఫర్, డ్యాన్సర్, యాక్టర్ ,...ఇలా ఏదైనా సరే నాకు సినిమానే జీవితం.. సినిమానే నా డ్రీమ్.. ఈ సినిమాలో హీరోకి స్నేహితుడుగా కీలక పాత్రలో నటించా.. ఆయనతో పని చేయటం చాలా సులువుగా ఉంది.. తను అందరితో బాగా కలిసి పోతాడు.. చిత్ర దర్శకుడు శ్రీధర్‌కు కథ విషయంలో మంచి స్పష్టత ఉంది.. ఈసినిమా కోసం చాలా హార్డ్‌వర్క్‌చేశాను.. ఎంతో మందికి లైఫ్ ఇచ్చిన కోడి రామకృష్ణ బ్యానర్‌లో నటించటం చాలా హ్యాపీగా ఉంది.. ఈసినిమాలో నటిస్తూనే లాయర్ పాప సాంగ్‌కు కొరియోగ్రఫీ చేశాను.. ఈ పాటకు ప్రేక్షకుల నుంచి మంచి స్పందన వచ్చింది. నాకు కొరియోగ్రఫీ, యాక్టింగ్ అనేవాటిని వేరుగా చూడకుండా రెండూ సేమ్ అని భావిస్తాను.. అయితే నాకు ఎవరు ఏ అవకాశం ఇచ్చినా చేస్తాను.. చివరికి చిన్న క్యారెక్టర్ అయినా చేయ్యాలనే కోరిక ఉంది.. నేను ఒక సినిమా డైరెక్షన్ చేశాను.. ఆ తర్వాత కూడ డైరెక్షన్ చేయాలనిచాలా కథలు సెలక్ట్ చేసుకుంటున్నాను.. టైమ్ సెట్ అయితే వెంటనే సినిమా చేస్తాను. కొరియోగ్రాఫర్‌గా రాష్ట్ర, జాతీయ పురస్కారాలు అందుకోవాలనేది నా కోరిక.. దాని కోసం చాలా కష్టడ్డాను.. ఇకపై కూడ కష్టపడతాను.. మంచి కంటెంట్‌తో వస్తున్న ఈసినిమాను ఫ్యామిలీ అందరూ వచ్చి చూసేలా ఉంటుంది. ఈసినిమా తర్వాత తెలుగులో నీలకంఠంగారు చేసే సినిమాలో మంచి క్యారెక్టర్‌లో చేయబోతున్నాను.. తమిళంలో ఒక సినిమాకు కొరియోగ్రఫీ చేస్తున్నాను ఈ నెల 16న ప్రేక్షకుల ముందుకు వస్తున్న ఈచిత్రం బిగ్‌హిట్ అవ్వాలి..



# ఆకులతో చెప్పులు.. పెంకులతో పాత్రలు ..

**ఆకులతో చెప్పులు, కోడిగుడ్డు గుల్లలతో వంటపాత్రలు.. వినడానికి వింతగా ఉందా? 'ఉంటే ఉండనివ్వండి.. నేను మాత్రం వృథా నుంచి అద్భుతాలు చేస్తా' అంటున్న మిధుషి ఉత్పత్తులకు విదేశాల్లోనూ డిమాండ్ పెరుగుతోంది.**

సముద్ర ఒడ్డున దొరికే గులకరాళ్లు, ఎండిపోయిన పూలు, రాలిన ఆకులు ఇలాంటివి మనకి వృథాగానే అనిపిస్తాయి కానీ మిధుషికి మాత్రం కాదు. అందుకే చిన్నతనంలో వాటిని అందమైన కళారూపాలుగా మలిచి తన గదిని అలంకరించుకొనేది. పెద్దయ్యాక కూడా ఆ అలవాటుపోలేదు సరికదా.. దాన్నే కెరియర్‌గా మలచుకొనేంత బలంగా మారింది. తన కలని నిజం చేసుకొనేందుకు లండన్ ఆర్ట్స్ యూనివర్సిటీలోని సెంట్రల్ సెయింట్ మార్టిన్స్ కాలేజీలో.. ఇండస్ట్రియల్ డిజైనర్‌గా శిక్షణ తీసుకుంది. ప్రొఫెసర్లతో కలిసి పర్యావరణహిత ఉత్పత్తులపై ఎన్నో ప్రయోగాలు చేసింది. 2020లో నెదర్లాండ్స్‌లో.. ఒక ప్రాజెక్ట్‌ని ప్రారంభించి స్కూల్ పిల్లలకు వృథా నుంచి అద్భుతాలు చేయడం ఎలానో నేర్పించింది. స్వస్థలం ఢిల్లీకి తిరిగొచ్చి తన ఆలోచనలని ఆచరణలో పెట్టేందుకు 'వైఈఎల్ఎమ్' అనే సంస్థని ప్రారంభించింది. 'మన చుట్టూ ఉన్న సహజ వనరులు ఎప్పటికీ ఇలానే ఉంటాయి అనుకొంటే పొరపాటు. అవి నిండుకొనే సమయం అసన్నమవుతోంది. అందుకే చేతిలో ఉన్న వనరులనే పునిర్వనియాగం చేయడం ఎలానో నేర్చుకోవాలి. అలా ఆలోచించనప్పుడు నా దృష్టి కోడిగుడ్డు గుల్లలు, ఈకలపై పడింది. ఒక రకం సముద్రనాచుని బయోబైండర్ (జిగురు)గా వాడి కాంక్రీట్ కంటే బలమైన పదార్థాన్ని గుల్లలతో తయారుచేశా. ఇది బలమైనదేకాదు.. తేలిగ్గానూ ఉంటుంది. భూమిలో వేగంగా కలిసిపోయి ఎటువంటి వ్యర్థాలు మిగల్చదు. ఒక కోడి ఈకలతో తేలికపాటి పర్నిచర్‌ని తయారు చేసేందుకు అవసరం అయిన బయోప్లాస్టిక్‌ని రూపొందించాను. వీటితో చేసిన ఉత్పత్తులని చైనాలో గ్వాంగ్జౌలో జరిగిన సస్టెయినబుల్ డిజైన్ మెటీరియల్ మ్యూజియమ్‌లోనూ, మిలాన్ డిజైన్ వీక్, లండన్ డిజైన్ ఫెస్టివల్‌లోనూ ప్రదర్శించాక వాటికి ఆర్డర్లు రావడం మొదలయ్యింది. ముఖ్యంగా గుల్లలతో చేసిన వంటపాత్రలకి ఆదరణ ఎక్కువయ్యింది. ఇందుకు కావాల్సిన మెటీరియల్ కోసం హోటల్లు, ఫుడ్‌స్టాల్స్‌ని ఆశ్రయించేదాన్ని. వాళ్లు ఇచ్చిన కోడిగుడ్డు గుల్లలు వాసన రాకుండా మొదట శుభ్రం చేయాలి. ఆ తర్వాత ప్రాసెసింగ్ ఉంటుంది. మొదట్లో ఈ మెటీరియల్ సేకరణ కోసం చాలా కష్టపడ్డా.. తర్వాత ఢిల్లీలో ఎగ్ ఫ్లేక్స్ అమ్మేందుకు ప్రత్యేకించి దుకాణం ఉందని తెలిసి సంతోషించాను' అంటున్న మిధుషి కొత్తకొత్త డిజైన్లతో ఎగ్‌వేర్ వంట పాత్రలని రూపొందిస్తూ వినియోగదారులని ఆకట్టుకుంటోంది. తన మరో ఆవిష్కరణ.. 'హాసీరూ' ఇవి ఆకులతో చేసిన చెప్పులు. అయితే వీటిని మిధుషి తల్లి సాక్షి కొచ్చార్ రూపొందించారు. పోకచెక్కల ఆకులతో రూపొందించిన ఈ పాదరక్షలకు కొద్ది కాలంలోనే గిరాకీ భారీగా పెరిగిపోయింది. వేల జతలు అమ్ముతున్నారు. జత రూ.500 'ఏ వస్త్రదారణకయినా అతికినట్టుగా అందిరిపోవడం, తేలిగ్గా ఉండటం, ముఖ్యంగా నడిచినప్పుడు పాదాలపై ఒత్తిడి లేకపోవడం వంటి సదుపాయాలు ఉండటంతో ఎక్కువమంది ఇష్టపడుతున్నారు. అమెరికా, ఐరోపా దేశాల నుంచి ఎక్కువగా ఆర్డర్లు వస్తున్నాయి అని చెప్పే మిధుషి. భవిష్యత్తులో వీటిని పెద్ద ఎత్తున తయారుచేస్తూ.. సహజ వనరులని కాపాడటమే తన లక్ష్యమటోంది.





# ఇలా చేస్తే పిల్లలు త్వరగా నిద్రపోతారు



**కొందరు పిల్లలు రాత్రి పది దాటినా కూడా స్మార్ట్‌ఫోన్, టివి చూస్తూ ఉంటారు. ఆలస్యంగా పడుకోవడం వల్ల తొందరగా నిద్రపట్టదు. దాంతో ఉదయం ఆలస్యంగా నిద్రలేస్తారు. పిల్లలను సమయానికి నిద్రపుచ్చేందుకు తల్లిదండ్రులు ఏం చేయాలంటే..**

- పిల్లలు ప్రతిరోజు ఒకే వేళకు నిద్రపోయేలా, ఉదయాన్నే ఒకే సమయానికి లేచేలా చూడాలి. దాంతో వారు చక్కగా నిద్రపోతారు. ఫలితతంగా వారి మెదడు చురుకుగా పనిచేస్తుంది.
- నిద్ర వచ్చేంత వరకు పిల్లలు టివి చూస్తూనో లేదంటే స్మార్ట్‌ఫోన్‌చూస్తానో గడిపేస్తుంటారు.దాంతో ఆలస్యంగా నిద్రపోతుంటారు. అలాకాకుండా తల్లిదండ్రులు వారికి కథల పుస్తకాలు చదివి వినిపించాలి. కథలు వింటున్నప్పుడు పిల్లల శ్రోశక్తి పెరుగుతుంది. కథ వింటూ వింటూ వాళ్ల నిద్రలోకి జారుకుంటారు.
- గది వాతావరణం ప్రశాంతంగా ఉండేలా చూడాలి. పిల్లలు న్దిపోతున్నప్పు టివి వాల్యూమ్ చిన్నగా పెట్టలి. అప్పుడు వారికి తొందగా నిద్రపడుతుంది.
- ఇల్లలు రాత్రి చక్కగా నిద్రపోవాలంటే ఆరి చిన్న బుర్రలో ఏ భయాలు లేకుండా చూడాలి. అందుకోసం తల్లిదండ్రులు వారితో సరదాగా గడపాలి. వారి భయాలను తెలుసు కొని వాటిని పోగొట్టే ప్రయత్నం చేయాలి.
- నిద్ర సమయానికిముందు పిల్లలకు చక్కెరలు ఎక్కువగా ఉన్న ఆహారం ఇవ్వొద్దు. జంక్‌ఫుడ్‌వంటివి తినపిస్తే నిద్ర పట్టడం అలస్యమవుతుంది.
- అలానే పిల్లలకు ఏదైనా ఇస్తాం అంటే ఉత్సామంగా చెప్పిన మాట వింటారు. తొందరగా నిద్రపోతే నీకు అవసరమైనది కొనిస్తాం. అని చెప్పారనుకోండి వాళ్లు వెంటనే నిద్రపోతారు. ❑

# రింగులకు రంగులు..



ఆభరణాలపై అక్కడక్కడా వర్ణాలతో మెరిపించే ఎనామిల్ పెయింట్ మనకు తెలిసిందే. అయితే ఇప్పుడు అదే ప్రధానంగా నగల్ని డిజైన్ చేయడమే ఫ్యాషన్ అయింది. ముఖ్యంగా రంగు రంగుల ఎనామిల్ ఉంగరాలు మ్యాచింగ్ కోసం ఎంచుకుంటున్నారు. సన్నటి బంగారు రింగుల మధ్య వీటిని పెట్టి ట్రెండీగా ఫీలవుతున్నారు. అలాంటి డిజైన్లలో కొన్ని ఇవి..















# గొంతునొప్పికి చిట్కాలు



**గొంతు వాపు,** నొప్పికి కొన్ని ఇంటి చిట్కాలు చాలా ప్రభావవంతంగా ఉంటాయి. వర్షాకాలం కారణంగా గొంతులో జలుబు, ఫ్లూ, నొప్పి, వాపు సాధారణం. వీటి నుండి బయట పడటం కోసం హోం రెమెడీ. తేనె, అల్లం మిశ్రమం క్రిమి, అంటు వైరస్‌తో పోరాడటం, గొంతువాపును తగ్గించడంలో అల్లం మంచి ఫలితాన్నిస్తుంది. రోగనిరోధక లక్షణాలు ఉన్న తేనె, కుంకుమ పువ్వు కఫం, గొంతులోని చికాకును కలిగించే అంశాలను తొలగిస్తుంది. తేనె పసుపుని కలిపి, దానికి తురిమిన అల్లాన్ని జోడించి, అందులో రెండు మూడు చుక్కల ఆలివ్ నూనె వేయాలి. దీనిలో ఒక పలుచని వస్త్రాని తడిపి ఛాతీపై పట్టిలా వేసుకోవాలి. రాత్రి పడుకునే ముందు ఇలా వేసుకుంటే చర్మాన్ని రక్షిస్తుంది. గొంతువాపుకు వేడి నీటితో పుక్కిలించడం చేస్తే కూడా మంచిది. వేడి నీటిలో ఉప్పు వేసుకుని పుక్కిలించాలంటారు. ఇలా చేయడం వల్ల గొంతువాపును, గొంతులోని చికాకును తగ్గిస్తుంది. ఇది హై డ్రేటెడ్‌గా ఉండటానికి మంచి మార్గం. అందువల్ల జలుబు, దగ్గు, ఇతర ఇన్ఫెక్షన్ల సమస్యను నివారిస్తుంది. ఉప్పు కలిపిన నీటితో గార్గిలింగ్ చేస్తే గొంతునొప్పి తగ్గుతుంది. అయితే ఆ నీటిని మింగకూడదు. ములాటిని చాలా ఆయుర్వేద చికిత్సల్లో ఉపయోగి స్తారు. ఇన్ఫెక్షన్లు తగ్గించడానికి దీన్ని టీతో పాటు తీసుకోవచ్చు. ఇది వ్యాధి కలిగించే వ్యాధికారక క్రిములను నశించచేయడమే కాకుండా వాపును కూడా తగ్గిస్తుంది.యాంటీఆక్సిడెంట్ రోగనిరోధక శక్తిని దెబ్బతీసే ఫ్రీ రాడికల్స్‌ను తొలగిస్తుంది. ఆపిల్ సెడార్ వెనిగర్ ఆల్కలీన్ లక్షణాలతో రోగనిరోధక లక్షణాలను కలిగి ఉంటుంది. జలుబు, దగ్గు నుండి ఉపశమనానికి ఉపయోగించే సాంప్రదాయ ఆక్సిమెల్స్‌లో దీనిని ఉపయోగిస్తారు. దానిలోని బ్యాక్టీరియా, తాపజనక బ్యాక్టీరియా, ఆమ్ల లక్షణాలను తొలగించడం ద్వారా గొంతు వాపును తొలగిస్తుంది. ❑

## చెలి చిట్కా

ఇంట్లో అల్లం, వెల్లుల్లి పేస్ట్ చేసేటప్పుడు.. అందులో చిటికెడు పసుపు, కొద్దిగా వంటనూనె, ధనియాలు కూడా చేరిస్తే ఎక్కువ కాలం సువాసనతో నిల్వ ఉంటుంది.



# బీట్‌రూట్ పకోడా..

**కావలసినవి :** బీట్‌రూట్ 2 (మీడియం సైజ్, సన్నగా తురుముకోవాలి), అల్లం-వెల్లుల్లి పేస్ట్-1 టీస్పూన్, శనగపిండి-3 టేబుల్‌స్పూన్లు, బియ్యపిండి-1 టేవుల్ స్పూన్, మొక్కజొన్న పిండి- 1 టేబుల్ స్పూన్, కారం - 1 టీ స్పూన్, ఉల్లిపాయలు-2 (చిన్నగా కట్ చేసుకోవాలి), కొత్తిమీర తురుము-కొద్దిగా, ఉప్పు- తగినంత, నూనె- డీప్ ఫ్రైకి సరిపడా.

**తయారీ :** ముందుగా ఒక బౌల్ తీసుకుని అందులో బీట్‌రూట్ తురుము, అల్లం వెల్లుల్లి పేస్ట్, శనగపిండి, బియ్యపిండి, మొక్కజొన్న పిండి, కారం, ఉల్లిపాయ ముక్కలు వేసుకుని ఒకసారి గరిటెతో బాగా కలుపుకోవాలి. దాంట్లో తగినంత ఉప్పు, కొత్తిమీర తురుము వేసుకుని పక్కన పెట్టుకోవాలి. స్టవ్ ఆన్ చేసుకుని నూనె బాగా కాగిన తర్వాత ఆ మిశ్రమాన్ని కొద్దికొద్దిగా తీసుకుని పకోడాలు వేసుకోవాలి.



# అపోహాలు మాని చికిత్స చేయించుకోండి!

## వ్యథ



డాక్టర్ ఎన్.బి.సుధాకర్‌రెడ్డి, సైకాలజిస్టు

**ప్రశ్న:** నా జీవితం నాకే భారంగా ఉంది. మానసిక కుంగుబాటు, శారీరక బాధలు తట్టుకోలేకపోతున్నాను. భయం, ఆందోళన, దిగులు, ఒత్తిడి, డిప్రెషన్ నన్ను పీల్చి పిప్పిచేస్తున్నాయి. ఇరిటబుల్ ఒవుల్ సింద్రోమ్(ఐబిఎస్) గ్యాస్ట్రిక్ ట్రబుల్, గుండెదడ, నీరసం, నిస్సత్తువ వదలకుండా వేదనకు గురి చేస్తున్నాయి. మొత్తంగా చెప్పాలంటే నేనొక రోగాల పుట్టలా, సమస్యల గుట్టలా తయారయ్యాను. ఇవన్నీ వెరసి నాలో అనుమానం, అపనమ్మకం పెంచి పోషిస్తున్నాయి. ఇలాంటి జీవితం ఆత్మహత్యతో అంతం చేసుకుందామని ఒక్కొక్కసారి అనిపిస్తుంది. అయితే మా బాబుకు దిక్కు లేకుండా పోతుందన్న భయం బతికిస్తోంది. సైకియాట్రిస్టు ఇచ్చిన మందులు వేసుకుంటే తల తిరుగుతుంది, నిద్రమత్తు వదలదు. అవి వేసుకోకుంటే ఆలోచనలు, ఆందోళన ఆగడం లేదు. ఈ దశలో నా సమస్యలకు పరిష్కారం ఉందో లేదో తెలియడం లేదు. నా వయస్సు 35 సంవత్సరాలు. బి.టెక్.చదివాను. ఏడేళ్ల క్రితం పెళ్లి చేసుకున్నాను. పెళ్లయిన ఏడాదికి బాబు పుట్టాడు. అతనికి ఇప్పుడు ఆరేళ్లు. నా భర్త కూడా బి.టెక్.చదివి ఒక ప్రైవేటు సంస్థలో పని చేస్తున్నారు. నేను కూడా పెళ్లికి ముందు ఉద్యోగం చేసేదానిని. గర్భం దాల్చిన తరువాత దాదాపు ఎనిమిది నెలలు ఉద్యోగం చేశాను. బాబు పుట్టిన తరువాత మానసిక శారీరక సమస్యలు ముసురుకోవడంతో ఉద్యోగం చేయలేక తిరిగి ప్రయత్నం చేయలేదు. ఇప్పుడు ఉదయమే భర్త ఆఫీసుకు, బాబు స్కూలుకు వెళ్లిపోతే ఒంటరిగా ఉండవలసి వస్తోంది. ఒంటరిగా ఉన్నప్పుడు ప్రతికూల ఆలోచనలు మరింత ఎక్కువ అవుతున్నాయి. వంట చేస్తున్నా, టీవీ చూస్తున్నా ఏవేవో పిచ్చి ఆలోచనలు మదిలో మెదలి భయపెడుతున్నాయి. మూడేళ్ల క్రితం ఒక సైకియాట్రిస్టును కలసి చికిత్స తీసుకున్నాను. ఆయన ఇచ్చిన మందులు వేసుకుంటే విపరీతమైన నిద్రమత్తు ఆవహించింది. అలాగే తల తిరిగేది. దాంతో ఒకటి రెండు సార్లు ఆయన వద్దకు వెళ్తే డోస్ తగ్గించారు. అయినా ఆయన ఇచ్చిన మందులు నాకు పడకపోవడంతో మానేసాను. ఒక ఆయు ర్వేద డాక్టరును కలసి మందులు వాడుతున్నాను. ఆయన ఇచ్చిన మందుల వల్ల ఐబిఎస్, గ్యాస్ కొంత తగ్గింది తప్ప మిగిలిన బాధలు ఏమాత్రం తగ్గలేదు. తరువాత ఒక గురువుగారితో కలసి యోగ, ధ్యానం, సాధన చేస్తున్నాను. ధ్యానం చేసినంతసేపు కొంత ప్రశాంతత కనిపిస్తోంది తప్ప పూర్తి ఉపశమనం కనిపించడం లేదు. మామూలు వైద్యుల వద్దకు వెళ్తే ఏవో మందులు రాసిచ్చి, సైకియాట్రిస్టును కలవమని సలహా ఇస్తు న్నారు. నా స్నేహితులు కొందరు సైకియాట్రిస్టు కంటే సైకాలజిస్టు మేలని చెపుతున్నారు. సైకియాట్రిస్టు అయితే మత్తుమాత్రలు ఇస్తారని, సైకాలజిస్టు కౌన్సిలింగ్ చేసి తగ్గిస్తారని అంటున్నారు. ఎవరి దగ్గరకు వెళ్లాలన్నా భయం వేస్తోంది. పైగా నా బాధలను ఎవరు తీరుస్తారో అర్థం కావడం లేదు. ఈ సమస్యల వల్ల నేను భర్త, అత్త, మామలను పట్టించు కోవడం లేదు. పైగా వారికి నేను ఒక సమస్యగా మారి పోయాను. ఈ దశలో నాకు సరైన మార్గం చూపగలరు.


**- లక్ష్మీప్రియ,** కర్నూలు



**జవాబు:** అమ్మా, మీరు తీవ్రమైన మానసిక, శారీరక రుగ్మతలతో బాధపడుతున్నారని అర్థమవుతోంది. దీనికి ప్రధాన కారణం రసాయనాల అసమతుల్యత, ప్రతికూల ఆలోచనలు అని చెప్పవచ్చు. మీ సమస్యల చరిత్ర పరిశీలిస్తే మీ బాబు పుట్టిన తరువాతనే ప్రారంభమయ్యాయని అర్థమవు తోంది. ఇందులో కొన్ని సమస్యలు మీరు గర్భవతిగా ఉన్నప్పుడే ప్రారంభమై ఉంటాయని నా భావన. అంటే మీరు ప్రీ నేటల్ డిప్రెషన్ ఎదుర్కొని ఉంటా రని అనుకుంటాను. బాబు పుట్టిన తరువాత పోస్ట్ నేటల్ డిప్రెషన్ కొనసాగింది.. అని భావించ వలసింది. భయం, ఆందోళన, ఒత్తిడి, నీరసం, నిస్సత్తువ లాంటి సమస్యలన్నీ ఆ లక్షణాలే. కాగా తీవ్రమైన ఆందోళన వల్ల మీలో ఇరిటబుల్ బవుల్ సింద్రోం తలెత్తి ఉంటుంది. అలాగే ఒత్తిడి, ఆహార లోపాల వల్ల గ్యాస్ట్రిక్ సమస్య వచ్చి ఉంటుందని భావిస్తున్నాను. అయితే డాక్టరు లేదా క్లినికల్ సైకాలజిస్టు పరీక్షలు చేస్తే తప్ప స్పష్టమైన కారణాలు చెప్పలేం. కారణా లు ఏవైనప్పటికీ మీ లక్షణాలను బట్టి మీరు డిప్రెషన్‌లో బాధపడుతున్నారని చెప్పక తప్పదు. సాధారణంగా మాన సిక సమస్యలలో ఎక్కువ భాగం ప్రాథ మిక దశలో గుర్తించి కౌన్సిలింగ్ చేయిం చుకుంటే తగ్గే అవకాశాలు ఉంటాయి. అది కూడా ఒక మోస్తరు సమస్యగా ఉన్నప్పుడు మాత్రమే కౌన్సిలింగ్ సరిపోతుంది. మానసిక రుగ్మతలు తీవ్ర స్థాయి కి చేరుకున్నప్పుడు తప్పనిసరిగా సైకియాట్రిస్టు ద్వారా చిక్సిత చేసుకోవాలి. సైకియాట్రిస్టు నిద్రమాత్రలు, మత్తు మందులు ఇస్తారన్నది కేవలం అపోహ మాత్రమే. కొన్ని మందుల వల్ల, నిద్ర రావడం, మత్తుగా ఉండటం సహ జమే. అంతమాత్రాన అవి నిద్ర మాత్రలు కావు. మీలోని రసాయనాల అసమతుల్యతను తగ్గించడానికి ఆ మాత్రలు లేదా మందులు ఉపయోగపడతాయని గుర్తించండి. కాగా యోగ, ధ్యానం సహాయకరంగా ఉపయోగపడతాయి తప్ప మందులకు ప్రత్యామ్నాయం కాదు. కౌన్సెలింగ్ ద్వారా మంచి ప్రయోజనాలు ఉంటాయి తప్ప తీవ్రమైన రుగ్మత లను మందులు వాడకుండా తగ్గించలేం. ఇతర వైద్య పద్ధతుల కంటే ఆల్లోపతి వైద్యం, మానసిక రుగ్మతలకు మంచిదని నా భావన కాబట్టి అపోమలు మాని సైకియా ట్రిస్టు ద్వారా చికిత్స ప్రారం భించండి. కౌన్సెలింగ్ చేయించు కుంటూ యోగ, ధ్యానం సాధన చేయండి.

# కృతజ్ఞత

## ఆధ్యాత్మికం



**సాయిబాబా జీవిత** కార్యం ఏమిటి అని ఆలోచించినప్పుడు భక్తుల అభీష్టములను తీర్చుట మతసారస్యమును పాటించుట, ఆధ్యాత్మికభోదన. ఇలా ఎన్నో కనిపిస్తాయి. సాయిబాబా జీవిత చరిత్రలో ప్రప్రథమంగా సాయి దీవెన పొంది పుత్ర సంతానాన్ని పొందిన వ్యక్తి గోపాలరావు గుండు, తనలాగానే అందరూ సంతోషంగా ఉండాలని, షిరిడీ గ్రామంలో ప్రతి ఏడాది ఒక జాతర లేదా ఒక ఉరుసు ఉత్సవం చేయాలనే ఆలోచన గోపాలరావు గుండుకు కలిగిందని సాయి సచ్చరిత రచయిత హేమాదపంత్ వ్రాశారు. షిరిడీలో ఎక్కువ మంది హిందువులే కనుక ఆయన (సాయిబాబా) జాతరను చేయుటకు అంగీకరించవచ్చునని గోపాలరావుగుండు భావించి ఉండవచ్చును. ఇంకా సాయిబాబా వేషమును చూచి, ముస్లింగా భావించి ఉర్సును చేయమని సాయి ఆదేశించమనవచ్చునని కూడా గోపాలరావు గుండు భావించి ఉండవచ్చు. ఏది ఏమైనను సాయినాథుని నిర్ణయమును అమలు పరచుటకు గోపాలరావు గుండు స్థిరపడినాడు. 'ఉర్సు'ను మహమ్మదీయ మతంలోనివారు, విశ్లేషించి సూఫీశాఖకు చెందినవారు జరుపుతారు. ఒక సూఫీ దేహాన్ని విసర్జించిన దినాన్ని ఉర్సు దినగా భావించి కార్యక్రమాన్ని జరుపుతారు. సూఫీలలో భక్తుడు తనను (తన ఆత్మను) జీవాత్మగా భావిస్తాడు. భాగవత్ తత్వాన్ని పురుషునిగా భావిస్తాడు. జీవాత్మ ఆపరమాత్మతో ఐక్య మయిన దినమే, ఆసూఫీ దేహాన్ని విడిచిన దినం-ఆ దినాన్నే ఉర్సు ఉత్సవం చేస్తారు. ఈ భక్త, భగవంతుల ఐక్యతదినాన్నే ఉర్సు అంటారు. స్థూలంగా జాతర హైందవ సాంప్రదాయానికి చెందినది. కానీ, సాయిబాబా మతాతీతుడు. ఒక మహాత్ముని ఉర్సు దినాన్ని, శ్రీసాయిబాబా శ్రీరామనవమి నాడు జరిపించ సాగారు. అయితే ఆ మహాత్ముని పేరు ఎవరికీ తెలియదు. సాయి తెలుపలేదు కూడా. ఐతే సాయిబాబా ఆ ఉర్సు ఉత్సవం (మహమ్మదీయ స్మారక దినం) శ్రీరామనవమినాడు జరిపించాడు. ఇది అటు మహమ్మదీయులకు, ఇటు హిందువులకు సామరస్యదినమే అది. సాయిబాబా ఉర్సు ఉత్సవాన్ని మొదటిసారిగా 1897 ఏప్రిల్ 11వ తేదీనాడు అంటే శ్రీరామనవమినాడు జరిపించారు. 1897లో జరిగిన ఉర్సు ఉత్సవం ఎటువంటి పొం౯పొచ్చాలు లేకుండా 1911 వరకు జరిగి నాయి. అయితే 1912లో చేర్పులు చేరాయి. సాయి భక్తులచే, సాయి అనుమతితోనే చేర్చబడ్డది. అదే 'రామనవమి' ఉత్సవం. కొందరు భక్తులు ఆ ఉర్సు ఉత్సవం నాడే అంటే రామనవమి దినాన శ్రీరామ సంబంధిత ఉత్సవాన్ని కూడా చేర్చారు. 1912లో మొదలయినది 'శ్రీరామనమమి' ఆ దినం పగటిపూట శ్రీరామనవి ఉత్సవం, సాయంత్రం 'ఉర్సు' ఉత్సవం ఎటువంటి గొడవలు లేకుండా నేటికి కొనసాగుతున్నాయి. షిర్డీలో అది సమైక్యతకు సజీవ ఉదాహరణ.

**- యం.పి.సాయినాథ్**

ఆట

## 'దేశద్రోహి' అర్షదీప్‌సింగ్ ఫ్యాన్స్‌ఘోష

**దుబాయి:** భారత పేసర్ అర్షదీప్‌సింగ్‌ని ఒక అభిమాని దేశద్రోహి అంటూ దూషించాడు. భారత్ శ్రీలంకలమధ్య జరిగిన మ్యాచ్‌లో చివరి ఓవర్ బౌలిగ్‌చేసిన అర్షదీప్ ఔఐదో బంతికి శ్రీలంక కెప్టెన్ దసున షనకను రనౌట్‌చేసే అవకాశం చేజార్చాడని ఈ దూషణపర్వం సాగించాడు. పిచ్ మధ్యలో నుంచి బంతిని వికెట్లపైకి విసరడంతో అర్షదీప్ విఫలం కాగా లంకకి అదనంగా మరో పరు



గుకూడా వచ్చింది. దాంతో ఒక బంతి మిగిలి ఉండగానే శ్రీలంక గెలిచింది. పాకిస్థాన్‌తో జరిగిన మ్యాచ్‌లోను అర్షదీప్ చివరిలో ఒక తప్పుచేసాడు. పవర్‌హిట్టర్ ఆసిఫ్ ఆలీ ఇచ్చిన సులువైన క్యాచ్‌ని నేలపాలుచేసాడు. దాంతో లైఫ్‌తర్వాత ఆసిఫ్ ఒకఫోర్, సిక్స్ బాది పాక్‌ని గెలిపించాడు. అర్షదీప్‌సింగ్‌పై వివాదాస్పద రాతలు హోరెత్తాయి. పేరు మార్చడమే కాకుండా ఖలిస్థాన్ ఉద్యమంతో ఆతడికిముడిపెట్టారు. అయితే 15 నిమిషాల్లోనే ఆసమాచారాన్ని ఆ సంస్థ తొలగించింది. అర్షదీప్ ఎంతో బాధపడ్డాడు. శ్రీలంకతో మ్యాచ్‌ముగిసిన తర్వాత స్టేడియం నుంచి హోటల్‌కి వెళ్లేందుకు బస్‌లోకి వెళుతుండగా ఆతడిని దేశద్రోహి అంటూ ఓ అభిమాని దూషించాడు. దాంతో అర్షదీప్‌సింగ్ కోపంగా ఆతనివైపుచూసి బస్‌లోపలికి వెళ్లిపోయాడు. అకక్కడే ఉన్న ఆసియా క్రికెట్ కౌన్సిల్ అధికారి ఆ అభిమానికి బుద్ధిచెప్పే ప్రయత్నం చేస్తున్న విడియో ఇపుడు నెట్టింట వైరల్ అయింది.



# భారత్‌కు కలిసిరాని సూపర్‌ఫోర్‌లు

### 19వ ఓవర్‌లో టీమిండియాకు తప్పని ఒత్తిడి

### అయినా ఇప్పటికీ ఫైనల్స్ ఛాన్స్

**దుబాయి:** ఆసియాకప్‌లో భారత్ టీమ్ లెక్కలు తప్పాయి. సూపర్‌ఫోర్‌లో మ్యాచ్‌లు కలిసిరాలేదు. తొలిమ్యాచ్‌పాకిస్తాన్ చేతిలోను రెండోమ్యాచ్ శ్రీలంకచేతిలోను ఓటమి చవిచూసిన భారత్ దాదాపు ఫైనల్స్ ఛాన్స్ మిస్సయ్యేలా చేసుకుంది. అయినా కూడా ఫైనల్‌కు చేరే అవకాశం లేక పోలేదన్న అంచనాలతో ఉంది. గ్రూప్‌దశలో ఆడిన రెండు మ్యాచ్‌ల్లోను నెగ్గిన టీమిండియా దర్జాగా సూపర్4కు చేరింది. అయితే సూపర్‌ఫోర్‌లో మాత్రం భారత్‌కు ఏదీ కలిసిరావడంలేదు. ఆడిన రెండు మ్యాచ్‌ల్లోను ఊడింది. తొలిపోరులో పాకిస్థాన్‌చేతిలో ఖంగుతింటే తాజాగా శ్రీలంకచేతిలోనూ ఓడిపోయింది. శ్రీలంకతోమంగళవారం ఉత్కంఠగా సాగిన మ్యాచ్‌లో భారత్ ఆరువికెట్లతేడాతో ఓటమి పాలయింది. భారత్ 173 పరుగులుచేస్తే శ్రీలంక మరో బంతి మిగిలిఉండగానే 174 పరుగులుచేసిగెలిచింది. భారత్ పాయింట్లపట్టికలో మూడోస్థానంలో ఉంది. నాలుగు పాయింట్లతో అగ్రస్థానంలో ఉంటే పాకిస్థాన్ రెండుపాయింట్లతోరెండో స్థానంలో ఉంది. ఆఫ్ఘనిస్తాన్ నాలుగోస్థానంలో ఉంది. శ్రీలంకచేతిలో ఓడినా ఆసియకప్ ఫైనల్ రేసునుంచి భారత్ ఇంకా తప్పుకోలేదు. కలిసివస్తే భారత్ ఫైనల్‌చేరే ఛాన్స్‌కూడా ఉంది. ఆటతీరుపైనే కాకుండా ఇతర గెలుపు ఓటములపై కూడా ఆధారపడి ఉంది. సూపర్‌ఫోర్‌లో మరో మూడు మ్యాచ్‌లున్నాయి. బుధవారం పాకిస్థాన్ ఆఫ్ఘనిస్తాన్‌లు తలపడిన తర్వాత ఎనిమిదిన భారత్ వర్సెస్ ఆఫ్ఘనిస్తాన్, తొమ్మిదిన పాకిస్థాన్ వర్సెస్ శ్రీలంక జట్లు తలపడతాయి. ఈ క్రమంలో భారత్ ఫైనల్‌చేరాలంటే ముందు పాకిస్థాన్‌పై ఆఫ్ఘన్ భారీ విజయంతో గెలవాలి. ఆ తర్వాత ఆఫ్ఘన్‌పై భారత్ భారీ తేడాతో గెలవాల్సి ఉంటుంది. ఇక తొమ్మిదోతేదీ జరిగే చివరి సూపర్‌ఫోర్ మ్యాచ్‌లో పాక్‌పై శ్రీలంక గెలవాల్సి ఉంటుంది. అలా జరిగితే అప్పుడు శ్రీలంక మూడు మ్యాచ్‌ల్లోనూ నెగ్గి ఆరుపాయింట్లతో ఫైనల్‌చేరుతుంది. ఇకభారత్, పాక్, ఆఫ్ఘన్ జట్లు చెరో విజయంతో రెండుపాయింట్లతో సమంఅవుతాయి. అప్పుడు భారత్ నెట్‌రన్‌రేట్ ఆఫ్ఘన్, పాకిస్థాన్‌కంటే కూడా మెరుగ్గా ఉంటుంది. దాంతో ఫైనల్‌కు చేరే అవకాశం ఉంటుందని క్రికెట్‌పండితుల విశ్లేషణగా ఉంది.

## పంత్‌ను పక్కనపెట్టి పాండ్యాకు ప్రమోషన్

### రోహిత్ వైఖరిపై నొచ్చుకున్న పంత్



**దుబాయి:** శ్రీలంకతో జరిగిన మ్యాచ్‌లో ఆరు వికెట్ల తేడా తో భారత్ ఓటమి పాలయిన సంగతి తెలిసిందే. ఈ మ్యాచ్ ఓటమికి గల కారణాలను క్రికెట్‌ఫాన్స్ విశ్లేషణలు జోరందుకున్నాయి. శ్రీలంకతో టీమిండియా మ్యాచ్‌లో ఐదో స్థానంలో రిషబ్‌పంత్ బ్యాటింగ్‌కు సిద్ధం అయినా ఆతడిని కెప్టెన్ రోహిత్‌శర్మ పక్కనపెట్టాడు. దుబాయ్ వేదికగాజరిగిన ఈ మ్యాచ్‌లో మొదట బ్యాటింగ్‌చేసిన భారత జట్టు 110 పరుగులవద్ద రోహిత్‌శర్మరూపంలో మూడో వికెట్‌నష్టపోయింది. దాంతో రిషబ్‌పంత్ ఐదో స్థానంలో బ్యాటింగ్‌కి వస్తాడని అందరూ భావించారు. అప్పటికే రిషబ్‌పంత్ ప్యాడ్స్‌కట్టుకుని గ్లోవ్స్ ముందు పెట్టుకుని రెడీగా ఉన్నాడు. కానీ రోహిత్ ఔటయిన తర్వాత సడెన్‌గా హార్ధిక్ పాండ్యాకు బ్యాటింగ్ ఇచ్చాడు. దాంతో రిషబ్‌పంత్ నొచ్చుకుంటూ కనిపిస్తున్న విడియో బైటకు వచ్చింది. పెవిలియన్‌కి వస్తున్న రోహిత్‌శర్మ హార్ధిక్ పాండ్యవైపు వేలుచూపిస్తూ నువ్వే బ్యాటింగ్‌కివెళ్లు అనేలా సిగ్నల్ ఇచ్చినట్లు వార్తలు వచ్చాయి. విడియోలో మాత్రం హార్ధిక్ పాండ్య నేను బ్యాటింగ్‌కి రావాలా ఓకే అన్నట్లు సిగ్నల్ ఇస్తూ కనిపించాడు. దాంతో ఆతనిపక్కనే ఉన్న రిషబ్‌పంత్ రియాక్షన్స్‌పై నెటిజన్లు ఫన్నీకామెంట్లు హోరెత్తించారు. మ్యాచ్‌లో పాండ్యా 13 బంతుల్లో ఒకసిక్స్‌తో 17 పరుగులచేసినా రిషబ్‌పంత్‌కూడా 13 బంతుల్లో 17 పరుగులేచేసి ఔట్ అయ్యాడు. కానీ పంత్ ఇన్నింగ్స్‌లో మూడు బౌండరీలున్నాయి. రిషబ్‌పంత్ నెంబర్‌ఫైవ్‌లోను, పాండ్యానెంబర్‌సిక్స్‌లో బ్యాటింగ్‌చేస్తారు. కానీశ్రీలంకతోజరిగిన మ్యాచ్‌లో హార్ధిక్‌కి బ్యాటింగ్ ఆర్డర్‌లో రోహిత్‌ప్రమోషన్ ఇచ్చాడు. ఈ మ్యాచ్‌లో భారత్ జట్టు చివరికి ఆరువికెట్ల తేడాతో ఓటమి చవిచూసింది.

## టేబుల్ టెన్నిస్‌లో భారత డబుల్స్‌కు 'స్వర్ణం'



**న్యూఢిల్లీ:** ఆసియా జూనియర్ క్యాడెట్ టేబుల్‌టెన్నిస్ ఛాంపియన్షిప్‌లో భారత్‌కు తొలిపసారి స్వర్ణపతకం లభించింది. లావోస్‌లో మంగళవారం జరిగిన ఈ టోర్నీలో జూనియర్ మిక్స్‌డ్ డబుల్స్‌లో పాయస్‌జైన్; యశస్విని జోడీ విజేతగా నిలిచింది. ఫైనల్‌లో పాయస్ యశస్విని ద్వయం 11:9, 11:1, 10:12,7:11, 11:8తో హాన్‌జిన్‌యువాన్,కిన్‌యుజువాన్ (చైనా) జోడీపై విజయం సాధించింది. అండర్19 బాలుర డబుల్స్‌లో అండర్19 బాలికల సింగిల్స్‌లో అండర్19 బాలుర టీమ్ ఈవెంట్‌లోభారత్‌కు కాంస్యపతకాలు లభించాయి.

## అర్ష్‌దీప్‌కు రోహిత్ ప్రశంసలు

### సోషల్‌మీడియా ట్రోలింగ్స్‌పై ఫైర్!



**దుబాయి:** భారత్ శ్రీలంక మ్యాచ్‌ల్లో చివరి ఓవర్లలో అద్భుతంగా బౌలింగ్‌చేస్తున్న అర్షదీప్‌ను టీమిండియా కెప్టెన్ రోహిత్‌శర్మ ప్రశంసిస్తూనే సోషల్‌మీడియా ట్రోలింగ్‌ను జట్టుసభ్యులు ఎవ్వరూ కూడా పట్టించుకోమని చెప్పాడు. శ్రీలంకతో జరిగిన ఉత్కంఠపోరులోభారత్ ఓటమి పాలయిన సంగతి తెలిసిందే. అనంతరం రోహిత్ మీడియాతోమాట్లాడుతూ చివరి ఓవర్‌లో ఏడుపరుగులను కాపాడేందుకు అర్షదీప్ చక్కగా ప్రయత్నించాడన్నాడు. అలాగే పాక్‌పైనా ఇదేవిధంగా అద్భుతంగా బంతులు సంధించాడని అయితే క్యాచ్ వదిలేయడంతో సోషల్‌మీడియా ట్రోలింగ్ ఎదుర్కొన్నాడని అన్నాడు. నిజాయితీగా చెప్పాలంటే సోసల్‌మీడియా ట్రోల్స్‌ను అస్సలు పట్టించుకోం. ప్రస్తుతకాలంలో మరీ చెత్తగా వస్తున్నాయి. క్రికెట్‌లో గెలుపు ఓటములు సహజం. కొన్నిసార్లుమనం గెలుస్తాం,. మరికొన్నిసార్లు ప్రత్యర్థులు గెలుస్తారు. ఒత్తిడిసమయంలో క్యాచ్‌లు నేలపాలవుతుంటాయి. అలాగే అర్షదీప్‌కూడా క్యాచ్‌ను వదిలేసాడు. అయితే చాలా నిరుత్సాహం చెందాడు. చివరి ఓవర్‌వేసేందుకు చాలా ఆత్మవిశ్వాసంతో వచ్చాడు. ఆసిఫ్ ఆలీ వికెట్‌కూడా తీసాడు. అందుకే మానసికంగా బలంగా లేకపోతే ఆడటం కష్టం అవుతుంది. లంకపైనా ఎంతో చక్కగా బౌలింగ్‌చేసాడని రోహిత్ కితాబునిచ్చాడు. చివరి ఓవర్‌లో ఏడుపరుగులను ఇవ్వకుండా కట్టడిచేసేందుకు అర్షదీప్ ఎంతో శ్రమించాడని, ఐదో బంతివరకూ లంకను అడ్డుకున్నాడని, 19.5 ఓవర్లలో లంక 174/4 స్కోరుచేసి విజయం సాధించిందని అన్నాడు. అలాగే లంకపై 72 పరుగులుచేసిన రోహిత్‌శర్మ ఒక రికార్డు తనఖాతాలో వేసుకున్నాడు. ఆసియా కప్‌లో వెయ్యిపరుగులుచేసిన మూడో బ్యాటర్‌గా రోహిత్ 31 మ్యాచ్‌ల్లో 1016 పరుగులుసాధించాడు. రోహిత్‌కంటే ముందు సనత్‌జయసూర్య 25 మ్యాచ్‌ల్లో 1220 పరుగులు, కుమార సంగక్కర 24 మ్యాచ్‌ల్లో 1075 పరుగులు చేసారు. ఈ క్రమంలో టీమిండియా తరపున సచిన్‌సాధించిన 23 మ్యాచ్‌ల్లో 971 పరుగులు రికార్డు అధిగమించాడు.

## ప్లీజ్ నన్ను పెళ్లిచేసుకో అర్షదీప్

### ట్విట్టర్‌లో పోస్టుపెట్టిన హిమాలయ బ్యూటీ

**దుబాయి:** పాకిస్థాన్‌తో జరిగిన మ్యాచ్‌లో యువపేసర్ అర్షదీప్‌సింగ్ కీలకటైమ్‌లో క్యాచ్‌మిస్‌చేయడంతో వార్తల్లో హెడ్‌లైన్స్‌లో నిలిచాడు ఆసిఫ్ ఆలీక్యాచ్‌ను వదిలేయడంతోమ్యాచ్‌మలుపు తిరిగింది. పాకిస్థాన్ ఐదు వికెట్లతో మ్యాచ్‌గెలిచింది. అనంతరం అర్షదీప్ విపరీతంగా ట్రోలింగ్‌కు గురయ్యాడు. అయితే అర్షదీప్ బౌలింగ్ పట్ల ఓ అందాల ముద్దుగుమ్మ ఫిదా అయింది. మిస్ హిమాలయ 2017 విజేత మోడల్ అయిన ప్రేక్షరాణా అనే హిమాచల్‌బ్యూటీ అర్ష్‌దీప్ అంటే పిచ్చి అభిమానం పెంచుకుంది. ఎంతంటటే ఏకంగా ట్విట్టర్‌వేదికగా ప్లీజ్ అర్షదీప్ మ్యారీమీ అంటూ కోరింది. ప్లీజ్ అర్షదీప్‌నన్ను పెళ్లిచేసుకో అంటూ అభ్యర్థించింది. అంతకు ముందుకూడా అర్షను మెచ్చుకుంటూ పోస్టులు పెట్టింది. నెటిజన్లు మాత్రం రకరకాలుగా కామెంట్లు చేస్తున్నారు. అర్షదీప్‌కు ఈ సమాచారం తెలిసిందోలేదో కానీ ఈ ముద్దుగుమ్మను చూసి నెటిజన్లు కూడా మనసు పారేసుకుంటున్నారు. అర్షదీప్ లయతప్పడంలో తప్పేముందని కామెంట్లు వెల్లువెత్తాయి. ప్రేక్ష రాణా ఇండియన్ సోషల్ మీడియా సెలబ్రిటీ. మిస్ హిమాలయ 2017లో విజేతగా వచ్చింది. స్టైలిష్ ఫోజులతో ఇన్‌స్టాలో తనఫోటోలు పోస్టు చేస్తుంటుంది. ఇన్‌స్టామోడల్‌తో పాటు ఆమె యూట్యూబర్ కూడా. తన డ్యాన్స్ వీడియోలు, సాంగ్‌కవర్ విడియోలను ప్రేక్షరాణా అనే యూట్యూబ్‌ఛానల్‌లో అప్‌లోడ్‌చేస్తుంది. తన టిక్‌టాక్‌ఖాతాలో లిప్‌సింక్, డ్యాన్స్ విడియోలు కూడా అప్‌లోడ్‌చేస్తుంటుంది.



## వాణిజ్యం

# తగ్గుతున్న భారత్ ఎగుమతులు

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 7:** అమెరికా, ఐరోపా సమాఖ్య సహా ఇతర అభివృద్ధి చెందిన దేశాల నుంచి గిరాకీ తగ్గడం, భారత ఎగుమతులపై ప్రభావం చూపుతోందని పలువురు నిపుణులు తెలిపారు. ఇంజినీరింగ్, రత్నాభరణాలు వంటి రంగాలపై ఈ ప్రభావం అధికంగా ఉందన్నారు. రానున్న రోజుల్లో పరిస్థితులు మెరుగుపడకపోతే భారత ఎగుమతులు దెబ్బతినే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రపంచవ్యాప్తంగా ద్రవ్యోల్బణం, రష్యా-ఉక్రెయిన్ యుద్ధం, ముదురుతున్న చైనా-తైవాన్ సంక్షోభం, సరఫరా వ్యవస్థలో అడ్డంకులు ప్రపంచ ఆర్థిక వ్యవస్థ వృద్ధికి ఆటంకంగా మారాయని వాణిజ్య నిపుణులు తెలిపారు. ఫలితంగా డిమాండ్ నెమ్మదిస్తోందని పేర్కొన్నారు. 2022లో ప్రపంచవ్యాప్తంగా సరకుల వాణిజ్య వృద్ధి అంచనాలను ప్రపంచ వాణిజ్య సంస్థ 4.7నుంచి 3శాతానికి కుదించింది. ఏప్రిల్-జూన్ త్రైమాసికంలో జి-20 భాగస్వామ్య దేశాల వాణిజ్య వృద్ధి నెమ్మదించిందని ఒఇసిడి ఇటీవల పేర్కొంది. రానున్న రోజుల్లో పరిస్థితులు



మెరుగుపడతాయన్న ఆశతో దేశీయ ఎగుమతిదారులు వేచి చూస్తున్నారని విశ్లేషకులు పేర్కొన్నారు. ఎగుమతులు తగ్గి, దిగుమతులు పెరగడం వల్ల వాణిజ్య లోటు పెరుగుతుంది. ఇది దేశీయ కరెన్సీపై ఒత్తిడిని పెంచుతుంది. ఉద్యోగ కల్పనపై కూడా ప్రభావం చూపుతుంది. ఆగస్టులో సరకుల ఎగుమతులు 1.15శాతం తగ్గి 33 బిలియన్ డాలర్లకు చేరింది. అదే సమయంలో దిగుమతుల బిల్లు37శాతం పెరిగింది. ఆగస్టులో ఇంజినీరింగ్, రత్నాభరణాలు, రెడీమేడ్ సహా ఇతర వస్త్రాల రంగంలో ఎగుమతుల వృద్ధి పడిపోయింది. 2021-22లో మొత్తం దేశీయ ఎగుమతుల విలువ 419బిలియన్ డాలర్లు. దీంట్లో 25 శాతం వాటా ఇంజినీరింగ్‌ఉత్పత్తులది. వరుసగా రెండో నెల అయిన ఆగస్టు వీటి ఎగుమతులు 14.5శాతం తగ్గి 8.25 బిలియన్ డాలర్లుగా నమోదయ్యాయి. అదే సమయంలో రత్నాభరణాల ఎగుమతులు 4శాతం తగ్గి 3.3 బిలియన్ డాలర్లకు చేరాయి.

## నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, సెప్టెంబరు 7:** దేశీయ స్టాక్ మార్కెట్లు బుధవారం ఉదయం ప్రతికూలంగా ట్రేడింగ్‌ను ప్రారంభించిన సూచీలు ఏ దశలోనూ లాభాల్లోకి ఎగబాకపోయాయి. అయితే ఇంట్రాడే కనిష్టాల వద్ద కొనుగోళ్ల మద్దతుతో నష్టాలు కొంతమేర పరిమితం అయ్యాయి. కానీ సూచీలకు పూర్తిస్థాయిలో లాభాల్లోకి వచ్చేంత కొనుగోళ్లు మాత్రం జరగ



లేదు. అంతర్జాతీయ మార్కెట్లలోని ప్రతికూల సంకేతాలు దేశీయ సూచీలపై ప్రభావం చూపాయి. మరోవైపు ప్రపంచవ్యాప్తంగా కేంద్ర బ్యాంకులు రేట్లను పెంచడం, ఆర్థిక మందగమన భయాలు అలముకోవడం మార్కెట్లపై ప్రభావం చూపుతున్నాయి. చైనాలో మరోసారి లాక్‌డౌన్‌లు అమల్లోకి రావడం కూడా మార్కెట్లకు ప్రతికూలంగా మారింది. సెన్సెక్స్ ఉదయం ట్రేడింగ్ ప్రారంభంలో 58,789.26 పాయింట్ల వద్ద ఆరంభమై చివరికి 168.08 పాయింట్లు పుంజుకొని 59,028.91 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 31.20 పాయింట్లు నష్టపోయి 17,624.40 పాయింట్ల వద్ద స్థిరపడింది. అల్ట్రాటెక్ సిమెంట్స్, విప్రో, సన్ ఫార్మా, బజాజ్ ఫైనాన్స్, టిసిఎస్, యాక్సిస్ బ్యాంకు, బజాజ్ ఫిన్‌సర్వ్, ఇన్ఫోసిస్, టైటాన్ కంపెనీ, నెస్లే ఇండియా, డాక్టర్ రెడ్డీస్, ఏసియన్ పెయింట్స్ వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. ఇండస్ ఇండ్ బ్యాంకు, భారతీ ఎయిర్‌టెల్, మహీంద్రా అండ్ మహీంద్రా, మారుతి సుజుకి, స్టేట్‌బ్యాంకు ఆఫ్ ఇండియా, ఐసిఐసిఐ బ్యాంకు, టాటా స్టీల్, హెచ్‌డిఎఫ్‌సి, ఎన్‌టిపిసి, హెచ్‌సిఎల్ టెక్నాలజీ, రిలయన్స్ ఇండస్ట్రీస్, టెక్ మహీంద్రా వంటి షేర్లు క్షీణించాయి. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.79.88 వద్ద నిలిచింది.

## వడ్డీరేట్లు పెంచిన హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు

**ముంబై, సెప్టెంబరు 7:** ప్రైవేట్ రంగానికి చెందిన దేశీయ దిగ్గజ బ్యాంకు హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు తాజాగా కీలక నిర్ణయం తీసుకుంది. రుణ రేట్ల పెంచుతున్నట్లు వెల్లడించింది. మార్జినల్ కాస్ట్ ఆఫ్ ఫండ్స్ బేస్డ్ లెండింగ్ రేటు (ఎంసిఎల్ఆర్)ను పెంచేసింది. అన్ని టెన్యూర్లలోని రుణాలకు ఇది వర్తిస్తుంది. ఎంసిఎల్ఆర్ రేటు 10 బేసిస్ పాయింట్ల మేర పెరిగింది. రేట్ల పెంపు నిర్ణయం 2022 సెప్టెంబరు 7 అంటే బుధవారం నుంచే అమల్లోకి వస్తుంది. బ్యాంకు ఎంసిఎల్ఆర్ రేటు పెంచడం వల్ల రుణ గ్రహీతలపై ప్రతికూల ప్రభావం పడే అవకాశం ఉంది. కొత్తగా లోన్ తీసుకునే వారిపై ఎఫెక్ట్ ఉంటుంది. అలాగే ఇప్పటికే హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు నుంచి లోన్ పొందిన వారిపై కూడా ప్రభావం ఉంటుంది. హోమ్‌లోన్స్, వెహికల్ లోన్స్ సహా ఎంసిఎల్ఆర్ రేటు ప్రాతిపదికన రుణం పొందిన వారందరిపైనా తాజా నిర్ణయంతో ప్రభావం పడబోతోంది. హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు యేడాది ఎంసిఎల్ఆర్ రేటు 8.2 శాతానికి చేరింది. ఓవర్‌నైట్ ఎంసిఎల్ఆర్ 7.9శాతానికి పెరిగింది. సాధారణంగా యేడాది ఎంసిఎల్ఆర్ రేటుకు అధిక ప్రాధాన్యం ఉంటుంది. బ్యాంకులు ఈ రేటు ప్రాతిపదికనే రుణ రేట్లను నిర్ణయిస్తాయి. ఈ రేటుకు కొంత ప్రీమియం కలిపి రుణాలపై వడ్డీరేట్లను డిసైడ్ చేస్తాయి. కాగా హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు గత నాలుగు నెలలుగా వడ్డీరేట్లను పెంచుకుంటూనే వచ్చింది. ఈ కాలంలో రేట్ల పెంపు 10 నుంచి 15 బేసిస్ పాయింట్ల వరకు ఉంది. మళ్లీ ఇప్పుడు హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు మరోసారి రుణ రేట్లను పెంచుతూ నిర్ణయం తీసుకుంది.




### వెన్‌కాబ్ ధరలు

Mobile No. 9849219870

| (రూ. కిలోకు) | | (Rs. Per Kg) |
| --- | --- | --- |
| ఫామ్‌గేట్ | (Farmgate) | 106 |
| డ్రెస్సడ్ | (Dressed) | 128 |
| విత్ స్కిన్ | (with skin) | 186 |
| స్కిన్‌లెస్ | (Skinless) | 211 |

## 20శాతం దిగువకు మెటల్ సూచి

**ముంబై, సెప్టెంబరు 7:** మెటల్ స్టాక్‌ల మెరుపులు ఇటీవల చాలా వరకు క్షీణించడం అందరినీ ఆశ్చర్యానికి గురిచేసింది. గత మూడు నెలల్లో, బిఎస్ఇ మెటల్ ఇండెక్స్ 20శాతం కంటే ఎక్కువ పడిపోయింది. ఇదే సమయంలో బిఎస్ఇ సెన్సెక్స్ కేవలం 2శాతం మాత్రమే తగ్గడం విశేషం. ఈ నేపథ్యంలో జులై నెలలో ఈ రంగంలో కాస్త వెలుగు కనిపించినా ఈ రికవరీ ఎంత బలంగా ఉంది, ఇది ఎక్కువ కాలం కొనసాగుతుందా అనే అనుమానాలు అందరిలో ఉన్నాయి. మెటల్ స్టాక్స్ అమ్మేసుకోవడానికి చాలా కారణాలు ఉన్నాయి. అన్నింటిలోకి మొదటిది ద్రవ్యోల్బణం. చాలాదేశాలలో, ద్రవ్యోల్బణం రేటు దశాబ్దాల స్థాయి కంటే ఎక్కువగా ఉంది. వాస్తవానికి కరోనా తర్వాత గత రెండేళ్లలో చాలా దేశాలు ఆర్థిక వ్యవస్థలో నగదు ప్రవాహాన్ని పెంచాయి.



ఆర్థిక వ్యవస్థలో మందగమనం, చైనా నుంచి తక్కువ, అనిశ్చిత మెటల్ డిమాండ్, మాంద్యం పరిస్థితి వంటి అనేక కారణాల వల్ల గ్లోబల్ డిమాండ్ ప్రభావితమైంది. ఇదే సమయంలో యుఎస్ సెంట్రల్ బ్యాంకు అనేక సార్లు వడ్డీరేట్లను పెంచింది. సింపుల్‌గా చెప్పాలంటే వీటన్నింటి వల్ల లోహాల ధరలు తగ్గుముఖం పట్టాయి. దీంతో మెటల్ కంపెనీల షేర్లు ఒక్కసారిగా కుప్పకూలాయి.

## ఆర్‌సిఎఫ్ టార్గెట్ ప్రైస్ రూ.117 !

### ఐసిఐసిఐ అంచనా

**ముంబై, సెప్టెంబరు 7:** దేశీయ బ్రోకరేజ్, పరిశోధనా సంస్థ ఐసిఐసిఐ సెక్యూరిటీ ఓ పిఎస్‌యు స్టాక్‌పై డిటైల్డ్ రిసెర్చ్ రిపోర్ట్ విడుదల చేసింది. పిఎస్‌యు ఎరువులలో రాష్ట్రీయ కెమికల్ అండ్ ఫెర్టిలైజర్ (ఆర్‌సిఎఫ్)పై నిర్మాణాత్మకంగా ఉందని పేర్కొంది. ఎందుకంటే ఎరువుల స్టాక్ గత కొద్ది సంవత్సరాల నుంచి పడిపోతున్నా సరఫరా లైన్‌కంటే ఎక్కువ బ్రేక్ అవుట్‌ను సృష్టించిందని తెలిపింది. ఈ షేరు గత 18 నెలల శ్రేణి కంటే ఎక్కువ బ్రేక్ అవుట్‌ను ఉత్పత్తి చేసే దశలో ఉందని వివరించింది. తద్వారా కొత్త ప్రవేశ అవకాశాన్ని అందిస్తోందని, ఇటీవలి కన్సాలిడేషన్ ఆధారంగా 20 నెలల ఇఎంఎ వద్ద ఉందని తెలిపింది. దాదాపు మూడు నెలల కాలపరిమితులతో రూ.117 స్థాయిల వైపు వెళ్తుందని బ్రోకరేజ్ అంచనా వేస్తోంది. రాష్ట్రీయ కెమికల్స్ అండ్ ఫెర్టిలైజర్స్ లిమిటెడ్ (ఆర్‌సిఎఫ్ఎల్) ప్రముఖ ఎరువులు, రసాయనాల తయారీ సంస్థగా ఉంది. దీనిలో భారత ప్రభుత్వం 75 శాతం వాటా కలిగి ఉంది. సంస్థ 1997లో మినీరత్న హోదాను పొందింది. దీనికి రెండు ఆపరేటింగ్ యూనిట్లు ఉన్నాయి. ఒకటి ముంబైలోని ట్రాంబేలో, మరొకటి రాయ్‌గఢ్ జిల్లా వద్ద ఉంది. ఆర్‌సిఎఫ్ యూరియా, కాంప్లెక్స్ ఎరువులు, బయో ఎరువులు, సూక్ష్మ పోషకాలు, నీటిలో కలిగే ఎరువులు, మట్టి కండీషన్లు మరియు అనేక రకాల పారిశ్రామిక రసాయనాలను తయారు చేస్తుంది. బుధవారం నాటికి ఆర్‌సిఎఫ్ షేరు ధర 102.80 రూపాయల వద్ద, కాగా ఐసిఐసిఐ సెక్యూరిటీస్ దీనికి టార్గెట్ ప్రైస్ 117 రూపాయలుగా అంచనా వేస్తోంది.



## క్లీన్ ఎనర్జీలో రూ.5.60లక్షల కోట్లు పెట్టుబడులు

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 7:** 2030 నాటికి క్లీన్ ఎనర్జీ రంగంలో రూ.5.60 లక్షల కోట్ల పెట్టుబడుల్లో భాగంగా మూడు గిగా ఫ్యాక్టరీలను నిర్మించనున్నట్లు ఆసియా అత్యంత సంపన్నుడైన గౌతమ్ అదానీ బుధవారం ఓ ప్రకటనలో వెల్లడించారు. సోలార్ మాడ్యూల్స్, విండ్ టర్బైన్లు, హైడ్రోజన్ ఎలక్ట్రోలైజర్ల తయారీ కోసం ఈ గిగా ఫ్యాక్టరీలను ఏర్పాటు చేస్తామన్నారు. అదానీ గ్రూపు సంస్థ 2030 నాటికి ప్రపంచంలోనే అగ్రగామి పునరుత్పాదక ఇంధన ఉత్పత్తిదారుగా మారాలని లక్ష్యంగా పెట్టుకున్న విషయం విదితమే. అ క్రమంలోనే క్లీన్ ఎనర్జీ రంగంలో పెద్దఎత్తున పెట్టుబడులను పెంచుతోంది. అదానీ గ్రూప్ ఇదివరకు ప్రకటించిన 70 బిలియన్ డాలర్ల పెట్టుబడులకు కట్టుబడి ఉంది. కొత్తగా ఏర్పాటు చేయబోయే మూడు గిగా ఫ్యాక్టరీల ద్వారా ప్రపంచంలోనే అత్యంత విలువైన గ్రీన్ ఎనర్జీ సంస్థగా నిలువనున్నామని ఓ కార్యక్రమంలో అదానీ తెలిపారు. దీనివల్ల అదానీ గ్రూపునకు ప్రస్తుతం ఉన్న పునరుత్పాదక ఇంధన ఉత్పత్తి 20 గిగావాట్ల సామర్థ్యం 45 గిగావాట్లకు పెరుగుతుందని, అంతేకాకుండా 2030 నాటికి 30 లక్షల టన్నుల హైడ్రోజన్ ఉత్పత్తి లక్ష్యం చేరకుంటామని ఆయన వివరించారు. కాగా దేశీయ రెండవ అత్యంత సంపన్నుడు, రిలయన్స్ అధినేత ముఖేష్ అంబానీ కూడా ఇటీవల క్లీన్ ఎనర్జీ రంగం పెట్టుబడుల్లో భాగంగా ఐదో గిగా ఫ్యాక్టరీని ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించిన విషయం విదితమే.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.